www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 25 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి చైత్ర బహుళ షష్ఠి
29 ఏప్రిల్- 05 మే 2024
వెల : ₹20/-



# పదునెక్కిన ప్రచారాస్త్రం

మేం కూడా రాముడి పక్షమే అని ఈ దేశంలో 140 కోట్ల మంది ముక్త కంఠంతో చెబుతుంటే ఇంకా ఎందుకు ముసుగులో గుద్దులాట! ఔను, 2024 ఎన్నికలను శ్రీరాముడు శాసిస్తున్నాడు.

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
ఖమ్మం
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది : 13-05-2024
వినోద్ రావు
ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి



ఫిర్ ఏక్‌బార్ మోడి సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
చేవెళ్ల నియోజకవర్గ
అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13-05-2024
కొండ విశ్వేశ్వర్ రెడ్డి
చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ



ముఖపత్ర కథనం
**పదునెక్కిన ప్రచారాస్త్రం**
6లో

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**5 సం॥ల చందా రూ.4000** | **విడి ప్రతి రూ.20** | **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust,**
**92001006140 5325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

ప్రతి ఎన్నికలకి కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేస్తుంది. ఆ పార్టీ ప్రభుత్వానికి మాత్రం వాటితో సంబంధం ఉండదు. గరీబీ హటావో అన్న ఆ పార్టీ నినాదం భారత్‌ను దగా చేసినట్టు మరే దేశంలోను మరే రాజకీయ నినాదమూ చేయలేదు. కాంగ్రెస్ సిద్ధాంతాలంటే పంచకూళ్ల కషాయమే. ఇందిర కాలంలో కాంగ్రెస్ విధానాల మీద సీపీఐ ముద్ర సుస్పష్టం. విద్య మీద సీపీఐ మిగిల్చిన మరక ఇప్పటికీ ఉంది. దానిని చెరిపివేయడానికి ప్రయత్నిస్తే కమ్యూనిస్టుల కంటే కాంగ్రెస్ పార్టీయే ఎక్కువ కుమిలిపోతోంది. ఈ ఏప్రిల్ 7న విడుదలైన కాంగ్రెస్ మేనిఫెస్టో న్యాయ్‌పత్ర్ కమ్యూనిస్టుల ఎర్ర పైత్యాన్నీ, మైనారిటీ ఆకుపచ్చ ఉన్మాదాన్నీ నింపుకుని వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ మేనిఫెస్టో మీద తీవ్రస్థాయిలోనే విమర్శలు చేయడం అందుకే. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అయితే, ఇది భారత ఎన్నికల మేనిఫెస్టోనా? లేకపోతే పాకిస్తాన్ ఎన్నికల కోసం కాంగ్రెస్ తయారు చేసిన మేనిఫెస్టోనా అని ప్రశ్నించారు. వామపక్షాల శుష్క నినాదాలు, సామాజికన్యాయం పేరుతో ముస్లిం బుజ్జగింపు ఈ మేనిఫెస్టోలో సుస్పష్టం.

ఆస్తుల సర్వే పేరుతో కాంగ్రెస్ మీ సంపదను ఎక్కువ మంది పిల్లలు ఉండేవాళ్లకీ, చొరబాటుదారులకీ కట్టబెడుతుంది, తస్మాత్ జాగ్రత్త అనీ; మన కుటుంబాల స్త్రీ ధనాన్ని దోచుకుంటారనీ, మంగళసూత్రాలు కూడా లాక్కుంటారనీ మోదీ రాజస్థాన్ (బాన్స్‌వార్), ఉత్తరప్రదేశ్ (అలీగఢ్) సభలలో తీవ్ర విమర్శలే చేశారు. ఈ విమర్శల మీద కాంగ్రెస్ వారు, కమ్యూనిస్టులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దేశంలో గత కొద్దికాలంగా వక్ఫ్ ఆస్తుల పేరుతో సాగుతున్న భూజిహాద్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులోని 1500 ఏళ్ల నాటి మానెదియావల్లి చంద్రశేఖరస్వామి ఆలయం (తిరుచ్చి జిల్లా, తిరుచెంథురై), దానికి చెందిన 369 ఎకరాలు వక్ఫ్ బోర్డుకు చెందుతాయంటూ అధికారులు వెల్లడించడం ఆ మధ్య సంచలనం కాలేదా? యథా ప్రకారం ఈసారి కూడా సమన్యాయం పల్లవి అందుకుంది శతాధిక వత్సరాల పార్టీ. ఈ దేశ సంపద మీద మొదటి

**శాలివాహన 1946 శ్రీ క్రోధి చైత్ర బహుళ షష్ఠి**

*లోపలి పేజీలలో...*



4
ధారావాహిక నవల
**జన్మ**
– సంబరాజు లీల (లట్టుపల్లి)
20లో



హైదరాబాద్.. నేపథ్యం – 2
**మజ్లిస్‌కు సవాలు మాధవీలత**
32లో



ప్రత్యేక వ్యాసం
**నర్మదామాతకు నమో వాకాలు**
36లో

# జాగృతి

## సంపాదకీయం

## చేయవలసిన హెచ్చరిక

హక్కు ముస్లింలదేనంటూ డిసెంబర్, 2006లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సాక్షాత్తు జాతీయ అభివృద్ధి మండలిలో చేసిన వ్యాఖ్యకు అనుగుణంగా మాత్రమే ఆ పార్టీ సమన్యాయం ఉంటుంది. తన విమర్శకు ప్రధాని మన్మోహన్ వ్యాఖ్యనే ఆధారంగా చూపుతున్నారు.

న్యాయ్‌పత్ర్‌లోని మరొక చర్చనీయాంశం న్యాయవ్యవస్థ గురించి ఇచ్చిన హామీలు, ఒలకబోసిన ప్రేమ. 'స్వేచ్ఛ కలిగిన న్యాయవ్యవస్థ మాత్రమే భారత రాజ్యాంగాన్ని రక్షించగలుగుతుంది' అంటున్నది కాంగ్రెస్ మేనిఫెస్టో. పదేళ్ల నుంచి అస్తవ్యస్త పాలన సాగుతోందని, బీజేపీ/ఎన్‌డీఏ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని, దీని నుంచి రక్షణకు ప్రతి సాధారణ పౌరుడు ఆశగా చూసేది న్యాయవ్యవస్థ వైపేనని భాష్యం కూడా వెలగబెట్టింది. 1975 నాటి అత్యవసర పరిస్థితి కాలంలో 14 మంది న్యాయమూర్తులను ఒక్క కలం పోటుతో మార్చేసిన చరిత్ర కలిగిన పార్టీ న్యాయవ్యవస్థ ఔన్నత్యం నిలబెట్టడం సాధ్యమేనా? ఉన్నత స్థాయి న్యాయవ్యవస్థలో ఎస్‌సీ, ఎస్‌టీ, మహిళ, మైనారిటీ వర్గాల న్యాయమూర్తులకు ప్రాధాన్యం ఇస్తామని కూడా 48 పేజీల కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొన్నది. కానీ దీని ప్రధాన ఉద్దేశం, ముస్లింలను న్యాయవ్యవస్థలోకి చొప్పించడమేనని వేరే చెప్పనక్కరలేదు. కొన్ని మైనారిటీ వర్గాల వారి పర్సనల్ చట్టాలను సంస్కరించవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ అంగీకరించింది. కానీ ఆ సాహసం ఆ పార్టీ చేయగలదా? కానీ అలాంటి సంస్కరణ అవసరం గురించి మోదీ చెబితే మతోన్మాదం అయిపోతున్నది. ట్రిపుల్ తలాక్‌తో ఆ వర్గం మహిళలకు దారుణమైన అన్యాయం జరుగుతున్నదనే కదా మోదీ దానిని రద్దు చేశారు. బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించిన సంగతి బహుశా కాంగ్రెస్ మరచిపోయినట్టే ఉంది. అందుకే భారతీయ ఓటర్లను మోదీ హెచ్చరించవలసి వచ్చింది. అసలు న్యాయవ్యవస్థను సంస్కరించాలన్న కాంగ్రెస్ నినాదమే దగా.

ముస్లిం చట్టాల పరిధిలో వివాదాలను పరిష్కరించేందుకు దేశంలోని ప్రతి జిల్లాలోను దారుల్ ఖాజా (షరియా కోర్టు) ఏర్పాటు చేస్తామని జూలై 2018లోనే అఖిల భారత ముస్లిం పర్సనల్ బోర్డ్ వెల్లడించింది. అలాంటివి అప్పటికే ఉత్తరప్రదేశ్‌లో నలభయ్ పనిచేస్తున్న సంగతిని కూడా బోర్డ్ దాచి పెట్టలేదు. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రశ్నించగలదా? వారసత్వ హక్కు విషయంలో షరియాను గౌరవించవచ్చునని కేరళ సీపీఎం ప్రభుత్వం డిసెంబర్ 13, 2022న సాక్షాత్తు సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో పేర్కొన్నది. షరియాకు సంబంధించి అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం ఒకటి ఉండగానే ఆ పార్టీలు ఇలాంటి వాదనలు చేయడం ఎంత విడ్డూరం? షరియా కోర్టులు ఇచ్చే తీర్పులకు చట్టబద్ధత లేదని 2014లో సుప్రీంకోర్టు ప్రకటించింది. 2005లో విశ్వలోచన్ మదన్ అనే ఢిల్లీ న్యాయవాది వేసిన వ్యాజ్యం ఫలితమది. ప్రభుత్వ చట్టాలను షరియా కోర్టులు తగ్గించలేవని, వ్యక్తుల స్వేచ్ఛను హరించే విధంగా ఉంటే ఫత్వాలు చెల్లవని కూడా సమున్నత న్యాయస్థానం చెప్పింది.

కోర్టులు ఏం చెప్పినా, వాస్తవాలు ఎలా ఉన్నా, ప్రపంచ పరిణామాలు ఏం చెబుతున్నా మైనారిటీల బుజ్జగింపునే కాంగ్రెస్ నమ్ముకోదలచింది. సామాజిక న్యాయం పేరుతో మైనారిటీల బుజ్జగింపును కొనసాగించడమే దాని విధానం. మోదీ వ్యాఖ్యల వెనుక ఉన్నది ఈ ప్రమాదం గురించిన హెచ్చరిక మాత్రమే. కేరళలో కాంగ్రెస్‌కు ఎస్‌డీపీఐ (నిషిద్ధ పీఎఫ్ఐ తానులో ముక్క) చాటు మద్దతు ఉంది. ముస్లింలీగ్ మద్దతు సరేసరి. ఇండీ కూటమి ఉద్దేశం మళ్లీ యూపీఏ కాలం నాటి ముస్లిం మతోన్మాదానికి రాజమార్గం చూపడమే. కాబట్టి మోదీ హెచ్చరిక శిరోధార్యం. ★

29 ఏప్రిల్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్



38లో

కథ

**వీధిబడి**

– అత్తలూరి విజయలక్ష్మి





| | | |
|---|---|---|
| ఆధ్యాత్మికం | - | 16 |
| అప్రకటిత రాజరికంతో ప్రజావస్థలు (ఆంధ్రప్రదేశ్) | - | 24 |
| నృత్యభారతికి నిత్యహారతి (మహిళ) | - | 26 |
| మధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు (అంతర్జాతీయం) | - | 28 |
| భారత టెన్నిస్ 'ఏకవీర'! (క్రీడ) | - | 31 |
| ఎన్నికల బరిలో తళుకుబెళుకు తారలు (సినిమా) | - | 44 |
| బాలజాగృతి | - | 46 |
| వారఫలాలు | - | 48 |



అయోధ్యలో జనవరి 22న జరిగిన బాలక్‌రామ్ ప్రాణప్రతిష్ఠ, ఏప్రిల్ 17న రాములవారి నుదుట మీద జాజ్జ్వల్యమానంగా వెలిగిన సూర్యతిలకం ఒక అస్త్రానికి మరింత పదును పెట్టాయి. ఆ అస్త్రం భారతదేశంలోని సెక్యులరిస్టులు, కాంగ్రెస్ పార్టీ, ఉదారవాదులు, ముస్లిం మతోన్మాదులు, ఒకవర్గం విదేశీ-స్వదేశీ మీడియా కలిసి భారతీయ జనతా పార్టీకి అందించినదే. పేరు రామబాణం. 2024 ఎన్నికలలో అదే బీజేపీ ప్రచారాస్త్రమైందంటే సత్యదూరం కాదు. ఆ పార్టీ ఆ అస్త్రాన్ని సవినయంగా స్వీకరించిందన్నా తప్పుకాదు. మీరంతా రాముడి పక్షం అంటూ ప్రతిపక్షాలు పదే పదే గొంతు చించుకుంటూ ఉంటే బీజేపీ ఎందుకు కాదంటుంది? ఐదువందల ఏళ్ల హిందువుల ఆత్మగౌరవ పోరాటానికి మద్దతుగా నిలిచి, మందిర నిర్మాణానికి ఉడుతా భక్తిగా సాయపడినందుకు అది రాముడే ప్రతిపక్షాల ద్వారా అందించిన దివ్యాస్త్రమని బీజేపీ భావించక తప్పడం లేదు. మీరే కాదు, మేం కూడా రాముడి పక్షమే అని ఈ దేశంలో 140 కోట్ల మంది ముక్త కంఠంతో చెబుతుంటే ఇంకా ఎందుకు ముసుగులో గుద్దులాట! ఔను, 2024 ఎన్నికలను శ్రీరాముడు శాసిస్తున్నాడు.

# పదునెక్కిన ప్రచారాస్త్రం

రామచంద్రుడిపై విశ్వాసంతో బీజేపీ చేసిన సానుకూల ప్రచారం కంటే, ఆయన పేరుతో విషప్రచారం చేసిన విపక్షం గొంతే ఎక్కువగా దేశంలో వినిపించింది. రాముడికీ, భరతభూమికీ ఉన్న బంధం; దాశరథికీ, ఈ దేశ నాగరికతా దర్శనానికీ ఉన్న బంధం అర్థం కాలేదు కాబట్టే విపక్షం ఆ పని చేసింది. అయోధ్యలో రామాలయ నిర్మాణం, ప్రాణప్రతిష్ఠ హిందూమత తంతు అనుకున్నారు వీళ్లు. తంతును సమర్థిస్తే బుజ్జగింపు వ్రతానికి భంగమని భ్రమపడ్డారు. కానీ అది భారతీయ నాగరికత పునరుజ్జీవనం. అందుకే సాధారణ భారతీయుడి గుండెను కూడా తాకింది.

ఫెళ్లున ఎండ కాస్తున్నా అస్సోంలోని నలాబరిలో ఏర్పాటైన ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభకు జనం విశేషంగా హాజరయ్యారు. సరిగ్గా మిట్టమధ్యాహ్నం పన్నెండు గంటలకు తన ఉపన్యాసం ఆపేసి మీరంతా మీ సెల్‌ఫోన్లు ఆన్ చేసి చూడమని జనాన్ని కోరారాయన. తెరల మీద అయోధ్యలో బాలక్‌రామ్ నుదుటి మీద సూర్య తిలకం పడుతున్న దృశ్యం చూడమని కోరారు. 2024 సాధారణ ఎన్నికల ఏడు దశల పోలింగ్ మొదలు కావడానికి రెండు రోజులే ఉండగా శ్రీరామనవమి నాడు ప్రధాని మోదీ నలాబరి సభలో ప్రసంగించారు. ఆ విధంగా ఈ ఎన్నికలలో తమ ప్రచారాస్త్రం రాముడేనని ఆయన స్పష్టం చేశారు. దీని మీద విపక్షాలు గోల చేస్తాయని తెలుసు. అయినా జైశ్రీరామ్ నినాదాల మధ్య జనాన్ని సూర్య తిలకం దృశ్యాన్ని వీక్షించమని కోరారు. అనుకున్నట్టుగానే సీపీఎం నాయకుడు సీతారాం ఏచూరి ఎన్నికల సంఘానికి ఈ అంశం మీద ఫిర్యాదు చేశారు.

భారతీయ నాగరికతకు సంబంధించిన సైద్ధాంతిక యుద్ధం ఈ ఎన్నికలలో తొలి అంశమైంది. ఆ నాగరికతకు ప్రతీకగా విపక్షం నరేంద్ర మోదీని చూస్తున్నది. 'హిందూ ధర్మంలో 'శక్తి' అనే పదం ఉంది. దానితో మనం పోరాడతాం' అని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అనాలోచితంగానే అయినా మనసులోని విషయం బయటపెట్టారు. మోదీని మూడోసారి అధికారంలోకి రాకుండా చూడడం అంటే, భారతీయ నాగరికత పునరుజ్జీవనానికి అడ్డుకట్ట వేయడమేనని వారి భావన. అడ్డుకట్ట వేయాలన్నది ఎలాగూ వారి ఆశయమే. విపక్షానికి సంబంధించి ఈ ఎన్నికలలో అదే రహస్య అజెండా. హిందూ శక్తికి ప్రతీకగా వారు భావిస్తున్న మోదీని నిలువరించడానికి ఆఖరి అవకాశం ఈ ఎన్నికలు మాత్రమేనని నమ్ముతున్నారు.

అయోధ్యలో రామమందిరం ధ్వంసమైన క్రీస్తుశకం1528, దాని స్థానంలో వచ్చిన మసీదు కూలిన 1992, కొత్త ఆలయంలో ప్రాణప్రతిష్ఠ జరిగిన 2024 సంవత్సరాలకు ఒకే రకమైన ప్రాధాన్యం ఉంది. ఆ మూడు సంవత్సరాలు భారత చరిత్రను మలుపు తిప్పాయి. చెరగని ముద్ర వేశాయి. 2024 భారతదేశానికి కొత్త సూర్యోదయాన్ని చూపబోతోంది. అది అయోధ్య ప్రాణప్రతిష్ఠతో ఆరంభమైంది. అయోధ్యలో రామాలయ నిర్మాణం ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని చాలామంది అనుకోవడం అందుకే. సెక్యులరిజం పేరుతో ఈ దేశ ప్రజలకు జరుగుతున్న దగా ఇకపై చెల్లకపోవచ్చు. కుహనా సెక్యులరిజం ఈ దేశ మూలాలను చివికిపోయేటట్టు చేసింది. నిజానికి భారతదేశంలో సెక్యులరిజం అన్న పదంలోనే కుహనా 'సైలెంట్'గానే ఉంది. హత్యలు చేసి అధికారంలో కొనసాగుతున్న వాడికైనా, కుటుంబ పాలనతో దశాబ్దాల పాటు కుర్చీని వీడని వాళ్లకైనా, కోట్లాది రూపాయల ఆర్థిక నేరాలకు పాల్పడిన వాడికైనా, ఎన్నో నేరాలతో జైలుకు వెళ్లి వచ్చిన వాడికైనా ఈ దేశంలో రక్షణ కవచంగా ఉపయోగ పడుతున్నదే సెక్యులరిజం. దేశం మీద విద్వేషాన్ని రగిలించే కొన్ని మదర్సాల మీద దాడి చేసినా అది సెక్యులరిజం మీద దాడిగానే భావిస్తున్నారు. విద్యా వ్యవస్థ సర్వం భ్రష్టు పట్టిపోవడానికి కారణం సెక్యులరిజం. ఇక్కడ సెక్యులరిజం అంటే హిందువులకు పరిమితమైన ఆదర్శం సూత్రం. ముస్లింలకు, క్రైస్తవులకు దీనిని పాతరేసే హక్కు ప్రతి అడుగులోను ఉంటుందని చాలా రాజకీయ పార్టీల నమ్మకం. సెక్యులరిజం అనే ఆదర్శం ఈ దేశంలో ఎంత దగాయో ప్రాణప్రతిష్ఠ తరువాత మరింత స్పష్టంగా అర్థమయ్యేటట్టు చెప్పేవారు వచ్చారు. అదొక కొత్త స్రవంతి.

ఈ దేశంలో మెజారిటీ ప్రజలు హిందువులు. వారు చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోలేదు. అయినా కోర్టు ఎదుట నిలబడి న్యాయాన్ని కోరే హక్కు వారికి నిరాకరించింది మన సెక్యులరిజం. 1990లో



కశ్మీరీ పండిట్ల ఊచకోత మొదలైంది. ఇది ప్రపంచంలోనే దారుణ ఘట్టం. 7 లక్షల మంది పండిట్లు ఇప్పటికీ సొంత నేలకు వెళ్లగలిగే వాతావరణం ఏర్పడలేదు. 33 సంవత్సరాలనాటి ఈ మహా జన హననం మీద న్యాయం కోరుతూ కొందరు సుప్రీం కోర్టుకు వెళ్లారు. కానీ అది జరిగి చాలా కాలం అయిపోయింది కాబట్టి విచారణకు స్వీకరించలేమని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం ఆ కేసును స్వీకరించలేదు. కానీ కశ్మీరీ పండిత్‌ల ఊచకోతకు ఆరేళ్ల ముందు జరిగిన సిక్కుల ఊచకోత మీద పునర్ విచారణ జరపడానికి సుప్రీం కోర్టు అంగీకరించి, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుకు ఆదేశించింది. ఇదొక ఘోర అన్యాయమని విమర్శలు వచ్చాయి. కాబట్టి హిందువులకు న్యాయం అందదం లేదనడం కంటే, న్యాయం ఎదుట వారు వివక్షకు గురి అవుతున్నారని, హిందువుల వరకు చట్టం ఎదుట అంతా సమానులేనని చెప్పడం ప్రశ్నార్థకమని అనక తప్పదు. హిందువులకు సామాజికమైన దురవస్థ కూడా పట్టింది. పండిత్‌లకు అలాంటి శిక్ష సరైనదేనని వాదించిన మేధావులు తయారయ్యారు. ఎందుకంటే పండిత్‌లు మేధావులు. కాబట్టి సదరు శిక్ష వారికి సరైనదేనని ఊచకోతను సమర్థించిన ఉదారవాదుల సమాధానం. ఈ దేశంలో పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాలలో ఒక దృశ్యం కనిపిస్తుంది. పాలస్తీనియన్లు వారి స్వస్థలానికి వెళ్లాలని ప్లకార్డులతో ఊరేగుతూ, గొంతులు చించుకుంటారు. ఏనాడైనా కశ్మీరీ పండిత్‌లు వారి స్వస్థలానికి వెళ్లాలని ఒక్క ప్లకార్డు విశ్వవిద్యాలయ విద్యార్థి భుజం మీదనైనా

కనపడిందా?

అయోధ్యలో రామ్‌లల్లా తలుపులు తీయవచ్చునని, భక్తులను లోపలికి అనుమతించవచ్చునని 1986లో ఆదేశం ఇచ్చిన న్యాయమూర్తి (కేఎం పాండే) ఆపై పదోన్నతికి నోచుకోలేదు. ఆ న్యాయాధీశుడు నిజాయితీపరుడే. సమర్థుడే. అయినా అలాంటి తీర్పు ఇచ్చినందుకు ఆయన పదోన్నతికి సిఫారసు చేయబోనన్నారు, నాటి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్. సెక్యులరిజం రక్షణ పేరుతో న్యాయ వ్యవస్థకు, అదే సమయంలో ప్రజాస్వామ్యానికి ఏకకాలంలో జరిగిన ఈ చేటును ఎవరు ప్రశ్నించారు? ఇంత కీలకమైన ప్రశ్న సెక్యులరిజం పరిరక్షణ గాలిలో కొట్టుకుపోయింది. కరసేవకుల మీద కాల్పులు జరిపిన ములాయం భారత సెక్యులరిజానికి ఆశాజ్యోతిగా పేరపడ్డారు. ఇంతకీ అయోధ్యలో కరసేవ సందర్భంలో జరిగిన కాల్పులలో ఎంతమంది కరసేవకులు చనిపోయారు? ప్రభుత్వం ఇచ్చిన లెక్క 30. కానీ కాదు, 342 మంది కరసేవకులను చంపారని అంటున్నారు విష్ణుజైన్ (జ్ఞాన్‌వాపి కేసులో హిందువుల తరఫు న్యాయవాది). దీని మీద కూడా ఆయన న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు. జలియన్ వాలాబాగ్ కాల్పులకు, ప్రభుత్వం ఇచ్చిన లెక్కకు, ఇటీవల కూడా ఆ సంఖ్య నిజంకాని చెప్పే రుజువు బయటపడింది. అయోధ్య కాల్పులకీ, జలియన్‌వాలా బాగ్ కాల్పులకీ, ప్రభుత్వాల మాటలకీ తేడా ఏముంది?

భారత్‌ను హిందూరాజ్యం చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని, వారి పరిభాషలో కుట్ర పన్నుతున్నాయని విపక్షాలు పదే పదే చెబుతున్నాయి. నిజంగానే ఇక్కడ హిందువులకు అంత శక్తి ఉన్నదా? మోదీ కచ్చితంగా హిందూ వ్యతిరేకి కాదు. కానీ హిందూ అనుకూలుడేనని చెప్పడానికి అవకాశాలు పరిమితమేనని చెప్పేవారు ఉన్నారు. అలాగే ప్రజాస్వామ్యాన్ని, న్యాయ వ్యవస్థను ధ్వంసం చేయడానికి, లొంగ దీసుకోవడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అనే వారికి కూడా చాలామంది ఇతరులు గట్టి సమాధానమే ఇస్తున్నారు. తాము కోరుతున్న అయోధ్య, మధుర, కాశీలలో అయోధ్య మాత్రమే వచ్చింది. అందుకు ఐదు వందల ఏళ్లు పట్టింది. ఇదేకదా హిందూరాజ్యంలో హిందువుల హక్కుకు ఉన్న శక్తి! ఇస్లాం నిబంధనల ప్రకారం మసీదుగా పరిగణించడం సాధ్యం కాని కట్టడం కూలితే వామపక్షాలు, ముస్లిం మేధావులు పెట్టిన గోల మూడు దశాబ్దాల పాటు వినిపించింది. భారతీయ వ్యవస్థను ముప్పయ్ ఏళ్లు వెనక్కి నెట్టింది. కానీ కమ్యూనిస్టులు, ఇస్లామిక్ దురాక్రమణ దారులు ప్రపంచంలో ఎన్ని దేశాలలో ఎన్ని కట్టడాలూ, విగ్రహాలూ కూల్చారు? ఈ ప్రశ్న కూడా సెక్యులరిస్టుల జాతరలో అసలు వినిపించనే లేదు. స్పెయిన్ క్రైస్తవ దేశం. ఒక సమయంలో మొత్తం ఇస్లాం అయిపోయింది. చర్చ్‌లన్నీ మసీదులైపో యాయి. తరువాత పెద్ద ఎత్తున పోరాటం జరిగింది. క్రైస్తవం తిరిగి వచ్చింది. మసీదులన్నీ చర్చ్‌లుగా మారాయి. వారు దాన్ని ఆత్మ గౌరవ పోరాటంగా చూశారు.

ఈ దేశంలో సెక్యులరిజం ఒక భ్రమ. కేవలం రాజకీయ అస్త్రం. ఈ దేశ సంపదలో సింహ భాగం ముస్లింలదే అన్నారు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, 2007లో. ఔనా! టిప్పు జయంతి ఏటా నిర్వహిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది. ఇస్లామేతరులను (అవిశ్వాసులను) చంపడం తన విధి అని చెప్పుకున్నవాడు టిప్పు. కూర్గ్‌లో అతడు హిందువులు, క్రైస్తవులను దారుణమైన పద్ధతిలో మతం మార్చాడు. మేల్కోటే అనే చోట ఒకే రోజున కొన్ని వందల మంది వైష్ణవులను చంపాడు. సెక్యులరిజం గురించి మరీ ఎక్కువ గోల చేసే



# విశ్వాసానికి విజ్ఞానం దిద్దిన

ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా శాస్త్రవిజ్ఞానానికి పెద్ద పీటవేసి, దాని ఆధారంగా ఏర్పడినదే సనాతన ధర్మం. కాలం చక్రీయమనే కాక, ఈ విశ్వం తీవ్రమైన, అంతర్గతమైన పరివర్తనలకు లోనవుతుందన్న విషయాన్ని గ్రహించి, విశ్వసించడమే కాదు, దానికి అనుగుణమైన జీవనశైలిని ఎంచుకున్నది కనుకనే హిందూధర్మం సనాతనమైంది. పరిమితమైన దృష్టితో ఒకటే జన్మను నమ్మే మతాలన్నింటికీ శాస్త్ర విజ్ఞానానికి, మతానికి పొత్తు కుదరదని విశ్వాసం. కానీ, అక్కడ తమ అన్వేషణలో సమాధానాలు లభించక హేతుబద్ధత, శాస్త్రదృక్పథాన్ని కలిగి ఉన్న ఈ ధర్మం సనాతనం పట్ల ప్రపంచం ఆసక్తిని ప్రదర్శిస్తున్నది. మన గ్రంథాలలో ఉన్న విజ్ఞానాన్ని అర్థం చేసుకునేందుకు యత్నిస్తున్నది. మొన్నటికి మొన్న అయోధ్యలో రామ్‌లల్లాకు అద్దిన సూర్య తిలకానికి కూడా ఆధారం శాస్త్ర సాంకేతికతే కావడం విశేషం!

అయోధ్యలో దాదాపు ఐదు శతాబ్దాల తర్వాత నూతనంగా నిర్మించిన రామమందిరంలో తొలిసారి శ్రీరామనవమి ఉత్సవాలు ఏప్రిల్ 17న అట్టహాసంగా సాగాయి. శ్రీరాముడు జన్మించిన చైత్ర శుక్లపక్ష నవమి, సరిగ్గా అభిజిత్ లగ్నంలో ఆయనకు అద్దిన 'సూర్యతిలకం', చేసిన సూర్యాభిషేకం వీక్షించిన భారత ప్రజలు పులకించిపోయారు. 'సూర్యవంశ' క్షత్రియుడైన రామ్‌లల్లా జన్మించిన రోజున సూర్యుడు తన కిరణంతో ఆయన లలాటాన్ని ముద్దాడడం వెనుక ఉన్నది వినోదం కాదు, శాస్త్ర విజ్ఞానం. శ్రీరాముడు కేవలం సూర్యవంశానికి చెందినవాడే కాదు, ప్రపంచానికి శక్తిమంతమైన గాయత్రీ మంత్రాన్ని అందించిన విశ్వామిత్రుడి శిష్యుడు కూడా. 'సవితుర్' అంటే సూర్య భగవానుడికి అంకితం చేసినది ఈ మంత్రం. అలా చూసుకున్నా, శ్రీరాముని జీవితంలో సూర్యుడి ప్రాధాన్యంఎంతటిదో తెలుస్తుంది. అందుకే రామ్‌లల్లా సూర్య తిలకం ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. మానవాళికి ఆరోగ్యాన్ని, ఆహారాన్ని ఇచ్చి వారి ఉనికిని కాపాడేది సూర్యుడే!

రామ్‌లల్లా నుదుటిపై పొదిగిన కెంపు మీద పడ్డాయి సూర్యకిరణాలు. మానవ శరీరంలోని ఆ భాగం ఎంత ముఖ్యమైనదో దీనితో అర్థం చేసుకోవాలి.



కాంగ్రెస్ నిబద్ధత ఎంత? అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానిస్తే నిస్సంకోచంగా నిరాకరించిన పార్టీ అది. ఈ దేశంలో ఒక అనంతమైన మత సంఘర్షణను రగిల్చిన మొగల్ పాలనకు ఆద్యుడు బాబర్. అఫ్ఘానిస్తాన్‌లో ఉన్న బాబర్ సమాధిని గాంధీ-నెహ్రూ కుటుంబంలోని ప్రతివారు భక్తిప్రపత్తులతో దర్శించి వచ్చారు. ప్రథమ ప్రధాని నెహ్రూ (1956), ఇందిరాగాంధీ (1976), రాజీవ్ గాంధీ (1986), రాహుల్ గాంధీ (2005) ఆ సమాధిని దర్శించుకుని వచ్చారు. బాబర్ సమాధి మీద ఉన్న గౌరవం, అతడు కూల్చగా తిరిగి నిర్మించిన హిందూ దేవాలయం మీద వారికి కలగలేదు. ఐదువందల ఏళ్ల క్రితం చనిపోయిన దురాక్రమణదారుడి మీద ఉన్న గౌరవం, 140 కోట్ల నేటి భారతీయుల విశ్వాసం మీద, నాగరికత మూలాల మీద ఆ కుటుంబం చూపలేకపోయింది. అసలు 1986లో అయోధ్యను హిందువులకు అప్పగిస్తే ఆధునిక భారతచరిత్ర ఇంత పెద్ద మలుపు తీసుకునేదా? అది లక్ష రూకల ప్రశ్న.

ఇక్కడ 140 లేదా 144 కోట్ల మంది భారతీయులు అనడం ఏమిటి? హిందువులు 80 కోట్లే కదా అంటారేమో! ఇక్కడ అందరిని భారతీయులు, లేదా హిందువులు అనడమే వాస్తవం. ఇప్పుడు ముస్లింలుగా చెలామణి అవుతున్న చాలామంది పూర్వీకులు అయోధ్య ఉద్యమకాలంలో హిందువులే అయి ఉండవచ్చు. లేదా అంతకు ముందు, తరువాతి కాలంలో మతం మారి ఉండవచ్చు. వారంతా మొదట భారతీయులు. లేదా హిందువులు. మొత్తంగా వారంతా ఈ నేల పుత్రులే. మొత్తంగా అర్థం చేసుకోవలసిన అంశం– 1950 దశకంలో హిందూ పునరుజ్జీవనోద్యమాన్ని నిరోధించడానికి సోమనాథ్ ప్రతిష్ఠను అడ్డుకోవాలని ప్రథమ ప్రధాని నెహ్రూ శక్తివంచన లేకుండా కృషి చేసి విఫలమయ్యారు. అయోధ్య ప్రాణప్రతిష్ఠ ద్వారా మొదలైన హిందూ పునరుజ్జీవనోద్యమాన్ని ఈ ఎన్నికలలో బీజేపీని, మోదీని ఓడించడం ద్వారా అడ్డుకోవాలని కాంగ్రెస్, మిగిలిన తైనాతీలు కంకణం కట్టుకున్నారు. ఈ హిందూ ద్వేషం, ధర్మ వ్యతిరేక ప్రచారం, దూషణ అందులో భాగమే. సనాతన ధర్మాన్ని కూకటివేళ్లతో పెకలించాలని వీరంగం వేసినా, హిందూ ధర్మంలోని శక్తిని విమర్శించినా ఆశయం ఒక్కటే. సోమనాథుడి దగ్గర అపజయం ఎదురైనా, రామనాథుడి దగ్గర విఫలం కాకూడదనే. నిన్న మొన్నటిదాకా అయోధ్య రామాలయ నిర్మాణాన్ని నిలువరించాలన్న రాహుల్ ప్రయత్నం నాటి నెహ్రూ ప్రయత్నానికి కొనసాగింపు. కానీ అప్పుడు నెహ్రూ, ఇప్పుడు రాహుల్ కూడా ఓడిపోయారు.

ఒక ఎన్నికలలో గెలవడానికి మొత్తం నాగరికత ఘనతనీ, చరిత్రనీ వక్రీకరించడానికి వెనుకాడని అంగుష్ఠమాత్రులు ఇప్పుడే మేధావులు. వీరు రాజకీయ పార్టీలకు ఊడిగం చేస్తారు. విశ్వవిద్యాలయాలలో శాఖాధిపత్యం కోసం అన్ని విలువలు వదిలేసి భారతీయత మౌలికతను మలినం చేయడానికి వెనుకాడరు. ఈ దేశానికి సంస్కృతం ఆయువుపట్టు. అల్ బెరూనీ అనే విదేశీ యాత్రికుడు అదే రాశాడు. ఇంకా ఎందరో అదే చెప్పారు. కానీ సంస్కృతాన్ని మృతభాషను చేయాలన్న దురద ఇక్కడ చాలామందికి ఇప్పటికీ ఉంది. కారణం, అది భారతీయ నాగరికతకు ప్రతిబింబం. ఆర్ష వాఙ్మయా

---

# 'సూర్యతిలకం'

కనుబొమలు లేదా భ్రుకుటి ప్రాంతంలో 'ఆజ్ఞా చక్రం' ఉంటుంది. దీని ఆధ్యాత్మిక ప్రాముఖ్యం విశేషమైంది. శివుడి మూడవ కన్ను ఉండేదీ ఇక్కడే. అందుకే, మన ప్రాచీనులు ఈ భాగానికి ఉన్న ప్రాముఖ్యం, పవిత్రతలను గుర్తించే అక్కడ తిలకధారణను నిర్దేశించారు.

నిజానికి, విగ్రహాలపై నిర్దిష్టమైన రోజున సూర్య కిరణాలు పడటం భారతదేశంలో కొత్తకాదు. అనేక ఆలయాలలో ఇలా జరగడం మనం చూసైనా ఉంటాం, చదివైనా ఉంటాం. మన పూర్వీకుల వాస్తు శిల్పకళా నైపుణ్యం అత్యద్భుతమైందని ఒప్పుకోక తప్పదు. మన రుషులు, మేధావులు రచించిన అనేక సిద్ధాంత గ్రంథాలను విదేశీ దండయాత్రలతో పోగొట్టుకున్నా, అందుకు సంబంధించిన జ్ఞానం మన జన్యువులలో అంతర్లీనంగా నిక్షిప్తమై ఉండవచ్చు. ఆ పరిజ్ఞానాన్నే మరొక రూపంలో నేటి శాస్త్రవేత్తలు ప్రదర్శించారు.

**సూర్యతిలక్ ప్రాజెక్టు**

ప్రతి శ్రీరామనవమికి రాముని నుదుటిపై సూర్య తిలకం అద్దే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ఏటా చైత్ర శుద్ధ నవమి రోజున మధ్యాహ్నం, అంటే అభిజిత్ లగ్నం ఉండే పన్నెండు గంటల వేళ సూర్య కిరణాలను నేరుగా ఆయన లలాటంపై పడేలా చేశారు. రూర్కీలోని సిఎస్ఐఆర్– సిబిఆర్ఐ శాస్త్రవేత్త డా॥ కెఎస్ పాణిగ్రాహి ఈ ప్రాజెక్టులో ప్రధాన శాస్త్రవేత్తకాగా, మరొక తెలుగు శాస్త్రవేత్త కూడా ఇందులో పాలుపంచుకోవడం విశేషం. నిజానికి, ప్రతి ఏడాదీ శ్రీరామనవమి నాడు సూర్యుడి స్థానం మారుతుంటుందనే విషయాన్ని తమ లెక్కింపుల్లో గమనించామని, అత్యంత సునిశిత అంచనాల ద్వారానే శ్రీరామ నవమి తేదీ ప్రతి 19 సంవత్సరాలకు ఒకసారి పునరావృతమవుతుందని తేలిందని చెప్పారు. నిజానికి మన పంచాంగాలు కూడా చాలావరకూ కాలం, సూర్యుడి ప్రయాణం ఆధారంగా రూపొందేవే.

**దాదాపు 3 నిమిషాల పాటు 58 సెంమీల పొడవైన తిలకం**

శ్రీరాముడి నుదుటిపై ఈ సూర్య తిలకం మూడు నుంచి మూడున్నర నిమిషాలు ఉంటుందని, అందులో పూర్తిగా రెండు నిమిషాలపాటు ప్రకాశిస్తుందని వారు చెప్పారు. దానిని మనం మన టీవీలలో వీక్షించాం కూడా. ఈ ప్రయోగం జరుగుతున్న సమయంలో భక్తులు యథావిధిగా దర్శనం చేసుకోగలగడం విశేషం. అయోధ్యలో, ఆలయ పరిసరాల్లో దాదాపు 100 ఎల్ఇడిలను ఆలయ ట్రస్టు ఏర్పాటు చేయగా, ప్రభుత్వం మరో 50 ఏర్పాటు చేసింది. తాము ఎక్కడ ఉంటే అక్కడి నుంచే భక్తులు వీక్షించేందుకే ఈ ఏర్పాటు.

**అత్యంత కచ్చితత్వం**

అత్యంత కచ్చితమైన ఫలితాలను పొందేందుకు ఎంతో సునిశితమైన ప్రణాళికతో, నమూనాను రూపొందించి, దీనిని అమలు చేసినట్టు సిఎస్ఐఆర్– సిబిఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డా॥ డిపి కనుంగో చెప్పారు. మన దేశీయ సాంకేతిక విజ్ఞాన అభివృద్ధి ఎంతగా పురోగమించిందో దేశ ప్రజలకు తెలియ చేసిన క్షణాలవి.

**సూర్యతిలకం వెనుక ఉన్న విజ్ఞానం**

రామ మందిరంలోకి ప్రవేశించే సూర్యకిరణాలు తొలుత ఆలయ పై అంతస్తులో ఏర్పాటు చేసిన కటకం/ అద్దంపై పడతాయి. వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన మూడు కటకాలను ఉపయోగించి ఈ కిరణాలను ఆలయ రెండవ అంతస్తులో ఉన్న మరొక అద్దానికి మళ్లిస్తారు.

అక్కడి నుంచి మరొక అద్దాన్ని ఉపయోగించి రెండవ అంతస్తు ద్వారా రామ మందిర గర్భాలయంలోని రామ్‌లల్లా విగ్రహం లలాటంపై పడేలా సూర్యకిరణాన్ని మళ్లిస్తారు. ఈ ఘటాన్ని చూసి మైమరచిన భక్తులు లోపల రామనామంతో మందిరాన్ని ప్రతిధ్వనింపచేయగా, బయట తన్మయత్వంతో నృత్యం చేశారు. ★



ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
మెదక్
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది : 13-05-2024
మాధవనేని రఘునందన్ రావు
మెదక్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి



ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ హైదరాబాద్ కే సాథ్
కమలం గుర్తుకే ఓటేద్దాం !
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024
ఈటల రాజేందర్
మల్కాజగిరి లోక్‌సభ నియోజకవర్గ
బీజేపీ అభ్యర్థి

నికి ఆయువుపట్టు. అసలు మత ఘర్షణలను చరిత్రలో చెప్పకుండా ఉంటే, భవిష్యత్తు తరాలకు వాటి గురించే తెలియదన్న వెర్రి నమ్మకం ఒకటి వీళ్లకి! అలాంటి చరిత్ర హిందువుల పిల్లలకి మాత్రమే పరిమితమవుతుంది. భారత్‌కు మాత్రమే పరిమిత మవుతుంది. మరి పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాల విద్యార్థుల సంగతి! వారికి ఇలాంటి నకిలీ జ్ఞానం అందివ్వరు. అంతిమంగా నష్టం భారత్‌కే. చారిత్రక వాస్తవాలకు సంబంధించి ఒక అజ్ఞానమే ఇక్కడ కొనసాగుతుంది. కళింగయుద్ధం తరువాత, మనసు వికలమైన అశోకుడు బౌద్ధం స్వీకరించాడని మన పుస్తకాలు చెబుతాయి. కానీ అది వట్టిదేనని తేలింది. కళింగయుద్ధం జరగడానికి ఏడెనిమిది ఏళ్ల క్రితమే అశోకుడు మతం మారాడు. చరిత్రను తిరగరాయడం కాదు, సరిదిద్దుకోవాలని అనడం అందుకే.

పూర్వకాలంలో మన పాలకులు అందరికీ ఆశ్రయం ఇచ్చారని చరిత్రలో ఘనంగా చెబుతారు. వారికి మసీదులు కట్టుకోవడానికి, చర్చ్‌లు నిర్మించుకోవడానికి మనవారే అవకాశం ఇచ్చారని నమోదు చేస్తారు. కానీ పౌరసత్వ సవరణ చట్టం ద్వారా ఎక్కడో అణచివేతకు గురి అవుతున్న హిందువులు ఇప్పుడు ఈ దేశానికి రావడం అంటే అందులో మత కోణం చూస్తున్నారు. ఆర్యులు దండయాత్ర చేసి స్థానికులను తుదముట్టించారట. కానీ ముస్లింలు దురాక్రమణ దారులు మనకి ఏదో నేర్పారట. కశ్మీర్‌కు ఏడు లక్షల మంది పండిత్‌ల రాక గురించి చెప్పరు. ముప్పయ్ వేల మంది రొహింగ్యాలకు అక్కడ ఆశ్రయం ఇవ్వాలని నిస్సిగ్గుగా చెబుతారు.

దేశంలో నిరుద్యోగం ఉంది. ద్రవ్యోల్బణం ఉంది. వెనుకబాటుతనం ఉంది. నిజమే. వాటిని పరిష్కరించుకోవలసిందే. కానీ ఆ సమస్యలను అడ్డం పెట్టుకుని ఆత్మ గౌరవ పోరాటాన్ని ఆపడానికి ప్రయత్నిస్తే సాగదు. గరీబీ హఠావో అన్న నినాదం దేశాన్నీ పేదలనీ మోసం చేసింది. ఒక కుటుంబానికి అధికారం ఇచ్చింది. అంతే తప్ప సమస్యను పరిష్కరించలేదు. ఐదు దశాబ్దాలు పాలించినా దేశ సమస్యల జోలికి పోనివాళ్లు పదేళ్లలో బీజేపీ దేశ సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతోందని వాదించడం వింతే మరి!

ఇవన్నీ హిందువును ఆలోచింప చేశాయి. కానీ వారు మత కోణం నుంచే కాకుండా, మానవత్వం కోణం నుంచి కూడా విషయాన్ని పరిశీలిస్తున్నారు. ఆ క్రమంలోనే వారిలో ఒక మార్పు వచ్చింది. ఇస్లాం, క్రైస్తవం విస్తరించాలన్నది ఆ వర్గాల పట్టుదల అయితే, హిందూ జీవన విధానాన్ని రక్షించుకో వాలన్నది హిందువుల ఏకైక ఆకాంక్ష. అది ఈ నేల మీద మాత్రమే సాధ్యం. అది అయోధ్య రామాలయంతో ఆరంభమైంది. రామబాణమే ప్రచారాస్త్ర మైంది. హిందువులు కోర్టుల మీద, ప్రజాస్వామ్యం మీద నమ్మకం పోగొట్టుకోలేదు. ఇప్పుడు జరుగుతున్నది వాటి ప్రాతిపదికగా ఆధునిక పునరుజ్జీవనోద్యమమే. అందుకు రాముడు కేంద్రబిందువైనాడు. అయోధ్య రాముడు రంగం మీదకు వచ్చిన తరువాత దేశ రాజకీయాల దశే కాదు, వాటి స్థాయి కూడా మారింది. అందుకే రామబాణం ప్రచారాస్త్రంగా ఇంత పదునెక్కింది. ఇప్పుడు దేశంలో ధర్మపోరాటం జరుగుతున్నది. ఒక్క మాట గుర్తు చేసుకుందాం. కురుక్షేత్రంలో సంగ్రామం మొదలయింది. దుర్యోధనుడు తల్లి గాంధారి దగ్గరకు వచ్చి అడిగాడు. అమ్మా! యుద్ధం చేస్తున్నాం, నీవు ఆశీర్వదించాలి అని. గాంధారి అన్న మాట ఇదే – 'యతో ధర్మః స్తతో జయః' అంటే గెలిచేది ధర్మం మాత్రమే.

ఈ ఎన్నికలలో జరిగేది అదే. ★

## అణ్వాయుధాలను అవతల పారేస్తాం: సీపీఎం

### ఉగ్రవాద కేసుల నుంచి బయటపడిన ముస్లింలకు ఆసరా




సామూహిక జనహననానికి ఉపకరించే అణ్వాయుధాలనీ, ఇతర ఆయుధాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తామని సీపీఎం తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ఏప్రిల్ 4వ తేదీన విడుదల చేసిన ఈ మేనిఫెస్టోలో దేశంలో మైనారిటీల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ, మతాంతరీకరణ నిరోధక బిల్లును రద్దు చేస్తామని పార్టీ ప్రకటించింది. పలు కీలక పదవులలో బీజేపీ నియమించిన ఆర్ఎస్ఎస్ వ్యక్తులను వాటి నుంచి తొలగిస్తామని కూడా ప్రకటించింది. పౌరసత్వ సవరణ చట్టం, యూఏపీఏ, పీఎంఎల్ఏ వంటి చట్టాలను రద్దు చేయడం కూడా మేనిఫెస్టోలో ఉంది. ఇక ఉమ్మడి పౌరస్మృతిని రద్దు చేస్తామని కూడా ప్రకటించారు.

జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఉండాలన్నదే సీపీఎం విధానంగా ప్రకటించింది. మైనారిటీలను హింసించి చంపకుండా నిరోధించేదుకు ఒక చట్టాన్ని కూడా తీసుకువస్తారు. అమెరికాతో వ్యూహాత్మక సంబంధాల నుంచి భారతదేశాన్ని తప్పిస్తామని కూడా సీపీఎం చెప్పింది. భద్రత, సైనిక అవసరాలకు సంబంధించి ఇజ్రాయెల్‌తో చేసుకున్న అన్ని ఒప్పందాలను కూడా సీపీఎం అధికారంలోకి వస్తే రద్దు చేస్తుంది. పాలస్తీనా దేశం ఏర్పాటును సమర్థిస్తూ, ఐక్యరాజ్య సమితి ఇజ్రాయెల్ మీద ఆంక్షలు విధించాలని కోరనున్నట్టు సీపీఎం చెప్పింది. చైనాతో ఉన్న సరిహద్దు సమస్యను చర్చల పరిష్కరించుకోవడానికి ప్రాధాన్యం ఇస్తామని సీపీఎం చెప్పింది. తీవ్రవాదం, సరిహద్దు సమస్యలన్నింటి గురించి చర్చించడానికి పాకిస్తాన్‌తో చర్చల ప్రక్రియను పునఃప్రారంభిస్తామని కూడా ప్రకటించింది. ఉగ్రవాదం కేసుల నుంచి బయటపడిన ముస్లింలకు నష్ట పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పిస్తారు. ముస్లింల మీద తప్పుడు కేసులు పెట్టిన అధికారుల మీద చర్యలు కూడా తీసుకుంటారు. స్వలింగ సంపర్కులైన జంటలకు చట్టబద్ధతను, రక్షణను కల్పిస్తారు. మైనారిటీలపై దాడుల నిరోధక చట్టం తీసుకువస్తారు. పాఠశాలల్లో ఉర్దూ బోధనను ప్రోత్సహిస్తారు. ఉన్నత ప్రమాణాలతో ఉర్దూ పాఠ్య పుస్తకాలు ముద్రించడం, ఖాళీగా ఉన్న ఉర్దూ బోధకుల ఉద్యోగాలను తక్షణం భర్తీ చేస్తామని సీపీఎం ప్రకటించింది. సచార్ కమిటీ సిఫారసులు అమలుకు పాటుపడుతుంది సీపీఎం. అంటే మైనారిటీ ఏరియా డెవలప్‌మెంట్ పథకం అమలు చేస్తుంది. కుల గణనను చేపడుతుంది. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు ఇస్తుంది.

ఇది ముస్లిం మైనారిటీలకు ఉద్దేశించిన మేనిఫెస్టో మాత్రమే. ఇందులో హిందువుల ప్రసక్తి ఉంటుందని ఎవరూ అనుకోరు. కానీ క్రైస్తవులు, బౌద్ధులు, జైనుల సంగతి కూడా ఇందులో లేదు. అయితే, అణ్వాయుధాల నిర్మూలన హామీ వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో సీపీఎం, దాని ఇండీ కూటమి భాగస్వామి కాంగ్రెస్ దేశానికి తెలియ చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కేరళ ఎన్నికల ప్రచారంలో కోరారు.

జాగృతి డెస్క్

# ఆర్థిక క్రమశిక్షణలో నెం.1 భారత్ ఐఎంఎఫ్ కితాబు

**సార్వత్రిక ఎన్నికలు జరిగే సంవత్సరంలో ప్రవేశపెట్టే బడ్జెట్టులో పౌరులకు రాయితీలు ప్రకటించి, తమపై గల వ్యతిరేకతను తొలిగించుకునే ప్రయత్నం ప్రభుత్వాలు చేయడం మనకు తెలిసిన విషయమే. కానీ, ఈ సంవత్సరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆ పని చేయకపోవడం అనేకమందిని నిరాశపరిచిందనే చెప్పాలి. ప్రతిపక్షాలు కూడా ఈ విషయాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవాలని యత్నించాయి. కానీ, అంతర్జాతీయ విత్త సంస్థ (ఐఎంఎఫ్) మాత్రం ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ ఆర్థిక క్రమశిక్షణను అనుసరించడాన్ని తెగ ప్రశంసించేసింది. అంతేకాదు, ఈ చర్యవల్ల ప్రపంచంలోనే ఆశాజనకమైన ప్రదేశంగా భారత్ తన స్థానాన్ని నిలుపుకుందంటూ పేర్కొనడం విశేషం.**




ప్రపంచంలోని పలుదేశాలు యుద్ధాలు సహా వివిధ కారణాల వల్ల ఆర్థిక తిరోగమనంలోకి వెళ్లిపోతున్న క్రమంలో భారత్ ఇంతటి సానుకూల ప్రగతిని చూపడం చిన్న విషయం కాదు. ఎంతో ప్రణాళికాబద్ధంగా ఆర్థిక అంశాలను నిర్వహిస్తే తప్ప ఇటువంటి పురోగతిని సాధించడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలోనే ఐఎంఎఫ్ ఆసియా- పసిఫిక్ విభాగం డైరెక్టర్ కృష్ణ శ్రీనివాసన్ ఒక వార్తా సంస్థకు ఇటీవలే ఇంటర్వ్యూ ఇస్తూ, "స్థూల మూలసూత్రాలు బాగున్నాయ"ంటూ ప్రశంసించడమే కాదు భారతీయ ఆర్థికవ్యవస్థ బాగుందంటూ పేర్కొనడం చిన్న విషయం కాదు. ప్రపంచంలో నెలకొని ఉన్న పరిస్థితుల నడుమ 6.8శాతం రేటుతో వృద్ధి చెందడం మంచి పరిణామమని పేర్కొనడం గమనార్హం. భారత ద్రవ్యోల్బణం రేటు తగ్గుతూ, ప్రస్తుతం 5శాతానికన్నా తక్కువకు వచ్చిందని ప్రశంసించారు.

"ఎన్నికల ఏడాదిలో ఆర్థిక క్రమశిక్షణను నిర్వహించడాన్ని పట్టి చూపవలసిందే, ఎందుకంటే ఎన్నికల సంవత్సరంలో దేశాలు ఆర్థిక సాహసాలకు పూనుకుంటుం టాయ"ని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం క్రమశిక్షణను పాటించింది. దేశాలు నిలకడైన వృద్ధితో సుసంపన్నం అయ్యేందుకు స్థూల మూలసూత్రాలే ఆధారమనే విషయాన్ని గుర్తించడం ఎంతో ముఖ్యమని కూడా శ్రీనివాసన్ చెప్పారు.

గత కొన్నేళ్లుగా, భారత్ పలు ఆర్థిక షాక్‌లను సమర్ధవంతంగా దాటుకు వచ్చింది. నేడు ప్రపంచంలోనే వేగంగా పెరుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి అయిందని ఆయన వెల్లడించారు. నిజమే, కొవిడ్ అనంతర పరిస్థితులు కారణంగా ఉత్పత్తి నిలిచిపోవడం, డిమాండ్ పడిపోవడం సహా అనేక కారణాల వల్ల భారీ నుంచి ఒక మాదిరి ఆర్థిక వ్యవస్థల వరకూ దాదాపు స్తంభించిపోయాయి. ఆ సమయంలో కూడా మోదీ ప్రభుత్వ హేతుబద్ధమైన ప్రణాళికలతో భారత్ వృద్ధి కథనం ఎక్కడా నిలిచిపోలేదు. అందుకే, ఇన్ని ఇక్కట్ల నడుమ కూడా మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అంతేకాదు, ప్రైవేటు డిమాండు, ప్రభుత్వ పెట్టుబడి ప్రోత్సాహంతో నిలకడైన వృద్ధిని సాధిస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

భారత వృద్ధికి దోహదం చేసిన అంశాలలో డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు (డిపిఐ) కీలక పాత్రను పోషిస్తున్న విషయాన్ని చెప్పకతప్పదు. ఇది ఉత్పాదకతను పెంచడం ద్వారా వ్యక్తులు మెరుగ్గా పని చేసేందుకు దోహదం చేస్తోందని ఐఎంఎఫ్ అధికారి పేర్కొనడం గమనార్హం. సమ్మిళిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తూ అందరికీ విత్తం అందుబాటులోకి వచ్చేలా నిర్ధారించేందుకు నూతన భావనలను, ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న విషయాన్ని కూడా శ్రీనివాసన్ పట్టి చూపారు. అంతేకాదు, ఈ డిపిఐ చొరవ ప్రభుత్వరంగ సామర్థ్యాన్ని క్రమబద్ధం చేయడంతోపాటుగా ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

ప్రతి ఏడాదీ 15 మిలియన్ల యువత కార్మికశక్తికి తోడవుతుందని అంచనా. భారతీయ యువత దేశ ఆర్థిక భవిష్యత్తుకు దోహదం చేయనుంది. కనుక, దీనిని కూడగట్టవలసిన అవసరం ఉంది. నిలకడైన వృద్ధి, సంపన్నత కోసం విద్య, ఆరోగ్య సంక్షేమ రంగంలో, కార్మిక రంగంలో సమగ్ర సంస్కరణలు అవసరం. ఎఐ వంటి అత్యాధునాతన సాంకేతికతలను అనుసరించే నైపుణ్యాలను యువతకు బోధించడం అవసరం. విద్య, ఆరోగ్య సంక్షేమంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టే ముందు మారుతున్న ఉపాధి మార్కెట్టుకు తగిన సంసిద్ధతను కార్మిక శక్తి కలిగి ఉండేలా నైపుణ్యాలను మెరుగుపరచక తప్పదు.

కాగా, ఈ ఏడాది ఏప్రిల్ 5 వారాంతానికి విదేశీ మారక నిల్వలు 2.98 బిలియన్లు నుంచి 648.562 బిలియన్ డాలర్లకు పెరిగినట్టు ప్రకటించింది. పైగా, 2024లో భారత్ 6.5శాతం వృద్ధిని సాధిస్తుందని యుఎన్‌సిటిఎడి తన నివేదికలో పేర్కొంది. భారత్ సుమారు 6.5 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఇంతకుముందు పేర్కొన్న ఐఎంఎఫ్, తన సూచనను సవరించి ప్రస్తుతం 6.8 శాతం వృద్ధి రేటును ప్రకటించింది. కేవలం ఐఎంఎఫ్ మాత్రమే కాదు, ప్రపంచ బ్యాంకు కూడా తను ఇంతకు ముందు సూచన అయిన 6.4 శాతం నుంచి 6.6శాతం వృద్ధిని ప్రదర్శిస్తుందని పేర్కొంది.

వీటితో పాటుగా ఈ వృద్ధి రేటును సవరించిన పెద్ద సంస్థలు పలు ఉన్నాయి. అందులో ఫిచ్ ఈ రేటును ముందు 6.5 శాతం అంటూ అనంతరం 7.0 శాతానికి, ఎడిబి 6.7శాతం నుంచి 7.0 శాతానికి, సిటీ బ్యాంక్ 6.4 శాతం నుంచి 6.8శాతానికి సవరించుకున్నాయి. అంతర్గతమైన డిమాండ్, వినియోగం ఉండటం వల్లనే ఈ వృద్ధి సాధ్యమవుతోంది. ఎంతో క్రమశిక్షణతో, ప్రణాళికతో అందరినీ కలుపుకుపోతూ ముందుకు వెడుతున్నారు కనుకనే ఈ పురోగతి సాధ్యమైందన్న విషయాన్ని విస్మరించడం తగదు. ★


ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నల్గొండ
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13-05-2024
సైదిరెడ్డి శానంపూడి మాజీ శాసన సభ్యులు
నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి


టిడిపి, జనసేన బలపరిచిన బిజెపి
విశాఖ ఉత్తర నియోజకవర్గ MLA అభ్యర్థి
పి. విష్ణుకుమార్ రాజు
మీ యొక్క అమూల్యమైన ఓటును
కమలం గుర్తు పై
వేసి గెలిపించ ప్రార్ధన
VOTE
పోలింగ్ తేది : 13-05-2024

21

# రామాయణం చెప్పే పాఠాలు




**ఓ రాఘువేశ్వర యో రామచంద్ర**
**నీరజహిత వంశ నీదేవి నన్ను**
**ననద చందంబున నక్కటా యిపుడు**
**గొనిపోవుచున్నాడు గుటిల రాక్షసుడు**
**వేవేగ జనుదెంచి వీని మర్దించి**
**కావవె నా లజ్జ కావవే నన్ను**
**శూర్పణఖకు శృగభంగమయింది.**

ఖరదూషణాదుల కాలం చెల్లింది. వార్త లంకేశ్వరుడయిన రావణుడికి చేరింది. రావణుడు కాదు రావణాసురుడు. రాక్షస సిద్ధాంతం మూర్తీ భవించినవాడు. భౌతిక నాగరికతే పరమావధి అయినవాడు. భౌతిక విజ్ఞానం కరతలామలక మయినవాడు. నవగ్రహాల నడుములు విరిచినవాడు. పంచభూతాలను సేవకులుగా పెట్టుకున్నవాడు, ప్రకృతి శక్తులను గుప్పిట పట్టినవాడు. ప్రపంచంలో ఏ శక్తి తన కెదురులేదనేవాడు.

అటువంటి రావణాసురుడు బయలుదేరాడు దండక వనానికి. ధర్మం కాపురమున్న చోటికి , దాశరథి పర్ణశాల వద్దకు మారీచుణ్ణి బంగారు లేడి చేసి ప్రయోగించాడు. "తిను త్రాగు, తందనాలాడు" అనే సిద్ధాంతంతో మారీచుడు, తళ తళలాడుతూ కనిపిస్తాడు. ఈ తళతళలకు ఆ ఫెళఫెళలకు ఆ బంగారపు కాంతులకు, నవరత్నముల పూతలకు భ్రాంతి పడాల్సిందే ఎవరయినా. నిగ్రహించుకోవటం కష్టం, అట్టి స్థితిలో అరణ్యవాసాన్నీ దుర్భర దారిద్ర్య జీవనాన్ని కోరి వచ్చిన జానకీ దేవి ముచ్చట పడటంలో ఆశ్చర్యమేముంది? ఆమె ముచ్చట తీర్చడా రాముడు? ఆ మాటకువస్తే రాముడు కూడా మోహితుడైనాడు. లక్ష్మణస్వామికి అనుమానమే, మృగరూపంలో వచ్చినది మారీచుడే అని. విదేశీ ఏజంటు అని. ఇది రాక్షస మాయ అని.

రాముడు వెంటబడ్డాడు. అందకపోతే బాణం వదిలాడు. ఒక్క వేటుతో నిజ రూపంతో కిందబడ్డాడు మారీచుడు. "హా లక్ష్మణా! హ సీతా" అని కేకవేసి మరీ చనిపోయాడు. సీత వినేలా అరిచాడు. సీతకు అనుమానం వేసింది, తనకు అంగ రక్షకుడు లక్ష్మణుడు. వేయి కండ్లతో కాపాడుతున్నాడు. ఆ లక్ష్మణుణ్ణి కూడా వెళ్లిపొమ్మంది సీత. దుర్విధి. ఇక అక్కడ ఎవరు దిక్కు? శూన్యం. ఇదే సందు అని భిక్షుకునిలా వచ్చాడు రావణుడు. ఆధ్యాత్మిక వాదమనే బురఖాలో వచ్చాడు. మా మతం గొప్పది చేరమన్నాడు. ఇక్కడ ఈ దారిద్ర్యం ఎందుకు? ఈ అవమానాలు ఎందుకు? నా దగ్గర డబ్బులున్నాయి, గుడ్డలున్నాయి, సొమ్ములున్నాయి. మేడలున్నాయి. నాతో రా" అన్నాడు. "నన్ను వరించు" అన్నాడు. సీత ఒప్పుకోలేదు. ఎదిరించింది. నిజరూపం బయటపెట్టాడు రావణాధముడు. పది తలలు ఇరవై చేతులు. బహిరంగంగా బలవంతంగా సీతను అపహరించుకొని వెళ్లాడు. ఆ వెళ్లటంలో ఆ వనం వనం అంతటినీ ఎత్తుకొని పోయినట్లని పించింది. మూకుమ్మడి బలవంతపు మతం మార్పిడి.

రాష్ట్ర పురుషుని శరీరంలో రాముడు ధర్మం. సీత సంస్కృతి. లక్ష్మణుడు ప్రాణశక్తి. ఒక జాతి ప్రాణశక్తి ఎందులో ఉంటుంది? ఆ జాతి ప్రజలు తమ దేశాన్ని తల్లిగా, దైవంగా భావించాలి. తదద్భుతమయిన సంస్కారం వల్ల సమాజంలోని వారిని నీ సోదరులుగా భావించాలి. పూజ్యులను గౌరవించాలి. వీటిని దూరం చేసుకుంటే సీతాదేవి లాగా? జాతీయ భావనా విస్మరణం వల్ల ఏమవు తుంది? లక్ష్మణస్వామిని వెళ్లిపొమ్మంటే ఏమయింది? విదేశీ తత్వాలు వేరుపురుగులుగా ప్రవేశిస్తాయి. సంస్కృతి నశిస్తుంది. సీతాపహరణం జరుగుతుంది.

మారీచుడు "హా లక్ష్మణా హా సీతా" అన్నప్పుడే సందేహం అయింది రాముడికి,విదేశీ ఏజంటుదొంగ కూతలు కూస్తాడు దేశభక్తి అంటాడు. భ్రాతృ భావన అంటాడు. ఎందుకంటాడు? ఉద్దేశమేమిటి? సీత కనుక్కోలేకపోయింది. నమ్మింది. మోసపోయింది. రామలక్ష్మణులు వచ్చారు. శూన్య పర్ణశాల. రాముడు మూర్ఛపోయినాడు విలపించాడు. క్రోధ పరవశు డైనాడు, లక్ష్మణుడు ఓదార్చాడు. ధైర్యం చెప్పాడు. "అన్నా మనం సీతను వెతుకుదాం." అన్నాడు. ఇప్పుడు కోపం కాదు కావలసింది ధైర్యం స్థైర్యం స్వత్వజాగరణం" అన్నదమ్ములిద్దరూ బయలుదేరారు.

**వైశంపాయన**

**'జాగృతి' 21-11-1981 సంచిక నుంచి**

ఆధ్యాత్మికం

సప్త చిరంజీవులు

# తపస్సంపన్న శాపగ్రస్థుడు అశ్వత్థామ



అశ్వత్థామ ద్రోణసుతుడు. పుట్టిన వెంటనే ఉచ్చైశ్రవంలా శబ్దం చేయడం వల్ల అలా నామకరణం చేశారు. మహా తపస్సంపన్నశాలి. పరాక్రమవంతుడు. ద్రోణుడు తనకు అగస్త్యుడు ప్రసాదించిన బ్రహ్మ శిరోనామకాస్త్రాన్ని కుమారుడికి అనుగ్రహిస్తూ, దానిని మనుజులపై ప్రయోగించరాదని హితవు చెప్పాడు. అశ్వత్థామ కౌరవ పాండవులతో పాటు తన తండ్రి వద్ద అస్త్రశస్త్ర విద్యలను అభ్యసించాడు. కౌరవ పక్షం వహించిన ఆయన కురుక్షేత్ర సంగ్రామంలో పాండవ యోధులు ఎందరినో ఓడించాడు, ఇంకొందరిని వధించాడు. ద్రోణునికి కుమారుడు అంటే అలవిమాలిన ప్రేమ. అదే ఆయనను మృత్యువుకు చేరువ చేసింది. యుద్ధంలో ద్రోణుని నిలువరించడం పాండవులకు సాధ్యం కాకపోవడంతో, 'అశ్వత్థామ హతః' అని బిగ్గరగా, 'కుంజరః' అని చిన్నగా పలికాడు ధర్మజుడు. పాండవ పక్షంలోని మాళవరాజు ఇంద్రవర్మకు చెందిన ఏనుగు పేరు 'అశ్వత్థామ'. భీముడు దానిని చంపగా, ద్రోణుడికి వినిపించేలా అశ్వత్థామే మరణించాడనే అర్థంలో ధర్మజుడు బిగ్గరగా పలకడంతో ఆచార్యుడు అస్త్రసన్యాసం చేశాడు. పాత

# జనకల్యాణ కోసమే పలాయనవాదం...

21




కురుక్షేత్రంలో అర్జునుడిని యుద్ధానికి పురికొల్పిన శ్రీకృష్ణుడు అంతకు ముందు జరాసంధుడితో పోరాడడంలో ఎందుకు వెనక్కి తగ్గాడు? ఎందుకు యుద్ధం చేయడం, యుద్ధం నుంచి పారిపోవడం... అని ప్రశ్నించుకుంటే...

ఈ రెంటి వెనుక ఉన్నట్టి భావన ఒక్కటే. అది 'రాష్ట్రకల్యాణం' జరాసంధుని పోరుకు కారణం శ్రీకృష్ణుని మీద స్పర్ధ. అందుకే మధుర రక్షణార్థం కృష్ణుడుపారిపోవలసి వచ్చింది. తద్వారా మధురను రక్షించాడు. 'కురుక్షేత్ర సంగ్రామం' దుర్యోధనునికి 'యుధిష్ఠరాదు'లమీద కోపంగానీ అసూయ కానీ కారణం కాదు. దానికి కారణం అన్యాయపూర్ణమైన యాతని ప్రబలదుష్ట మహత్వాకాంక్ష, ఆ అధార్మిక మహత్వాకాంక్షా దుష్పరిణామమే ఈ యుద్ధానికి కారణం. అందుకని అక్కడ నిల్చుని పోరాడవలసిన ఆవశ్యకత ఉన్నది. ఆ యుద్ధంలో పారిపోయిన కారణాన ఆయనకు 'పారుబోతు' అనే పేరు లభించింది. ఈనాడు కూడా చాలామంది 'పారుబోతు'లున్నారు. తమ పేరు సార్థకం చేసుకోవడానికి కాని, వారి హృదయంలో ఉన్నది రాష్ట్ర ప్రేమకాక, భీరుత్వం. దౌర్బల్యం, ఇవి.

మధుర విడిచిన తర్వాత వసుదేవ తనయుడైన శ్రీకృష్ణుడు ద్వారకానగరాన్ని నిర్మించాడు. అచ్చటనే ఉండే సంకల్పంతో. కాని శాంతంగా కూర్చోడానికి సమయం ఏదీ? అధర్మాన్ని అంతమొందించి రాష్ట్రాన్ని ఉద్ధరించవలసిన కార్యం ఇలా చాలా మిగిలి ఉన్నది. స్వార్థం ఆవరించి,భిన్న విచ్ఛిన్నమైన ఈ మహద్రాష్ట్రాన్ని తిరిగి ఏకసూత్రంతో బంధించి దైవీసంపత్తులలో ఓతప్రోతంగా చేయాలనే ఏకమేవ ఆకాంక్ష ఆయన హృదయంలో ప్రజ్వరిల్లుతున్నది. ఆ సమయంలో హస్తినాపురంలో కౌరవ పాండవులూ, మగధలో జరాసంధుడూ, ప్రాగ్జ్యోతిషంలో నరకాసురుడూ, వీరు ముఖ్య పరిపాలకులు. వీరిలో నుంచే ఎవరో ఒకరు యావద్రాష్ట్రానికి సమ్రాట్టు కాగలరు. తదర్థం ప్రతివాడు ప్రయత్నిస్తున్నాడు కూడా. శ్రీకృష్ణుడు ఈ భారత ధర్మ సామ్రాజ్యానికి పాండవులనే యోగ్య పరిపాలకులుగా తలంచి తన సంపూర్ణ శక్తులనూ ఈ కార్య సంభారానికి వినియుక్తపరచ నిశ్చయించారు. ఒక్కసారి రాష్ట్ర ధ్యేయాన్ని నిర్మించుకొన్న తర్వాత, సర్వస్వాన్ని ఆ ధ్యేయపూర్తికి వెచ్చించడం ఆవశ్యకం. మళ్లీ అడుగడుగుకూ నీతి, అవినీతి, సత్యాసత్యం విచక్షణాది విచారాలు అనవసరం. ధ్యేయపూర్తికి ఆవశ్యకమైన సాధనలు యావత్తు నీతిపూర్ణాలే, ఆ ధ్యేయాన్ని సత్యసృష్టిలో ప్రత్యక్షం చేయగలగడమే పరిపూర్ణ సత్యం. ధార్మిక వివేచనను క్షుణ్ణంగా చేసే శ్రీకృష్ణుని చరిత్రలో ఈ సిద్ధాంతం స్పష్టంగా కనబడుతుంది.

రాజ్యభ్రష్టులై పాండవులు నానా అడవుల్లో సంచరిస్తున్నారు. అలాంటి సమయంలో శ్రీకృష్ణుడే వారికి సహాయం చేశాడు. ఆయన ప్రయత్నం వల్లనే పాండవులు తొమ్మిది అక్షౌహిణుల సైన్యాన్ని సంచయింపగలిగారు. ప్రజను పాండవుల వైపు ఎలా మార్చాడో తెలుసుకునేందుకు ఒక్క ఉదాహరణ చాలు; తన అన్న బలరాముడికి దుర్యోధనుడు శిష్యుడు కాబట్టి, అర్జునుడు విరోధి అవుతాడనే అనుమానం ఉన్నది. అందుకని పాండవులను మృదుభావంతో చూచే నిమిత్తం ఒక ఎత్తు ఎత్తాడు. తన చెల్లెలు సుభద్రను అర్జునుడికి ఇవ్వ సంకల్పించాడు. సాధారణంగానైతే బలరాముడు దీన్ని విరోధించేవాడే కానీ, శ్రీకృష్ణుని పన్నుగడ ప్రకారం అర్జునుడు సుభద్రను అపహరించి తీసికొని వెళ్లాడు. ఇలాంటి విషమస్థితిని కల్పించి బలరామునిచేత కూడా ఒప్పించాడు. తన చెల్లెలిని అపహరించుకొని పోవడంలో సహాయ్యుడైన వ్యక్తిని ఎవరు దూషించరు? శ్రీకృష్ణుడి పనిని చేసాడు. కానీ ఎవరూ వేలెత్తి ఐనా చూపలేదు. కారణం దాని వెనుక ఒక మహదుద్దేశ్యం ఉన్నది. యుద్ధసమయంలో కూడా ఏదో ప్రకారంగా బలరాముణ్ణి 'తీర్థయాత్ర' నెపాన దేశాలమీదికి పంపాడు. మధ్యలో కోపంతో, పాండవులను నాశనం చేయడానికి కౌరవుల పక్షాన ప్రవేశిస్తాడనే భయంతో.

'జాగృతి'

31-08-1956 సంచిక నుంచి

---

కక్షతో అదునుకోసం చూస్తున్న దృష్టద్యుమ్నుడు ఆయన శిరస్సు ఖండించాడు. ఆ చర్యతో, పాటు తొడలు విరిగి పడి ఉన్న దుర్యోధనుడిచి చూచి ఖిన్నుడైన అశ్వత్థామ పాండవ వంశాన్ని నాశనం చేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. రాత్రివేళ వారి శిబిరంపై దాడి చేస్తాడు. అప్పటికే కృష్ణుడు పాండవులను అక్కడి నుంచి తప్పించడంతో దృష్టద్యుమ్నుడిని, పాండవ సుతులను (ఉప పాండవులు) సంహరించాడు. విషయం తెలిసి భీముడు అతనిపై పోరుకు బయలుదేరాడు. అశ్వత్థామశక్తిసామర్థ్యాలు తెలిసిన కృష్ణార్జునుల అతడిని అనుసరించారు. 'అపాండవ మగుగాక' అంటూ ద్రోణసుతుడు, నియమానికి భిన్నంగా బ్రహ్మశిరో నామకాస్త్రం ప్రయోగించాడు. ప్రతిగా అర్జునుడూ అస్త్ర ప్రయోగం చేశాడు. వారి అస్త్రాలతో లోకం జ్వాలామయం కావడంతో, వాటిని ఉపసంహరించాలని మునులు కోరారు. అయితే అశ్వత్థామకు ఉపసంహారం చేతకాక, ఆ అస్త్రం ఉత్తర గర్భస్థ శిశువును బాధించింది. శ్రీకృష్ణుడు ఆ శిశువును (పరీక్షిత్తు) కాపాడాడు. 'బాలఘాతివైన నీకు అన్నపానీయాలు దొరకడం దుర్లభమై ఒంటరిగా తిరుగుతూ మూడు వేల సంవత్సరాలు జీవిస్తావు'అని శ్రీకృష్ణుడు, 'నా మాటలు లక్ష్య పెట్టని నీకు కృష్ణుడి మాటలే నిజమగుగాక అని వ్యాసుడు ప్రతి శాపమిచ్చాడు. పుత్రశోకంతో తల్లడిల్లుతూనే, అశ్వత్థామను ప్రాణాలతో వదిలి పెట్టాలన్న ద్రౌపది విన్నపం మేరకు అతని శిరస్సుపై గల మణిని తీసుకొని విడిచిపెట్టారు. విరాగియైన అశ్వత్థామ వ్యాసాశ్రమానికి తపస్సుకు వెళ్లాడు.

– రామచంద్ర రామానుజ

---

## వివేకానంద సూక్తిశతి

**My child, what i want is muscle of iron and nerves of steel, inside which dwells a mind of the same material as that of which the thunderbolt is made. strength, manhood, kshatra virya+ Brahma teja... this I want.**



ఇనుపకండరములు ఇల ఉక్కునరములు
బలము బ్రహ్మతేజ పౌరుషమ్ము
వజ్రమానసములు వలయును ఈనాడు
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్


ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
సికింద్రాబాద్
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13-05-2024
సికింద్రాబాద్ లోక్‌సభ
నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
జి.కిషన్ రెడ్డి MP సికింద్రాబాద్
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మరియు
ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రి

# మే 19 నుంచి అత్తాపూర్‌లో ఐదురోజుల యాగం



**భాగ్యనగర్ :** లోక కల్యాణార్థం హిందూ బంధువులంతా కలసి చేస్తున్న యాగమిది. మే 19, 2024 నుంచి మే 23, 2024 వరకు పాంచాహ్నిక, నవకుండాత్మిక, లక్ష్మీగణపతి, సుదర్శన, పాశుపత, రుద్ర సహిత నవచండి యాగం నిర్వహించడానికి రుత్వికులు నిర్ణయించారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ మండలం, అత్తాపూర్‌లోని శ్రీభువనేశ్వరీ సమేత జగదీశ్వర స్వామి వారి సన్నిధిలో ఈ యాగం జరుగుతుంది. అక్కడి జనప్రియ ఉటోపియా అపార్ట్‌మెంట్స్ ప్రాంగణంలో ఈ ఆలయం ఉంది. మొదటిరోజు కన్యా పాశుపత రుద్రాభిషేకం, లక్ష్మీగణపతి హోమం, కన్యా పాశుపత హోమం ఉంటాయి. సాయంత్రం సహస్ర మోదక సహిత అష్ట ద్రవ్య హవనం నిర్వహిస్తారు.

రెండోరోజు మహాన్యాస పారాయణ వర పాశుపత రుద్రాభిషేకం, పాశుపత హోమం ఉంటాయి. సాయంత్రం మృత్యుంజయ పాశుపత హోమం జరుగుతుంది. మూడోరోజు గణపతి పూజ, మహాన్యాస పారాయణ, సంతాన (రక్షా)పాశుపత రుద్రాభిషేక, పాశుపత హోమం నిర్వహిస్తారు. సాయంకాలం రుణ విమోచన పాశుపత రుద్రాభిషేకం, హోమం. నాలుగో రోజు మహాన్యాస పారాయణ, కుబేర పాశుపత రుద్రాభిషేకం, సుదర్శన శతక యాగం ఉంటాయి. సాయంత్రం భూపాశుపత అభిషేకం. ఐదోరోజు గణపతి పూజ, చండీ పారాయణం, నవచండి హోమం, మహాపూర్ణాహుతి, శ్రీభువనేశ్వరీ సమేత జగదీశ్వరస్వామి వార్ల శిఖరాలకు కుంభాభిషేకం, మహదాశీర్వచనం, పండిత సత్కారం. బ్రహ్మశ్రీ బాదంపూడి రామలింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి.

ఈ కార్యక్రమంలో అంతా పాల్గొనాలని ఆలయ ప్రధానార్చకులు, యాగ నిర్వాహకులు బ్రహ్మశ్రీ కొమాళ్లపల్లి సాయిగణేశ్ శర్మ తెలియచేస్తున్నారు. హిందూ బంధువులు సంప్రతించవలసిన సెల్ నం. 91 91778 16181.

# పోస్ట్‌మెన్ సేవలు ఘనమైనవి




**ఇందూరు:** 'ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్న పోస్ట్‌మన్ల సేవలను గుర్తించి జాగృతి వారపత్రిక యాజమాన్యం సన్మానించడం నిజంగా గొప్ప విషయం, ఆనందకరమైనదని' జిల్లా పోస్టల్ సూపరింటెండ్ జనార్దన్ రెడ్డి అన్నారు. ఏప్రిల్ 18 న జాగృతి ఆధ్వర్యంలో ఇందురులోని మాధవ సేవాసమితి భవనంలో 38 మంది పోస్ట్‌మన్లకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పోస్ట్‌మన్లు తమ అనుభవాలను తెలియజేస్తూ... ప్రతివారం జాగృతిని పంచడం వల్ల పరిచయాలు చక్కగా పెరిగాయని, అదేవిధంగా పాఠకుల ఆత్మీయత కూడా తమకు లభించిందని అన్నారు. తమ పోస్టల్ పథకాలను వారితో పంచుకోవ డానికి అవకాశం కూడా ఇస్తున్నదని, ఇంతటి ఆత్మీయ పాఠకులు దొరకడం నిజంగా తమ అదృష్టమని అన్నారు. జాగృతి వారపత్రిక మమ్మల్ని ఇలా సన్మా నించడం నిజంగా తమకు ఒక గౌరవప్రదమైన విషయంగా భావిస్తున్నాం అని పలువురు పోస్ట్‌మన్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాధవ స్మారక సమితి అధ్యక్షులు కృష్ణారెడ్డి, జాగృతి సహాయ సంపాదకులు దుర్గారెడ్డి పాల్గొన్నారు.

ఈ సన్మాన కార్యక్రమానికి ముందుగా నగరంలోని జాగృతి పాఠకులతో సమావేశం జరిగింది. ఇందులో జాగృతిలో వస్తున్న విషయాల పట్ల పాఠకులతో సమీక్షను తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ రాజగోపాల్ నిర్వహించారు.




మిల మిలా మెరుస్తూ శుభ్రంగా ఉంది ల్యాబ్. కంట్రోల్‌లో ఉంది టెంపరేచర్. ఆయా బాక్స్‌ల్లో దాచిన వీర్యకణాల్ని, అండాల్ని మైక్రోస్కోప్‌లో చూపించింది డాక్టర్ వరద.

కృత్రిమంగా టెస్టుట్యూబుల్లో అండాల్ని శుక్రకణాల్ని కలిపి ఫలదీకరించిన విభాగాన్ని చూసింది గాంధారి.

లోపల ఒక యువతి పడుకుని ఉంది.

ఆకారం కనిపించటం లేదు. నీడే కనిపిస్తోంది.

"అప్పుడే ఫలదీకరించిన రెండు నెలల పిండాన్ని ఆమె గర్భంలో, అదే – అద్దె గర్భంలో – ప్రవేశ పెట్టారు. ఆమె రెండు రోజులు కదలకుండా నా అబ్జర్వేషన్‌లో ఉండాలి. తరువాత రెండు రోజులకో సారి చెకప్‌కు రావాలి. క్రమంగా వారం, పది, నెలరోజులకోసారి రావచ్చు" చెప్పింది డాక్టర్ వరద.


సంబరాజు లీల (లట్టుపల్లి)

ఆమె కదలకుండా, ఓ యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లుగా దీక్షగా పడుకునుంది. ఆ విషయం చెబుతూ "ఆమె మాతృదానం చేస్తోంది. ఎవరి బిడ్డకు జన్మనిస్తుందో డాక్టర్‌కు తప్ప, ఆమెకేమీ తెలవదు. కానీ, ఆమె ఇప్పటి నుంచి ఎనిమిది నెలలు ఆ గర్భాన్ని, అతి జాగ్రత్తగా మోయాలి. ఆ సంతానం మీద ఎలాంటి అధికారం కలిగి ఉండదు. ఆ తరువాత ఆమె తన పారితోషికాన్ని తీసుకుని వెళ్లిపోతుంది" చెప్పింది.

"నేనామెను చూడవచ్చా?" అడిగింది గాంధారి.

"ష్యూర్! ఇందులో రహస్యమేమి లేదు. మీరు ఆమెకు సంబంధించినవాళ్లు కాదు. కేవలం ఓ సరోగేట్ మదర్‌గా తెలుసంతే" చెప్పింది డాక్టర్ వరద, తేలిగ్గా.

ఆమెను చూస్తుంటే గాంధారికి విచిత్రంగా అనిపించింది. తల్లి ఎవరో, తండ్రి ఎవరో తెలవదు. కానీ, ఆ వివరాలేమీ తెలియకుండానే బిడ్డకు తల్లి అవుతోంది. వారెవరో బిడ్డను నెలల తరబడి మోస్తుంది. ఆ బిడ్డ కదలికల్ని తనవిగా భరిస్తుంది. ఆ బిడ్డ క్షేమం కోసం తను ఆరోగ్య సూత్రాల్ని



పాటిస్తుంది. అయినా ఆ బిడ్డ ఆమెది కాదు. ఆ అనుబంధం ఆమె సొంతం కాదు అనిపించింది.

ఇంటికి వెళ్తూ కూడా అదే ఆలోచించింది గాంధారి.

* * *

అదొక లేడీస్ హాస్టల్. వెనకబడిన తెగల నుంచి వచ్చి, పి.జి. చేస్తున్న అమ్మాయిల క్యాంపస్. భద్ర తనకొచ్చిన ఎస్.ఎమ్.ఎస్. చూసుకుని, ఆశ్చర్య పోయింది.

'ఇది సాధ్యమా? తనకూ ఇలాంటి అడ్వెంచర్ చెయ్యాలనే ఉంది. కానీ సాధ్యమయ్యే పనేనా?' అనుకుంటు తన రూమ్మేట్ కల్పలత దగ్గరకొచ్చింది.

కల్పలత కూడా అచ్చం అలాంటి ఎస్.ఎమ్. ఎస్.నే చూసుకుంటోంది.

ఇద్దరూ ముఖాముఖాలు చూసుకున్నారు. ఇదే విషయం చర్చించుకుంటూ, 'లాన్'లోకి వచ్చారు.

అక్కడ వరూధిని, నాన్సీ, గీరా ఉన్నారు. ఇంకా కొంతమంది అమ్మాయిలూ ఉన్నారు. పలకరింపు లయ్యాక బయటపడిందొక్కటే. అందరి ఫోన్‌లలో అదే ఎస్.ఎమ్.ఎస్. అందులో, 'సులభంగా డబ్బు సంపాదించాలనుకుంటే, ఎక్కువ కష్టపడకుండా, ఉనికి, అస్తిత్వం పోగొట్టుకోకుండా, ఎలాంటి అవినీతికి పాల్పడకుండా, చట్టబద్ధంగా డబ్బు సంపాదించాలను కుంటే వచ్చి కలవండి!' అని ఉంది. క్రింద వారి నంబరుంది.

ఆ అమ్మాయిలంతా పేదవాళ్లేమీ కాదు. అవసరమయిన డబ్బు తల్లిదండ్రులు పంపిస్తూనే ఉన్నారు. అందులో నాన్సీ ఓ ధనవంతుని కూతురు.

ఆమె తండ్రి క్రైస్తవమతంలోకి మారిన హిందువు. నిజమైన క్రైస్తవులెవరూ హిందూధర్మానికి వ్యతిరేకులు కారు. కానీ ఉల్లిగడ్డ తిన్నవాడి కన్నా, వాసన చూసిన వాడి కెక్కువన్నట్లు, మారిన నాన్సీ తల్లిదండ్రులకు ఆచారమని పిలిచే సంప్రదాయమన్నా, సామాజిక కట్టుబాట్లున్నా ఇష్టం ఉండవు.

భారతీయ ఆచారాలంటే అసంబద్ధ, అనాగరిక పద్ధతులని ఓ చులకన భావం.

అందుకే నాన్సీకి అవసరం లేకపోయినా, వెంటనే స్పందిస్తూ, "దీనికి రెస్పాండయితే, ఎలా ఉంటుందే వరూధినీ?" అడిగింది.

"అమ్మో! వద్దు. అవేలాంటి పద్ధతులో! ఈ కాలంలో పిలిచి డబ్బు సంపాదించే మార్గం చూపిస్తా మంటే ఆలోచించాల్సిందే. నిజానికిది సరైనదైతే, వాళ్లే వాళ్ల వాళ్ల కెవరికో ఇవ్వొచ్చుగా! ఇలా మనలాంటి అమ్మాయిలకెందుకు పంపుతారు మెయిల్స్?" అంటూ తార్కికంగా ప్రశ్నించింది.

"గాడిదగుడ్డు... ఇలా... ఇంటికి దూరంగా ఉండే అమ్మాయిలయితే ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉండవని! పైగా, ఇవాళ్టి అమ్మాయిలెవరూ వెనకటిలా అమాయకంగా లేరు. సమాజంలో వస్తున్న మార్పుల్ని, దాని ఎదుగుదలని, సోషల్ కష్టమ్స్‌ని, స్త్రీ, పురుష శరీరాల్లో వచ్చే మార్పుల్ని, సంయోగాల్ని, సృష్టి మార్పుల్ని సైతం ఆన్‌లైన్లో గూగుల్‌కు లాగిన్ అయి తెలుసుకుంటున్నారు. వాళ్ల మెయిల్లో ఏముంది? సరోగేట్ మదర్ కావాలుకుంటే, ఎగ్ డొనేట్ చెయ్యాలనుకుంటే, సంప్రదించమన్నారంతే!

"కాబట్టి, స్వయంగా తెలుసుకుని నిర్ణయాలు



తీసుకుంటారన్న అభిప్రాయంతో మెయిల్స్ కొట్టారేమో! రెండోది మనలాంటి అమ్మాయిల 'ఎగ్స్' వృథా అయిపోకూడదని అడిగి ఉండొచ్చు. లేదా, ఎయిడ్స్ లాంటి ప్రాబ్లమ్స్ ఉండవని కావచ్చు!" తేల్చేసింది నాన్సీ.

"ఎంత చదువుకున్నా ఇలాంటివి అమ్మాయిలకు ప్రాబ్లమే కదా?" భయంగా అంది భద్ర.

భద్ర కుటుంబం సనాతనమైనది కాకపోయినా, పిల్లలకు సంబంధించిన విషయాల్లో అన్నిటికి స్వతంత్రమివ్వని కుటుంబం. ముందు తండ్రి నిర్ణయం తీసుకుని, నానమ్మ తాతగార్లతో చెప్పాలి. నానమ్మ తాతగారు సంప్రదించుకుని, కోడలు, అంటే భద్ర తల్లితో చెబితే, అప్పుడు ఒక నిర్ణయం జరిగి, ఏ విషయంలో నయినా, ముఖ్యంగా పిల్లల విషయాల్లో అవి అమలులోకి వస్తాయి.

"పోవే! ఇందులో మనకు పోయేదేముంది? వీటిలో రకరకాలుంటాయి. ఎగ్ డొనేషన్, స్పెర్మ్ డొనేషన్, సరోగసి లాంటివాటిని ఇప్పుడు ఓపెన్‌గా చూస్తూనే ఉన్నాం. ఎన్నో సంతాన సాఫల్య కేంద్రాలు అడ్వర్టయిజ్ చేస్తున్నాయి. ఐ.యూ.ఐ, ఐ.వి.ఎఫ్, ఐ.సి.ఎఫ్.ఐ, హెచ్.ఐ.ఎఫ్.జి. లాంటి పద్ధతుల్ని మనమెన్నిసార్లు వెబ్‌లో చూడలేదూ! వీటిల్లో సరోగసి కాస్త పెద్దది. క్రిటికల్‌గా ఉంటుంది. వీటి వల్ల తల్లులు కాలేకపోయిన ఎంతోమంది తల్లులవుతున్నారు. కొందరికి లేని మాతృత్వం వీటి వల్ల దక్కుతోంది. కొందరు పేద మహిళలు, ఈ పద్ధతిలో బిడ్డల్ని కనిచ్చి, డబ్బు పర్స్‌లో పెట్టుకుని వెళ్తున్నారు.



భద్ర కుటుంబం సనాతనమైనది కాకపోయినా, పిల్లలకు సంబంధించిన విషయాల్లో అన్నిటికి స్వతంత్రమివ్వని కుటుంబం. ముందు తండ్రి నిర్ణయం తీసుకుని, నానమ్మ తాతగార్లతో చెప్పాలి. నానమ్మ తాతగారు సంప్రదించుకుని, కోడలు, అంటే భద్ర తల్లితో చెబితే, అప్పుడు ఒక నిర్ణయం జరిగి, ఏ విషయంలో నయినా, ముఖ్యంగా పిల్లల విషయాల్లో అవి అమలులోకి వస్తాయి.

"అయితే, ఈ పద్ధతిలో కూడా ఆయా లోపాలున్న దంపతుల పురుష వీర్య కణాలని, అండాల్ని ల్యాబుల్లో ఫలదీకరణ జరిగే వరకు ఉంచి అద్దె అమ్మల గర్భాల్లో పొందుపరుస్తారు.

"అది ఎక్కడ జరుగుతుందో... ఎవరివో ఎవరికీ తెలియవు. కనే వరకు మోయటమే అమ్మల పని" అతి తేలిగ్గ చెప్పింది నాన్సీ.

"ఇది... చిన్న విషయమా? మా అక్క గర్భవతి అయితే బెడ్‌రెస్టు, బలం కోసం మందులు, చెకప్‌లు, వాంతులు.. ఓహ్! ఇన్ని ఉన్నా ఇంట్లో అందరికి అపురూపమే!

"తొమ్మిది నెలలూ నిండిపోతే నొప్పులొస్తాయేమోనని ఎదురుచూపులు. ఆఫ్‌కోర్స్, ఆ డాక్టర్ నార్మల్ డెలివరీ కాదని చెప్పేసి, ముందే 'సిజేరియన్' చేసిందనుకో...!" నవ్వుతూ ఆ ప్రహసనమంతా వివరించింది భద్ర.

గీరా మాట్లాడలేదు. వింటూ ఉండిపోయింది. అయినా ఆమెకంతా తెలుసు! కొన్నిసార్లు తమ తాండాల్లో కూలికి వెళ్లి, అడవిలో పనులకు వెళ్లి, పొలం పనులకు వెళ్లి, పగటిపూటయితే ఏ చెట్టు కిందో, రాత్రిళ్లయితే అనారోగ్యకరమైన ఏదో గోడచాటునే పురిటిగదిగా చేసుకుని, నొప్పులు పడి, నరకయాతనతో రక్తసిక్తమయిన దేహంలోంచి, రక్తపుచారికల ఓ శిశువు భూమ్మీద పడడం.

ఆ వెనక అంతటి నొప్పులతోనే, మాంసం ముద్దలాంటి 'మాయ' పొరను తీయటం. అన్నీ తెలుసు! కాని, అలాంటి 'సృష్టి' జీవనవిధానాన్ని, ఆధునికత పేరుతో ఇంత సునాయాసంగా, మనుషులకు జన్మనిచ్చి, 'ప్రతి సృష్టి' చేయటమా!

ఇది ప్రకృతికి విరుద్ధమని, అక్కడున్న యువతులందరికి తెలుసు. అయినా, కేవలం నేటి అవసరాల కోసం, ఆ అవకాశాలని అందిపుచ్చుకుని పనులు జరిపించుకోవటానికే ఇదంతా. అదే వివరించింది గీర.

మనసులో మాత్రం, "దేహం మీద ఎలాంటి కోతలు లేకుండా, ప్రకృతి అతి సహజంగా స్త్రీకిచ్చిన మాతృత్వవరంతో, పురిటి నొప్పుల్ని అనుభవించి పిల్లల్ని కనాలని ఉంది. కానీ, తనకు ఆ అవకాశం లేదు.

పెళ్లి అయింది. అదీ తనకు తెలవదు. బాల్య వివాహం అది.

నిజానికి తాండా సంప్రదాయంతో తనింతగా కట్టుడిగా ఉండాల్సిన అవసరం లేదు. 'ఓలి' చెల్లించి విడాకులు తీసుకుని ఆ బంధాల్ని వదిలించుకోవచ్చు.

అవీ అయ్యాయి. "రెండు కుటుంబాలకు పడక, 'ఓలి' చెల్లించి, ఆ పెళ్లిని విచ్ఛిన్నం చేయటం మాత్రం ఆమెకు తెలవదు.

తనకు ఇప్పుడు తెలిసిందొకటే. తనలో స్త్రీత్వం సంపూర్ణంగా వికసించింది. దానికి అన్ని అనుభవాల్ని ఉపయోగించుకోగల అవకాశాలున్నాయి. అందుకు సంబంధించి మంచి చెడ్డలూ ఆలోచించగల విచక్షణ తనకు తన 'విద్య' నేర్పింది. అప్పుడే కల్పలత, "... అయితే, ఇంకో విషయాన్ని కూడా అందిపుచ్చుకోవచ్చు. అదే-ఆడపిల్లలంటే ఆడపిల్లల్ని, మగపిల్లలంటే మగపిల్లల్ని కనివ్వటం" చెప్పి నవ్వేసింది.

"అవునే కల్పా! ఒకప్పుడీ అవకాశాలు లేవు. ఇవాళ ఉన్నాయి. ఈ శాస్త్ర విజ్ఞానాన్ని ఉపయోగించటంలో తప్పేముంది?

"వాళ్లకు లేనిదాన్ని మనమిస్తాం. మన అవసరం వాళ్లిచ్చే 'ధనం' తీరుస్తుందంతే!' అంది వరూధిని,

నిజానికి వరూధినికి ఇంట్లో, ఆర్థిక అవసరాలున్నాయి. తన ఫీజు కట్టడానికి నాన్న చాల కష్టపడ్డాడన్న విషయం గుర్తొచ్చింది. పైగా హాస్టల్ ఫీజు, పుస్తకాలు, బట్టలు ఇలా ఎన్నో అవసరాలు. అందుకే-

''ఓకే గీరా! మనమంతా, ముందు ఈ ఎస్.ఎమ్.ఎస్. పంపించిన డాక్టర్‌ను కలుద్దాం. విషయాలు తెలుసుకుందాం. అక్కడేమయినా నిజమైన అవసరాలుంటే ఆదుకుందాం. మోసాలేమయినా ఉండి, మనకి అపాయం చేసేదని అనిపిస్తే బైటపెడదాం" అంది వరూధిని.

మరునాడు ఆదివారం కాబట్టి, డాక్టర్‌ను కలుస్తూన్నట్లుగా అందరూ మెసేజ్ పంపించారు.

* * *

'పృథ్వి ప్రతిసృష్టి' కేంద్రం.

డాక్టర్ వరద ముందు కుంతల, ఆమె భర్త, అత్తగారు, మామగారు కూర్చుని ఉన్నారు.

కుంతల నీరసంగా కనిపిస్తున్నది. అది పోషకాహార లోపంతో వచ్చిన నీరసం కాదు. అన్ని రకాల మానసిక సంఘర్షణతో పొందిన భావ స్వరూపమది.

అత్తింట్లో అన్ని రకాల వైభవాలు అనుభవిస్తున్నదన్న భ్రమలో ఉన్న పుట్టింటి వారి సహకారం ఆమెకు లేదు. పోనీ, అత్తింటికి దూరంగా ఉండి, భర్తతో జీవితాన్ని అనుభవించగల-నేర్పు వ్యక్తిత్వం, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా లేవు.

నిజానికి, కుంతలకు అత్తింట్లో ఏ లోపం లేదు. కాలు క్రిందపెట్టని వైభవం ఉంది. ప్రేమగా చూసుకునే భర్త, కూతురిలా చూసుకునే అత్తమామలు, స్నేహితురాల్లా చూసుకునే ఆడబిడ్డలు ఉన్నారు.

అయితే, మూడుతరాల నుంచి ఆ ఇంట్లో మగపిల్లలు లేరు. కేవలం కల్యాణ్ ఒక్కడే ఆ ఇంటి రాకుమారుడు. కానీ, కోడలు ఆ రెండేండ్లలో మూడుసార్లు గర్భవతయింది. ఆ మూడుసార్లు ఆడపిల్లని తెలిసి ఆ గర్భాల్ని పోగొట్టుకుంది.

అందుకే డాక్టర్ వరద వద్దకొచ్చింది. కానీ ఇప్పుడు కుంతల గర్భవతి కాదు. మళ్లీ గర్భం దాల్చినా ఆడపిల్ల కాకుండా ఉండటం కోసం ముందు జాగ్రత్తగా డాక్టర్ వరదని సంప్రదించడానికి వచ్చారు.

(సశేషం)

# SURYA FOUNDATION

B-3/330, Paschim Vihar, New Delhi - 110063, Tel. : 011-25251588, 25253681
Email : interview@suryafoundation.org | Website : www.suryafoundation.org

Surya Foundation is a well-known organization working for the development and training of the youth. Its main objective is to train bright, passionate and determined youth willing to shoulder responsibilities and work for the society.

On getting selected in the interview, initial training for six months will be given at Surya Foundation Campus. After that they will be On Job Training (OJT) for one year.

Candidates brought up in **Sangh & Samiti Sanskars**, physically fit, interested in social work will be called for interview in the following categories :-

| Post | Experience | Age Between | 6 months Initial Training + 1 year OJT | After Training CTC |
|---|---|---|---|---|
| CA | IPCC / MTER | 18-25 | 3 - 4 L Per Annum | As per Performance |
| | Fresher | 22-30 | 5 - 6 L Per Annum | - do - |
| | Experienced (upto 5 years) | 25-35 | 6 - 8 L Per Annum | - do - |
| | Experienced (above 5 years) | 25-35 | 9 - 12 L Per Annum | -do - |
| Engineers, Fresher & Experienced | B. Tech. (IIT) | 22-30 | 7.5 - 9 L Per Annum | - do - |
| | B. Tech. (NIT) | 22-30 | 4.5 - 6 L Per Annum | - do - |
| | B. Tech. (Other Institutes) | 22-30 | 3 - 3.6 L Per Annum | - do - |
| | M. Tech. (IIT) | 22-30 | 8.5 - 10 L Per Annum | - do - |
| | M. Tech. (NIT) | 22-30 | 5.5 - 7 L Per Annum | - do - |
| | M. Tech. (Other Institutes) | 22-30 | 3.6 - 4 L Per Annum | - do - |
| MBA | MBA (IIT + IIM) | 22-30 | 15 L + Per Annum | - do - |
| | MBA (IIM) | 22-30 | 12 - 15 L Per Annum | - do - |
| | MBA (Other Institutes) | 22-30 | 3 - 3.6 L Per Annum | - do - |
| Post Graduate & Graduate | MCA, B.Ed., M.Ed., MSW, M. Sc., M.Com., M.A. *(Freshers / Experience) Ph.D. ** | 18-25 | 2.4 - 3 L Per Annum | - do - |
| | Mass Communication (Media) - PG | 18-28 | 2.4 - 3 L Per Annum | - do - |
| | B.Com. with three years experience in accounts, purchase, store | 18-28 | 3 L Per Annum | - do - |
| | B.Sc. BCA, BBA, BA, B.Com (Pursuing / Passed) | 18-25 | 1.4 - 1.8 L Per Annum | - do - |
| | Diploma | | 1.8 L Per Annum | - do - |
| Law | LLM | 22-28 | 3 - 3.6 L Per Annum | - do - |
| | LLB | 22-28 | 2.4 - 3 L Per Annum | - do - |
| Other Posts | Yoga Teacher, Naturopathy Doctor, Karate Teacher, Music Teacher, Stenographer (Hindi & English), Script Writer (Hindi & English), Data Operator & Clerk | | Salary will be given according to qualification. | - do - |
| GMT | Graduate Management Trainee | | Details given below @ | |

@ **Qualifications.** Boys who have passed class 10th / 11th / 12th in 2024 may apply. Should have secured minimum 60% aggregate marks with 75% marks in Maths in the previous class. **Age.** Below 18 years. Selected candidates will be imparted 6 months initial training at Surya Foundation Training Campus Jhinjholi prior to the On Job Training (OJT) or Practical Campus Training (PCT). Facilities for doing graduation and MBA or MCA will be provided during OJT / PCT. Free accommodation, food and stipend of Rs. 5,000/- p.m. will be provided during the period of 6 months initial training. During the OJT / PCT, besides free accommodation and facilities for education, stipend of Rs. 8,000/- p.m. in class 11th, Rs. 10,000/- in class 12th, Rs. 12,000/- in 1st year graduation, Rs. 15,000/- in 2nd year graduation, Rs. 18,000/- in 3rd year graduation, Rs. 22,000/- during MBA / MCA 1st year and 27,000/- in MBA / MCA 2nd year will be given. Salary Rs. 40,000/- p.m. (CTC) will be given on completion of MCA / MCA.

- ***More deserving candidates may get higher salary as specified above.***
- ****Salary for Ph.D. Candidates will be decide during the interview.***

In your detailed application please mention if you have attended any camp such as NCC / NSS / Sangh Shiksha Varg / Prathamik Shiksha Varg / Sheet Shivir / PDC etc. Specify the details if the candidate has association with Seva Bharti / Vidya Bharti / Vanvasi Kalyan Ashram / Sangh. If there is anyone familiar in the Surya family, then mention their name and department. Enclose the photocopy of the mark sheet along with the application. **Please send your CV / application along with detailed resume to the following address or by email.**

**B-3/330, Paschim Vihar, New Delhi-110063 | Email : interview@suryafoundation.org** आवेदन की अंतिम तिथि : 31 मई 2024

కాకినాడ జిల్లాలో అయితే విద్యార్థులు, యువత జగన్ ఎదుటే ఇతర పార్టీల నాయకులకు జేజేలు పలకడం వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడం తెలిసిందే. ప్రజల డబ్బును వారి ఖాతాల్లోనే జమ చేసి తాను చేస్తున్నది అదే పెద్ద సాయం అని గొప్పగా భావించే జగన్‌కు, జనం నిజం తెలుసుకున్నారని బోధపడుతోంది. ప్రజల్లో ఉన్న ఎంత వ్యతిరేకత ఉందో.. బస్సు యాత్రలో చవి చూశారు. ఆయన తన ట్రేడ్ మార్క్ నిర్వికారమైన నవ్వు మాటున అసహనం నింపుకొని, వ్యతిరేక నినాదాలు చేసిన వారిపై కక్ష సాధించుకుంటూ వస్తున్నారు. జగన్‌ను అభిమానించే వారు తగ్గి, ద్వేషించే వారు భారీగా పెరిగారు. మామూలుగా రాజకీయ నాయకుడిపై వ్యతిరేకత ఉండవచ్చేమో కానీ.. అది ద్వేషం స్థాయికి పెంచుకోవడంలో జగన్ రంగాన్ని మార్చివేసే పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేయడం, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడం, అమరావతిని నాశనం చేసేందుకు ప్రయత్నించడం, ఉద్యోగాల కల్పనలో వైఫల్యం, నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచలేకపోవడం, పలుమార్లు కరెంటు ఛార్జీలు పెంచడం, మద్యం అమ్మకాలతో దోపిడీ, ప్రకృతి వనరుల లూటీ, ప్రభుత్వం చేసే అన్ని కార్యక్రమాల్లోను అవినీతి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

రాయలసీమలో వైఎస్ వివేకా హత్య కేసు ప్రభావం చూపించే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర పొగిడించుకునేవారు. తమకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా రాజులు ఆగ్రహించేవారు. వారిని శిక్షకు గురిచేసేవారు. ఇదంతా మధ్యయుగం నాటి పరిస్థితి. ఇప్పుడు ప్రజాస్వామ్యం వచ్చినా అధికారాన్ని వైసీపీ రాజరికంగా మార్చివేసింది. ప్రభుత్వ ఖజానాను ఇష్టం వచ్చినట్లు వాడుకుందంటున్నారు. ఈ అయిదేళ్లలో ముఖ్యమంత్రిని కలసిన ఎమ్మెల్యేలను వేళ్లమీద లెక్కబెట్టవచ్చు. తమ సమస్యలను చెప్పుకుని పరిష్కరించుకుందామని భావించిన ఎమ్మెల్యేలకు నిరాశే మిగిలింది. సమస్యలు పరిష్కరించలేక నియోజకవర్గంలో తిరగలేక వారంతా మొహం

# అప్రకటిత రాజరికంతో

**ఎన్నికల సమీపించడంతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర చేపట్టారు. తను ఇచ్చిన వాగ్దానాలు, నెరవేర్చినవి ప్రజలకు చెప్పి మరల ఓట్లు వేయాలని అడుగుతున్నారు. కాని ఆయన నవరత్నాల గురించి తప్ప ఇతర హామీల గురించి ప్రస్తావించడం లేదు. 2019 ఎన్నికల ముందు తన పాదయాత్రలోను, ముఖ్యమంత్రిగా పలు జిల్లాల్లో పర్యటన సందర్భంగా ఎన్నో హామీలిచ్చారు. సాగునీటి ప్రాజెక్టుల నుంచి పారిశ్రామిక అభివృద్ధి వరకు, వీధి లైట్ల నుంచి మంచినీటి సమస్య వరకు, విత్తన సరఫరా నుంచి పంట కొనుగోలు వరకు ఒకటేమిటి లెక్కిస్తే వేల కొద్దీ హామీలిచ్చారు. కాని వేటిని ఆయన పరిష్కరించలేదు. సమస్యల పరిష్కారం మాట అటుంచి ప్రజల ఆకాంక్షలు ఆయన పట్టించుకోలేదు. పాలన అంటే నవరత్నాలే అన్నట్లు ప్రవర్తించారు. అందుకే ఆయనకు పర్యటనలో ప్రజల జేజేలు కాక చీత్కారాలు, ఈసడింపులు, తిట్లు ఎదురవుతున్నాయి. ప్రజలు ఆయనను చూసేందుకు కూడా రాలేదు. బస్సు యాత్రలో రోడ్‌షోలకు కూడా డబ్బులు, మద్యం సీసాలు ఇస్తేగాని ఆ కాస్త జనమూ రావడం లేదు. ప్రజలు ఆయనకు కనీసం గౌరవం కూడా ఇవ్వడం లేదు. విద్యార్థులు, యువత పరువు తీసేందుకు వెనుకాడటం లేదు.**



మోహన్ రెడ్డి తన రాజకీయం చేశారు. అందుకే విజయవాడలో రాయి విసిరిన సంఘటన పట్ల ప్రజల నుంచి సానుభూతి రాలేదు సరికదా వెటకారంగా మారింది. సానుభూతి కోసం కోడికత్తి కేసులా దీనిని కూడా జగనే కావాలని జరిపించుకున్నట్లు అందరూ నమ్ముతున్నారు.

**ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత**

వైసీపీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొం టోంది. ఈ ప్రభుత్వం తమ ఆకాంక్షలు ఏమాత్రం నెరవేర్చలేదని, పైగా తమకు వ్యతిరేకంగా పనిచేసిందని ప్రజలంటున్నారు. అయిదేళ్లలో ఒక్క అభివృద్ధి పనిచేపట్టలేదని, సంక్షేమం పేరుతో డబ్బులు పంపిణీ చేసి ఓట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నించారని ఓటర్ల అభిప్రాయం. పూర్వం నిరంకుశ రాజుల తరహాలోనే ప్రస్తుత జగన్ పాలన ఉందన్నది అంతటా వినిపిస్తున్న ప్రచారం. అభివృద్ధి జరగకపోవడం, సాగునీటి ప్రాజెక్టుల జోలికి పోకపోవడం, రాష్ట్ర సాగునీటి అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారన్న ఆగ్రహం అక్కడి ప్రజల్లో వైసీపీని ఎన్నికల్లో దెబ్బతీసే అంశాలే.

**రాజరిక ధోరణిలో జగన్ పాలన**

వైసీపీ పాలన రాజరిక విధానాలను తలపిస్తూ ఉంది. రాజులు తాము దైవాంశ సంభూ తులమని నమ్మేవారు. వందిమాగధులు వారి చుట్టూ చేరి రాజును ఎల్లప్పుడూ స్తుతిస్తూ ఉంటారు. రాజు మెప్పు పొందిన వారికి కానుకలు లభించేవి. రాజరికం ప్రజాస్వామ్యానికి పూర్తి వ్యతిరేకం. రాజుకు రాజ్యంలోని ప్రకృతి వనరులపై సర్వహక్కులుండేవి. తమకు నచ్చినవారినిగాని లేదా వంశపారం పర్యంగాని వచ్చేవారిని మంత్రులు, సలహాదారులు, ముఖ్య అధికారులుగా నియమించుకునేవారు. రాజ్యం ఖజానా తమ సొంత ఖజానాగా వాడుకునేవారు. పన్నులు ఇష్టం వచ్చినట్లు విధించేవారు. ప్రజలకు ఆదాయ వనరులు లేకుండా చేసేవారు. వర్షాధార పంటలను నమ్ముకున్న ప్రజలకు ఎప్పుడూ ఆర్థిక ఇబ్బందులే. వారికి కొంత దానం చేస్తూ తమను చాటేసుకు తిరిగారు. మంత్రులకు స్వతంత్రత లేదు. విపక్షాలను తిట్టడమే మంత్రి పదవులకు అర్హతగా నిర్ణయించారు. వారు ప్రతిపక్షాలను తిట్టడంలో చూపించిన ఉత్సాహం, సమస్యల పరిష్కరించడంలో చూపిస్తే కొంతైనా ప్రజల కష్టాలు తీరేవి.

**అధికార దుర్వినియోగం**

వైసీపీ ప్రభుత్వంలో రెవిన్యూ, పోలీసు ఇతర అధికార యంత్రాంగం మొత్తం ముఖ్యమంత్రి, ఆయన అనుయాయులకు దాసులుగా మారిపోయిందని వైసీపీ చెప్పిందే చేస్తున్నారని విమర్శ ఉంది. భారత రాజ్యాంగం ప్రకారమే చట్టాలు అమలవుతాయి. దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కూడా రాజ్యాంగం ప్రకారం తయారుచేసిన చట్టాలను మీరకుండా, వాటికి అనుగుణంగానే పాలించాలి. కాని రాష్ట్రంలో ఇవేమీ అయిదు సంవత్సరాలుగా కానరావడం లేదు. ప్రభుత్వం చట్ట విరుద్ధమైన జీవోలు జారీచేస్తూ పలుమార్లు ఉన్నత న్యాయస్థానం చేత చీవాట్లు పెట్టించుకుంది. ఈ

టిఎన్. భూషణ్

# ప్రజావస్థలు

ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసిన పలువురు ఉన్నతాధికారులు కోర్టు మెట్లెక్కి బోనులో నిలబడి జైలు శిక్షలు కూడా అనుభవించారు. ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికల సందర్భంగా ప్రభుత్వానికి సహకరించి, విపక్షాలపై అక్రమ కేసులు పెట్టి వేధించడం, వైసీపీ నాయకుల ఒత్తిడితో ఓటరు దొంగ ఐడీల తయారీకి సహకరించడం అవి నిరూపితమై పలువురు అధికారులు ఎన్నికల కమిషన్‌చే చర్యలకు గురికావడం తెలిసిందే. ఇవి కాక ఎన్నో అంశాల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ అధికారులు రాజ్యాంగానికి తూట్లు



పొడిచారు.

ఈ అయిదేళ్ల పాలనలో ప్రభుత్వం చేసిన ప్రకృతి దోపిడీకి ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాలుగా సహకరించినట్లు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తూ మండిపడుతున్నారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం, దౌర్జన్యం, వేధింపులు, దాడులకు గురైన బాధితులు ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో ఇప్పుడు బహిరంగంగా బయటకు వచ్చి ప్రభుత్వంపై తీవ్రంగా ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం సీఐడీని జేబు సంస్థగా వాడుకుంది. ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులపై అవినీతి ఆరోపణలతో కేసులు పెట్టడం, వాటిని నిర్ధారించే సరైన సాక్షాధారాలు కోర్టు ముందు ఉంచకపోవడం తెలిసిన విషయమే.

**వనరుల దోపిడి**

వైసీపీ ప్రభుత్వం ప్రకృతి వనరులను తీవ్రంగా దోపిడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇసుకను, మట్టిని, మైన్స్‌ను ఇష్టం వచ్చిన వారికి కట్టబెట్టి దోపిడిని ప్రోత్సహించారు. వాగులు, వంకలు, నదులు, కాల్వలలో రాత్రి, పగలనే తేడా లేకుండా ఇసుకను ఇష్టం వచ్చిన రీతిలో పార్టీ నాయకులు తవ్వేసి అమ్మేసుకున్నారు. ఇసుక నూతన విధానం పేరుతో ఆరు నెలల పాటు ఇసుక సరఫరాను నిలిపివేయడం, తర్వాత సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌లోనే ఇసుక లభ్యం కావడంతో నిర్మాణరంగం పూర్తిగా కుదేలైపోయింది. ఈ రంగంపై ఆధారపడ్డ 20 లక్షల మంది కార్మికులు వీధిన పడ్డారు.

ఇసుక దోపిడీతో విచ్చలవిడిగా సంపాదించిన వారే ఈ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దిగుతున్నారు. ఇక ప్రభుత్వం చెప్పినట్లు చేసిన పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉద్యోగానికి రాజీనామాలుచేసి పోటీకి దిగడం చూస్తుంటే ఎంత విచ్చలవిడిగా అధికార దుర్వినియోగం జరిగిందో తెలుస్తుంది.

**మద్యంతో సొంత ఆదాయం**

సంక్షేమ పథకాల అమలులో మద్యం నుంచి వచ్చే ఆదాయమే రాష్ట్ర ప్రభుత్వాలకు కీలకంగా మారింది. అయిదేళ్లుగా దానిని సొంత ఆదాయంగా మార్చుకున్న ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అంటున్నారు. గతంలో మద్యం వ్యాపారం ప్రైవేటు వ్యక్తులు చేసేవారు. ప్రభుత్వానికి పన్నులు కట్టేవారు. తాము అధికారంలోకి వస్తే మద్యం సరఫరాను క్రమంగా తగ్గిస్తూ అయిదేళ్లలో మొత్తం నిలిపివేసి మద్యం నిషేధించి 2024 ఎన్నికలకు వెళ్తామని వైసీపీ అధినేత 2019 ఎన్నికలకు ముందు మహిళలకు హామీ ఇచ్చారు. కాని హామీని చెత్తబుట్టలో వేశారు. వైసీపీ నాయకులు తయారు చేసిన నాణ్యతలేని మద్యాన్ని రెట్టింపు ధరలకు అమ్ముతూ పేదల ఆరోగ్యం దెబ్బతీస్తున్నారనే ఆరోపణలతో తీవ్రంగా చర్చ జరుగుతోంది. చిన్న బడ్డీకొట్టులో సైతం డిజిటల్ పేమెంట్లు జరుగుతుంటే రోజూ కోట్ల చొప్పున వ్యాపారం జరిగే కీలకమైన మద్యం వ్యాపారంలో మాత్రం నగదు వసూలు చేస్తున్నారు.

**రైతాంగానికి వేధింపు**

వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని తీవ్రంగా వేధించింది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు వరదలు, తుపాన్లు, పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం, తీసుకున్న ధాన్యానికి సకాలంలో డబ్బు చెల్లించకపోవడం, నష్టానికి ధాన్యం అమ్ముకోవడం ఇలా తాము తీవ్రంగా దెబ్బతినడానికి కారణం ఈ ప్రభుత్వ విధానాలే అని రైతాంగం ఊసురుమంటోంది. కనీసం ఒక్క సాగు ప్రాజెక్టును అయినా పూర్తిచేయాలన్న సంకల్పం ఈ ప్రభుత్వానికి లేకపోడవే కరవుకు కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక నిరుద్యోగుల సంగతి సరేసరి. ఇంటికి ఒకరిద్దరు చదువుకున్న నిరుద్యోగులున్నారు. డీఎస్సి భర్తీ చేయకపోవడం, తీవ్ర విమర్శల తర్వాత పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం, జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. కొత్త పరిశ్రమలు రాకపోవడం, ఉన్నవి వెళ్లిపోవడం, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఏపీకి వచ్చేందుకు విముఖత చూపడం వంటివి ఈ ప్రభుత్వంపట్ల యువత, వారి తల్లిదండ్రులకు తీవ్ర విముఖతను కలిగించాయి. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిపివేయడంతో ఫీజులు చెల్లించలేని వేలాది మంది విద్యార్థులు సర్టిఫికెట్లను కళాశాలల్లోనే వదిలేశారు. అన్నివర్గాలు ప్రభుత్వ బాధితులుగానే ఉన్నారు. వీరంతా ఇప్పుడు ఈ రాజరిక వ్యవస్థను కూల్చేయాలని నిర్ణయించుకున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్





# నృత్యభారతికి

ఆమె అందాల రాణి. ఆనంద మరంద బిందులహరీ సమన్విత రాగవేణి. మధుర మంజుల వీణాపాణి. సౌభాగ్యవాణి. జీవన కల్యాణి.

'వైజయంతి' కర్త అభిభాషణ ఇది. ఈ వర్ణనలన్నీ లలిత కళాగ్రణి అయిన నృత్యానికి పరిపూర్తిగా వర్తిస్తాయి. నృత్యానికి – ఆ కళాకారులకు ఉన్న అనుదినానుబంధ విశేషమే ఇదంతా.

నర్తన అనే పేరు వింటేనే మది పులకిస్తుంది. సరికొత్త కథ వినిపిస్తుంది.

మనోభావన రవళించి, భంగిమగా రూపాంతరం చెంది వర్ధిల్లుతుంది. ఏప్రిల్ 29న అంతర్జాతీయ నృత్య దినోత్సవం. ఈరోజే ఎందుకూ అంటే నాట్యానికి ఆధునికతను సరిజోడీగా నిలిపిన కళాప్రముఖుని పుట్టిననాడు కాబట్టి. ఫ్రెంచి వ్యక్తే అయినా, తన సృజన తాలూకు పరిమళాల ప్రపంచమంతటా పరివ్యాప్తమయ్యాయి.

ప్రాచీనం, అర్వాచీనం, నాడు – నేడు, అప్పుడు – ఇప్పుడు.

మనం భావనం చేస్తోంది సంప్రదాయ కళానైపుణ్యం గురించి.

ఆ చతుర్ముఖ పవిత్రాదేశ బలము / శ్రీ సరస్వతి కృపాశీర్వాద ఫలము
దేవర్షి మహితోపదేశ రూపకము / రచియించె వాల్మీకి రామాయణమ్ము

అన్నపుడు ఆ ప్రదర్శిత ప్రకాశమే వీక్షకులమైన మనల్ని మరింత వికసింప చేస్తుంది. అమందానంద కందళిత హృదయారవిందుల్ని చేసి ఉన్నతిన నిలుపుతుంది!

ప్రత్యేకించి తెలుగు పర్వదినోత్సవాలు మూడు. సంక్రాంతి, విజయదశమి, దీపావళి.

ఒకరోజున– తెలుగుపూలు పూస్తాయి. ఆ పంటలు ఇల్లు చేరతాయి.

దసరానాడు నరుడి శంఖనాదాలు ఊరూవాడా ప్రతిధ్వనిస్తాయి.

దీపాల వరస వేళ– శోభావళులు సర్వత్రా వెల్లివిరుస్తాయి.

విశేషమైన తెలుగు సంవత్సరాది ఉగాది అయితే – పులకితమౌ వనసుందరి
నలినాయాత నయనదీప్త నాట్యేందిరయై సలిలత కలకంఠ వధూ
కలరవ సంస్ఫూర్తి ప్రణయగానము సలిపెన్

అన్నట్లు ఉంటుంది.

నా చిత్రం సుమనోజ్ఞం
నా నాట్యం మహనీయం
నా గానం మనోహరం
నా శిల్పం కమనీయం

అంటున్నట్లు గోచరిస్తుంది.

ఇదీ భారతీయత, ఇదే రమణీయత!



మంజు భార్గవి | శోభానాయుడు | యామినీ కృష్ణమూర్తి

అంతర్జాతీయ స్థాయిన పేరెన్నికగన్న కళ– భారతీయ నృత్యం. భరత నాట్యంలో ముఖకవళికలు, చేత సంజ్ఞలు, కాళ్ల కదలికలు. పలు హావభావాలు. విశేషించి దక్షిణాదిన మహిళలెందరినో నాట్య రాణుల్ని చేసిన ప్రక్రియ. కథారూపక ప్రదర్శక అంశం 'కథక్'. అనేకానేక విన్యాసాల సమాహారం. వనితలు, పురుషుల నర్తన ప్రావీణ్యతను చాటే రూపవిధానం.

గాత్ర సంగీత, సంప్రదాయతల కలగలుపు కథాకళి. వస్త్ర అలంకరణల, లీలా విలాసాల పవిత్ర క్రతువు మణిపురి. శాస్త్రీయత, ఆచార వ్యవహారాల మేళవింపు– కూచిపూడి. ప్రధానంగా పురాణగాథల వ్యక్తీకరణ నృత్యం ఒడిస్సీ నృత్యవైభవం.

గాన, అభినయాల సమరసత భరితం మోహిని ఘట్టం. సునిశిత, లయబద్ధ సహిత, సౌందర్య ప్రభావిత విభవ నర్తనం.

అక్షరక్రమంలోని ఆంధ్రప్రదేశ్ నుంచి దాదాపు అన్ని రాష్ట్రాలకీ విస్తృతి సాధించిన ప్రక్రియలివి. ఇవికొన్నే. నాట్యరంగాన ఉన్నవి మరెన్నో. రీతులపరంగా శాస్త్రీయ హోదాను అందుకున్నవి ఎనిమిదికి పైనే.

భరతుడిదే నాట్యశాస్త్రం. నృత్యభాగాలుగా, జానపదాలూ ఉన్నాయి. ప్రాథమికంగా రసపరంపరలు; శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, అద్భుతాలు. జానపద రూపాలైతే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల లోనూ కీర్తికిరీటాలు. తెలుగునాట భామాకలాపం, వీరనాట్యం, కోలాటం వంటివి విదితాలు.

**సరసోదాత్తము, భారతీయము, కళాసామ్రాజ్య, ముచ్చెర్గుణా**
**కర మౌచిత్యనిదాన మార్గము నలంకారా ధ్యమున్, దేవతా**
**పరిషాచ్చాక్షుష యజ్ఞ ముల్లసిత సప్తత్రింశ దదధ్యాయమౌ**
**పరమామ్నాయము 'నాట్యశాస్త్ర' మలరున్ ప్రత్యక్షర ధ్యేయమై!**

అని కదా ఆచార్య భరతుని వాక్కు. అందుకే ఆయనకు నమోవాకాలు అందిస్తూ ఉదయశ్రీ కర్త ఏమన్నారు?

**లీలా తాండవలోల ధూర్జటి జటాళిందోర్మిమాలాచల**
**ద్వాలేందూజ్జ్వల నాట్యశాస్త్రరచనా పారంగత ప్రజ్ఞ సర్వాలంకారిక మార్గదర్శకు నమందానంద మందాకినీ**
**శైలేంద్రున్; రసరాజ్య ధుర్యు భరతాచార్యున్ బ్రశంసించెదన్!**

శాస్త్రం, కళ, విద్య అన్నీ సమాజ హితం కోసమే. సత్య శివ సుందర ప్రపూరితమైతేనే కళ. ఆ కళాత్మకత భారతీయ నృత్య రీతుల్లో సదా సర్వదా ప్రతిఫలిస్తూనే ఉంటుంది, ఉంటోంది.

శాస్త్రీయ నృత్య ప్రక్రియల్లో అభివ్యక్తి ప్రస్ఫుటమవుతుంది. భాష, భావం, శైలి, స్వరం– వీటన్నింటా విలక్షణత ప్రతిఫలిస్తుంది. మన పురాతన ఇతిహాసాల కథలెన్ని లేవు? వాటన్నింటినీ ప్రదర్శిస్తుంది నాట్యరూపం, ఎంతైనా పంచమ వేదంగా ఖ్యాతి పొందిందిది. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేదాల నుంచి పాఠ్య, అభినయ, సంగీత, రసాదులు వెల్లివిరిశాయి మరి. ఉపాంగాలు నాలుగూ అంగిక, వాచిక, ఆహార్య, సాత్విక అంశాలు. ప్రతీ ప్రదర్శనా శాంతి, సుహృద్భావాలను పెంచి పోషించేదే.



# నిత్యహారతి

మనస్సు, శరీరం, భావాల నడుమ సహజసిద్ధ సమతుల్యత తాండవంతోనే సుసాధ్యం. భారతదేశం ఐక్యతా కూడలి. 'మనం' అనే తాత్వికతను విస్తృతపరచే రూపమే నాట్యం. అందుకే తరచుగా నృత్యోత్సవాల నిర్వహణ భారత్ పర్వ్ తోపాటు కోణార్క, మామల్లపురం, ఖజురహో వంటి ప్రక్రియలు. వీటిల్లో మమేకత్వం, సార్వజనీనత ఇమిడి ఉంటుంటాయి. ఇంతటి సాంస్కృతిక వైవిధ్యాన్ని చాటే సంస్థలూ సంఖ్యలో అనేకం. విశదీకరించాలే కానీ – ప్రతీ వ్యవస్థా అంకితభావం, నిబద్ధతల ఆలవాలం, నిరంతర సేవల ప్రతిరూపం.

*నీ సుప్రభాతాలు నిత్యకల్యాణాలు*
*నీ కాంతి వలయాలు ఆనంద నిలయాలు*
*స్నిగ్ధ సుందరహాస శ్రీ శ్రీనివాసా!*

అన్నపుడు 'జయ శ్రీనివాసం' ప్రత్విధనిస్తుంది. మూరారి రంజన! సురారి భంజన!

*మొరలాలించుమయా*
*ప్రపంచకారణ! విపన్నివారణ*
*పరిపాలించుమయా*
*అనడంతో 'మహాదేవశంభో' నినదిస్తుంది.*
*గంగాతరంగమై పొంగె నా హృదయమ్ము*
*అవధరింపుము ప్రభూ! అమృతాభిషేకమ్ము*
*అనగానే 'అందాల నటరాజ' రూపం సాక్షాత్కరిస్తుంది.*
*నల్లని మబ్బులు జల్లు కురిసెనే*
*చల్లని మలయానిలము దరిసెనే*
*తెల్లని వెన్నెల వెల్లివిరిసెనే*
*మల్లెల తావికి మనసు మురిసెనే!*

అంటున్నపుడు 'నందకిశోర'త మదినంతా ఆవరిస్తుంది.

కాలిఅందెలు, గజ్జెల రవళులు ఎవరినైనా పులకరింప చేస్తాయి. భరతనాట్యంతోపాటు కూచిపూడి కళాప్రవీణురాలు యామినీ కృష్ణమూర్తి. పది హేడేళ్ల వయసులోనే తొలి నృత్య ప్రదర్శన ఇచ్చినవారు. రెండు పదుల ప్రాయానికే అంతర్జాతీయ ఖ్యాతి అందుకున్న విదుషీమణి. నర్తన శిల్పాల ఆధారంగా, నృత్య సర్వస్వమంతటినీ దృశ్య శ్రవణ మాధ్యమానికి అందించిన పద్మభూషణురాలు. 'నృత్యమూర్తి' ధారావాహిక కోసం ఎంతగానో పరిశోధన సాగించిన, తన నర్తన ప్రస్థానం మీద ఆంగ్ల పుస్తకాన్ని వెలువరించిన క్రియారూపిణి. జీవితమంతటిని నర్తనకే కేటాయించిన నాట్య 'విద్యాభారతి' యామిని. తన భావవేగం, పదచాలనం, విన్యాస నైపుణ్యం సాటిలేనివి. తనదొక విలక్షణ కళా ఒరవడి. ఆమె అభిప్రాయంలో నృత్యం అత్యంత పవిత్రం. ఆ కళ దైవికమని, ప్రతిభ జతచేరితే అద్భుతాలే సాధ్యమవుతాయనీ, తనకు నృత్యం ఒక వరమని, నర్తించడమే తన ఏకైక వ్యసనమనీ అన్నారామె.

పన్నెండేళ్ల బాల్యంలోనే రంగ ప్రవేశం చేశారు శోభానాయుడు. నృత్యరూపకాలపరంగా దాదాపు అన్ని ప్రధాన పాత్రలనీ పరిపోషించారు. తానూ పద్మశ్రీ యుతురాలు. తనదైన రీతిని అకాడమీని స్థాపించిన, ఎందరెందరికో చక్కని శిక్షణ ఇచ్చిన అపురూప ప్రతిభాశాలి. 'నృత్యచూడామణి' బిరుదాన్ని సార్థకం చేసుకున్నారు. ధన్యజీవి.

మూడు నెలల క్రితం రమారమి 1500 మంది కళాకారులతో సాగిన కథక్ నృత్య ప్రదర్శన గిన్నీస్ రికార్డును సృష్టించింది. ఖజురాహోలో యాభైవ నృత్య ఉత్సవ విశేషం అది. వారంతా ఏకరూప దుస్తుల్లో ఆలయ ఆవరణలో నృత్యాభినయంతో అందరినీ మెప్పించారు. ఇది మనదైన సంస్కృతికి గర్వకారణం, భావితరాలవారికి ఆదర్శప్రాయం.

ఒకే వేదికమీద పదకొండువేలమంది నర్తించి రికార్డు సృష్టించడమన్నది సంవత్సరం క్రితం సుసాధ్యమైంది. అసోమ్‌లోని గువాహటి నగర మైదానం అక్కడి జానపద నృత్యప్రక్రియ 'బిహు'తో కళకళలాడింది. అందులో వివిధ సంప్రదాయ వాయిద్యాలతో సంగీత కళాకారులూ పాల్గొన్నారు.

హస్తముద్రలు, పాదపద్మాల ప్రదర్శిత ప్రక్రియ 'సత్రియా'. ఇదీ అసోం లోనిదే. హావభావాల సమ్మేళనం. ఏదైనా సుమనోహర అనుభూతిని ప్రసాదిస్తుంది. ప్రకృతిలో మమేకమయ్యేంత తాదాత్మ్యతకు మూలమవుతుంది.

నృత్య, సంగీత రంగాలు రెండింటా సమసామర్థ్యమున్నవారు పద్మా సుబ్రహ్మణ్యం. ఇదే సందర్భంలో భారత ప్రజాస్వామ్య వేదిక అయిన కేంద్ర శాసనసభ అంశాన్ని ప్రస్తావించి తీరాలి. సంప్రదాయాన్ని, ఆధునికతనీ మేళవిస్తూ సరికొత్త పార్లమెంటు భవనం రూపొందడం విదితమే. ప్రారంభోత్సవ సమయంలో ప్రధానం – 'సువర్ణ రాజదండం'. నాటి రాజులకాలం నుంచి నేడు ప్రజల వరకు అధికార మార్పిడికి సంకేతం. ఆంగ్లేయుల పాలనాకాలం నుంచీ పగ్గాలు అందుకున్న తరుణాన కనిపించిన రూపు. ఆ దండమే శాసనసభాపతి కుర్చీ పక్కన కొలువుతీరింది. ఇంతటి ప్రాధాన్య కల్పనకు సూత్రధారి పద్మా సుబ్రహ్మణ్యమే! ఆమె అభ్యర్థన పర్యవసానంగానే, దండానికి తిరిగి ఆదరణ లభించింది. సంస్కృతి, చరిత్రల గురించి మొదటి నుంచీ తనకు ఉన్న అనురక్తి ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసేలా చేసింది. మళ్లీ ప్రాచుర్యం కలిగించాలన్న వినతి. అటు తర్వాత కార్యరూపం ధరించిందన్న మాట.

జాతీయతావాదంతోపాటు స్వేచ్ఛా స్వాతంత్ర్య పిపాస అత్యవసరం. ఈ మేర సమైక్యతా దృష్టికీ మూలం నాట్యకళే! ప్రాంతీయం, దేశీయం, అంతర్జాతీయం – దేని విశిష్టత దానిదే.

సరస్వతీమాతకు సంగీత సాహిత్యాలతోపాటే నాట్యమూ ప్రేమ పూరిత సంతానం. రాగం, తాళం, పల్లవి. అలాగే పదం, నర్తనం.

గీతాలు, కృతులు, కీర్తనలు, ఇతరాలకు నాట్యాభినయం సముదాత్త వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**భాషావేషం ఏదయినా**
**భారతీయులం మనమంతా!**
**ఒకేమాట మనదంతా**
**ఒకే పాట మనదంతా**
**ఒకే బాట మనదంతా**
**ఒకే కోట మనదంతా!**

భారతమాతకు సమర్చనే నర్తన. కళకు, కళాకారునికీ ఉన్న అనుబంధం చందమామ, చకోరం వంటిది. మహాగిరి, మయూరం లాంటిది. మధుర మురళి, మనోగీతిని పోలినది. 'అందుకో నా పూజ' కర్త కరుణశ్రీ నివేదించినట్లు –

**ఆదిత్యుడవు నీవే, ఆది శక్తివి నీవె**
**ద్వాదశాత్ముడవీవె, వేదమూర్తివి నీవె**
**ఆదరింపుము స్వామి! ఆలసించెద వేమి?**
**నీదు సన్నిధి బాసి నిలువలేదీ ప్రాణి!**

ఆ స్వామి నటరాజు. ఆ ప్రాణి కళాకార. దైవీ సంబంధం. భారతీయాత్మ ప్రకారం – నర్తనమే జీవిత సర్వం, జీవన సర్వస్వం.

నృత్య దినోత్సవం దేశీయమైనా, అంతర్జాతీయమైనా నటరాజ మూర్తికి నృత్యాభివందనం. కళామతల్లి మెడలో దివ్యాభరణం.

నృత్యకళకు విజయోస్తు! కళాస్వరూపులకు శుభమస్తు. భారతీయతలో అంతా శ్రీకరం, ఘనతరం. ★



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

# మధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు



లెబనాన్‌కు చెందిన హిజ్‌బుల్లా ఉగ్రవాద సంస్థకు ఇరాన్ ఆయుధాలను అందిస్తుంటుంది. ముఖ్యంగా ఇజ్రాయెల్‌ను నిలువరించే ప్రయత్నం ఈ ఉగ్రసంస్థ చేస్తోంది. ఈ నేపథ్యంలో హిజ్‌బుల్లాకు ఆయుధాల సరఫరాలో ఖుద్స్ దళాల సీనియర్ కమాండర్ ఇరాన్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ రెజా జెహాదీ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ ఉగ్రసంస్థకు ఆయుధాల సరఫరా ఇష్టం లేని ఇజ్రాయెల్ దీన్ని అడ్డుకోవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్ని స్తుంటుంది. అంతేకాదు ఇరాన్ సైనికంగా బలోపేతం కావడం ఇజ్రాయెల్‌కు సమ్మతం కాదు. ఈ నేపథ్యంలో సిరియా రాజధాని డెమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంలో మహ్మద్ రెజా జెహాదీ నేతృత్వంలో సమావేశం జరుగుతున్నదన్న పక్కా సమాచారంతో ఏప్రిల్ 1వ తేదీన ఇజ్రాయెల్ వైమానిక దాడి జరిపింది. ఇందులో 13మంది మరణించారు. మృతులలో మహమ్మద్ రెజా జెహాదీ కూడా ఉన్నారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్ జరిపిన ప్రతీకార దాడికి తక్షణ కారణం ఇదీ!



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

### ఇరాన్ దాడి

తమ సీనియర్ కమాండర్ మరణానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఏప్రిల్ 13వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత ఇరాన్ దాడులకు దిగింది. ఈదాడుల్లో ఇరాన్ 300 డ్రోన్‌లు, క్షిపణులు ప్రయోగించింది. వీటిల్లో 170 డ్రోన్లు, 30 క్రూయిజ్ క్షిపణులు, 110 బాలిస్టిక్ మిస్సైల్స్ ఉన్నాయి. వీటిల్లో 99% డ్రోన్లు, క్షిపణులను తన గగన తలానికి రాకముందే ఇజ్రాయెల్ కూల్చేసింది. యు.ఎస్, యు.కె, ఫ్రాన్స్, జోర్డాన్ దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరించాయి. అయితే వీటిల్లో ఐదు బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్‌లో ప్రవేశించగా, నాలుగు నవాటిమ్ వైమానిక స్థావరంపై పడ్డాయి. ఈ స్థావరం దక్షిణ ఇజ్రాయెల్‌లోని నెగెవ్ ఎడారి ప్రాంతంలో ఉంది. ఇక్కడే అతిముఖ్య మైన ఎఫ్-35 వంటి ఆధునిక యుద్ధ విమానాలను ఇజ్రాయెల్ ఉంచుతుంది. ఇరాన్ ప్రధాన లక్ష్యం కూడా ఇదే. అయితే ఈ వైమానిక స్థావరం స్వల్పంగా దెబ్బ తిన్నట్టు ఇజ్రాయెల్ చెబుతోంది. విశేషమేమంటే ఇరాన్ దాడుల ప్రణాళికల గురించిన నిఘా సమాచారాన్ని ఎప్పటికప్పుడు సౌదీ అరేబియా ఇజ్రాయెల్‌కు అందజేసింది. దీని ఫలితంగానే ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థను క్రియాశీలకం చేసి, దాడిని తిప్పికొట్టగలిగింది.

### సమర్థించుకున్న ఇరాన్

''ఐక్యరాజ్య సమితిలోని బాధ్యతాయుత సభ్యురాలిగా, సమితి చార్టర్‌లోని 51 అధికరణకు అనుగుణంగా తమ దౌత్య కార్యాలయంపై జరిగిన దాడికి ప్రతీకారంగా మాత్రమే ఇజ్రాయెల్‌పై దాడిచేశాం" అని ఇరాన్ స్పష్టం చేసింది. తమ కాన్సులేట్‌పై జరిపిన దాడి దౌత్య సంబంధాలపై 1961 వియన్నా సదస్సు తీర్మానాన్ని అతిక్రమించడమేనని స్పష్టం చేసింది. ఈ ప్రతీకార దాడులను ఇంతటితో నిలిపేస్తున్నామని, ఇజ్రాయెల్ ప్రతిక్రియకు దిగకుండా అంతర్జాతీయ సమాజం కలుగజేసుకోవాలని కూడా ఇరాన్ కోరింది. దీనికి స్పందిస్తూ అమెరికా, బ్రిటన్, యూరప్ దేశాలు ఇజ్రాయెల్‌ను ప్రతీకార చర్యకు పాల్పడవద్దని హెచ్చరించినప్పటికీ ఖాతరు చేయకపోవడం గమనార్హం. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు ఏప్రిల్ 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో "మా దేశాన్ని రక్షించుకోవడానికి స్వతంత్ర నిర్ణయం తీసుకునే హక్కు మాకున్నది" అని స్పష్టం చేయడంతో పాశ్చాత్య దేశాల హెచ్చరికలను బేఖాతరు చేసినట్లయింది. ఇదే సమయంలో ముంబయిలోని ఇరాన్ తాత్కాలిక కౌన్సెల్ జనరల్ దావూద్ రెజాయ్ ఎకందరీ ఈ పరిణామాలపై చేసిన వ్యాఖ్యలు ఇరాన్ వైఖరిని మరోమారు స్పష్టం చేశాయి ఇరాక్‌తో యుద్ధం ముగిసిన తర్వాత పాలస్తీనా సమస్యకు తమదేశం ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కారాన్ని చూపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పాలస్తీనా అనేది ముస్లింలు, యూదులు, క్రైస్తవులు అందరూ నివసించే

**ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఆధిపత్యపోరు మధ్యాసియా ప్రాంతాన్ని నిత్యాగ్నిగుండంగా మార్చింది. ఆ ప్రాంతమే మరోసారి ప్రతీకార జ్వాలలతో ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. 1949లో ఇజ్రాయెల్‌ను సార్వభౌమ దేశంగా ఐక్యరాజ్యసమితి వేదికగా గుర్తించిన ఇరాన్, ఇప్పుడు ఆ దేశ ఉనికి తనకు సుతరామూ ఇష్టంలేదంటూ అడ్డం తిరగడమే వింత. ఈ నేపథ్యంలో రెండు దేశాలు ఒకరి ప్రాబల్యాన్ని మరొకరు అడ్డుకుంటూ మధ్యప్రాచ్యాన్ని మంటల్లోకి నెట్టాయి. ఇందుకోసం ఇరాన్ హిజ్‌బుల్లా; హమాస్, హౌతీ ఉగ్రవాదులను ఎగదోస్తున్నాయి. అమెరికా సాయంతో ఇజ్రాయెల్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని దేశ రక్షణకోసం, దాడుల కోసం వినియోగించుకుంటున్నది. ఇరాన్‌కు వ్యతిరేకంగా పనిచేసే పీపుల్స్ ముజాహిద్దీన్ ఆఫ్ ఇరాన్, జుండెల్లా మిలిటెంట్ సంస్థలకు మద్దతునిస్తోంది. సిరియా అంతర్యుద్ధంలో ఇరాన్ అక్కడి ప్రభుత్వానికి మద్దతునిస్తే, ఇజ్రాయెల్ విపక్షా లకు అండగా నిలిచింది. గత ఏడాది అక్టోబర్ 7న ఇరాన్ మద్దతున్న హమాస్ తీవ్రవాదులు జరిపిన అమానుష దాడి తర్వాత, ఇజ్రాయెల్ గాజా లోని ఈ ఉగ్రవాద సంస్థపై తీవ్రస్థాయిలో దాడులకు పాల్పడటంతో ఒక్కసారిగా మధ్య ప్రాచ్యం ఉద్రిక్త పరిస్థితులకు నెలవైంది.**

ప్రాంతం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ వర్గాలన్నీ ఓటింగ్‌లో పాల్గొని ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. ఇదే పాలస్తీనాకు తాము చూపిన ఉత్తమ ప్రజాస్వామ్య పరిష్కారమని చెబుతూ, ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా తాము గుర్తించబోమని స్పష్టం చేశారు.

**ఇజ్రాయెల్ ప్రతి దాడులు**

అంతర్జాతీయ సమాజం వారిస్తున్నా వినకుండా ఇరాన్ దాడికి ప్రతీకారం గా ఇజ్రాయెల్ ఏప్రిల్ 19 తెల్లవారుజామున ఇరాన్‌పై క్షిపణుల దాడి చేసింది. ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల సైనికస్థావరంపై ఐదు బాంబు పేలుళ్లు జరిగాయని, ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డట్టు సి.ఎన్.ఎన్. వార్తా సంస్థ తెలిపింది. దక్షిణ సిరియాలోని సిరియా సైనిక స్థావరాలు అస్-సువేదా, దారాలు కూడా ఈ దాడులకు గురయ్యాయని, ఆ దేశ మీడియా పేర్కొనగా, దారాలోని ఖద్రా, ఇజ్రా రాడార్ సైనిక స్థావరాలు ఈ దాడులకు గురయ్యాయని 'అస్ సువేదా-24' అనే స్థానిక వార్తాసంస్థ వెల్లడించింది. మధ్య ఇరాన్‌కు చెందిన అతిపెద్దదైన ఇస్ఫహాన్ నగరంపై కూడా ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేసింది. ఇక్కడ అతిపెద్ద వైమానిక స్థావరం, సైనిక మౌలిక వసతులు, అతిపెద్ద క్షిపణుల తయారీ కేంద్రం, అణుకేంద్రాలు ఉన్నందువల్లనే ఇజ్రాయెల్ దీన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈ పట్టణంలోని విమానాశ్రయం, సైనిక స్థావరానికి సమీపంలో పేలుళ్లు జరిగిన నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లోని తన వాయు రక్షణ వ్యవస్థలను ఇరాన్ క్రియాశీలం చేసింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్‌లోని అణు కేంద్రాలకు నష్టం వాటిల్లలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ చీఫ్ రాఫెల్ మారినో గోసీ స్పష్టం చేస్తూ, ఇరుపక్షాలు సంయమనం పాటించాలని కోరారు. ఇస్ఫహాన్ పట్టణంలోని సైనిక వైమానిక స్థావరం దాడులకు గురైనట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ఇరాన్ దాడికి ప్రతీకారమే ఈ దాడులని ఇజ్రాయెల్ పేర్కొంటున్నది. ఇరాన్ దాడుల తర్వాత ఇజ్రాయెల్ గాజాపై జరిపిన దాడిలో హమాస్ భద్రతాధికారి యూసఫ్ రఫీక్ అహ్మద్ షాబాత్ మరణించాడు. ఈయన హమాస్ అంతర్గత విచారణ శాఖకు అధిపతి. ప్రపంచంలోనే మెరుగైన రక్షణ వ్యవస్థల్లో ఒకటిగా పేరొందిన ఎస్-300 వ్యవస్థను ఇజ్రాయెల్ క్షిపణి దాడిలో ధ్వంసం చేసినట్టు న్యూయార్క్ టైమ్స్ తాజా కథనం పేర్కొంది. నంతాజ్ అణుకేంద్రానికి రక్షణగా ఉన్న ఈ వ్యవస్థను విమానం నుంచి ప్రయోగించిన రాడార్‌కు దొరకని క్షిపణిని ప్రయోగించి ధ్వంసం చేసిందని వివరించింది. ఈ దాడి ఏప్రిల్ 19వ తేదీ రాత్రి వేళల్లో జరిగింది. అదే విధంగా ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల పాపులర్ మొబిలైజేషన్ ఫోర్సెస్ (పీఎంఎఫ్) సైనిక స్థావరంపై ఏప్రిల్ 20న జరిగిన దాడిలో ఒకరు మృతిచెందగా ఎనిమిదిమంది గాయపడ్డారు. ఇరాన్ మద్దతున్న షియా మిలిటెంట్ సంస్థల్లో పీఎంఎఫ్ ఒకటి.

**ఇజ్రాయెల్ ఆధిపత్యం**

ప్రస్తుతం ఇరాన్‌తో జరుగుతున్న ఘర్షణలో ఇజ్రాయెల్ తన ఆధిపత్యాన్ని చాటడంతో, దాని సహచర దేశాల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. కాకపోతే అంతర్జాతీయంగా వస్తున్న వత్తిడుల నేపథ్యంలో రెండు పక్షాలు పూర్తిస్థాయి యుద్ధానికి దిగడంలేదు. అయితే ఇజ్రాయెల్‌పై, సైనికంగా ఆధిపత్యం సాధిం చేందుకు ఇరాన్ ప్రాక్సీలైన హిజ్‌బుల్లా తదితర ఉగ్రవాద గ్రూపులను పూర్తి స్థాయిలో రంగంలోకి దించలేదన్న సంగతిని నిపుణులు గుర్తు చేస్తున్నారు. ఇజ్రాయెల్ స్వీయరక్షణ సామర్థ్యాన్ని దెబ్బతీసే లేదా గణనీయంగా తగ్గించే సామర్థ్యం హిజ్‌బుల్లా సంస్థకు ఉంది. ఇదిలావుండగా అవసరమైన సమయంలో ఇజ్రాయెల్‌కు అరబ్, పశ్చిమదేశాల మద్దతు పుష్కలంగా లభిస్తుందన్న సత్యాన్ని కూడా ఈ యుద్ధం స్పష్టం చేసింది. ఒకవైపు ఇరాన్‌లో ఈ ప్రతీకార దాడులకు హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండగా మరోవైపు ఇజ్రాయెల్ స్వీయ రక్షణ సామర్థ్యం మరోసారి ప్రపంచానికి వెల్లడైంది.

**ఇరాన్‌కు మద్దతు ఎవరు?**

మధ్యప్రాచ్యంలో సిరియా, ఇరాన్‌కు అతిముఖ్య సహచర దేశం. దాదాపు దశాబ్దకాలం పాటు జరిగిన సిరియా అంతర్యుద్ధంలో ఇరాన్, రష్యాలు, బషర్ అల్ అసాద్ నేతృత్వంలోని ప్రభుత్వానికి తమ



మద్దతును కొనసాగించాయి. ఇరాన్‌కు మరో మిత్రదేశం రష్యా. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు అవసరమైన డ్రోన్‌లను ఇరాన్ సరఫరా చేసింది. ఇరాన్ మద్దతిస్తున్న ఉగ్రవాద సంస్థల్లో లెబనాన్‌లోని హిజ్‌బుల్లా అత్యంత శక్తిమంతమైంది. ఇరాక్‌లోని షియా మిలిటెంట్లకు, యెమెన్‌లో హౌతీ తీవ్రవాదులకు ఇరాన్ మద్దతుంది. యెమెన్‌లోని అత్యధిక భాగం ఈ ఉగ్రవాదుల ఆధీనంలోనే కొనసాగుతోంది. హమాస్‌తో సహా పాలస్తీనా ఉగ్రవాదులకు ఆయుధాలు, శిక్షణ ఇరాన్ కొనసాగిస్తోంది.

**అమెరికా శకుని పాత్ర**

ఇజ్రాయెల్ చర్యలను ఒకపక్క విమర్శిస్తూనే అమెరికా, ఇజ్రాయెల్ డోమ్ వ్యవస్థ, గగనతల రక్షణ చర్యలను బలోపేతం చేసేందుకు వీలుగా 13 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందించనుంది. ఈ మేరకు అమెరికా చట్టసభలు ఆమోదం తెలిపాయి. పాలస్తీనాకు స్వతంత్ర దేశ ప్రతిపత్తిని కలిగించే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితిలో ఏప్రిల్ 18న ప్రవేశపెట్టగా, అమెరికా తన వీటో అధికారంతో దాన్ని అడ్డుకుంది. దీంతో తీర్మానానికి అనుకూలంగా 12 దేశాలు ఓటు చేయగా కేవలం అమెరికా వ్యతిరేకించింది. దీనిపై ఐక్యరాజ్య సమితిలో యు.ఎస్. డిప్యూటీ శాశ్వత ప్రతినిధి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ తమ దేశం పాలస్తీనాకు వ్యతిరేకం కాదని, కేవలం రెండు పార్టీలు కూర్చొని పరస్పరం చర్చించడం ద్వారా మాత్రమే పాలస్తీనా ఏర్పాటు కావలన్నది తమ అభిమతమని సమర్థించుకున్నారు. ఇదిలావుండగా అమెరికా, బ్రిటన్ దేశాలు ఇరాన్‌పై మళ్లీ తీవ్రమైన ఆంక్షలు విధించడంతో, సమస్యకు పరిష్కారంమాట అట్లా వుంచి మరింత జటిలమయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు, ఇరాన్ రక్షణమంత్రిత్వశాఖకు చెందిన డ్రోన్ కార్యకలాపాల బాధ్యులపై ఈ ఆంక్షలను విధించాయి.

**రవాణానౌక ఉదంతం**

ఈ ఘర్షణల నేపథ్యంలో ఏప్రిల్ 13న ఇజ్రాయెల్‌కు చెందిన 'ఎంఎస్‌సి ఏరీస్' సరుకు రవాణా నౌకను ఇరాన్ స్వాధీనం చేసుకుంది. ఇందులో 17మంది భారతీయ క్రూ సభ్యులున్నారు. వెంటనే వీరి విడుదల కోసం భారత్ జరిపిన దౌత్యయత్నాలు ఫలించిన సూచనగా వీరిలో ఒకే ఒక మహిళా క్రూ సభ్యురాలు కేరళలోని త్రిస్సూర్‌కు చెందిన అన్ టెస్సా జోసెఫ్ సురక్షితంగా కొచ్చిన్‌కు చేరుకున్నారు. ఇదిలావుండగా భారత్‌లోని ఇరాన్ రాయబారి ఇరాజ్ ఇలాహి, భారతీయ క్రూమెంబర్లను తాము నిర్బంధించలేదని, వారు తమ ఓడ కెప్టెన్ ఆధీనంలో ఉన్నారని, వారు స్వేచ్ఛగా వెళ్లిపోవచ్చుని స్పష్టం చేయడం గమనార్హం.




**చలికాచుకుంటున్న చైనా**

తైవాన్‌ను కబళించాలని చూస్తున్న చైనా, మధ్యప్రాచ్యం, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో తన పలుకుబడిని మరింత పెంచుకొని తద్వారా అమెరికాను కట్టడిచేయాలని చూస్తోంది. ఇరాన్‌తో తనకున్న గాఢమైన స్నేహాన్ని తైవాన్‌కు మద్దతుగా నిలుస్తున్న యు.ఎస్.ను చికాకు పరచడానికి ఉపయోగిస్తోంది. ఇరాన్ సైన్యాన్ని ఆధునీకరించడంతో పాటు ఆధునిక మిలిటరీ సాంకేతిక బదలాయింపుతో పాటు అణుసహకారాన్ని అందిస్తోంది. ఇరాన్ ఆర్థికంగా దౌత్యపరంగా తనపై ఆధారపడటం కూడా చైనాకు కలిసొచ్చింది. ఇదంతా ఎందుకు చేస్తున్నదంటే, మధ్యప్రాచ్యంలో యు.ఎస్. సహచరులైన ఇజ్రాయెల్, సౌదీ అరేబియా వంటి దేశాలను తన మద్దతుదారులైన హిజ్‌బుల్లా, హమాస్, హౌతీ ఉగ్రవాదుల ద్వారా నిరంతరం చికాకుపెట్టే సామర్థ్యం ఇరాన్‌కు ఉంది. ఆవిధంగా మధ్యప్రాచ్యంలో మంటలను ఎగదోసి, దక్షిణ చైనా సముద్రంలో మోహరించిన తన సైన్యాలను అమెరికా తగ్గించేలా చేయవచ్చు. అప్పుడు తైవాన్‌ను ఆక్రమించుకోవడం చైనాకు పెద్ద కష్టం కాబోదు. అందువల్లనే తాను తైవాన్‌పై వత్తిడి పెంచాలను కున్నప్పుడు, మధ్యప్రాచ్యంలోని యు.ఎస్. అనుకూల దేశాలపై ఉగ్రవాద సంస్థలు దాడులు చేసేలా ఇరాన్‌ను పురికొల్పుతోంది.

**ఒకప్పుడు మిత్రులే!**

ఇరాన్-ఇజ్రాయెల్ సంబంధాలను ముఖ్యంగా నాలుగు దశలుగా చూడ వచ్చు. అవి వరుసగా అనిశ్చితి దశ (1947-53), పహ్లవీ రాజవంశం పాలనలో స్నేహ సంబంధాల దశ (1953-79), ఇరాన్ విప్లవం కాలంలో క్షీణదశ (1979- 1990), 1991 ఇరాన్-ఇరాక్ యుద్ధం తర్వాత సంఘర్షణ దశ. 1947లో ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా విభజనపై నాటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేసిన 13 దేశాల్లో ఇరాన్ ఒకటి. రెండేళ్ల తర్వాత ఇజ్రాయెల్‌ను ఐక్యరాజ్య సమితిలో సభ్యురాలిగా చేసుకునే తీర్మానాన్ని కూడా ఇరాన్ వ్యతిరేకించింది. విశేషమేమంటే ఇజ్రాయెల్‌ను సార్వభౌమ దేశంగా మొదటగా గుర్తించిన రెండు ముస్లిం మెజారిటీ దేశాల్లో ఒకటి ఇరాన్. రెండవది టర్కీ. 1979లో ఇరాన్‌లో విప్లవం విజయవంతమైన తర్వాత నుంచి ఈరెండు దేశాల మధ్య క్రమంగా పచ్చగడ్డివేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. 1991లో సోవియెట్ యూనిన్ పతనం, గల్ఫ్ యుద్ధంలో ఇరాన్ ఆధిపత్యం సాధించిన నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ప్రాబల్యం ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలకు మారి పోయింది. 1990 ప్రాంతంలో అప్పటి ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ రాబిన్ ఇరాన్‌పై కఠినవైఖరి అవలంబించారు. తర్వాతికాలంలో ఇరాన్ అణు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఇజ్రాయెల్ అనుసరించిన 'బెగిన్ సిద్ధాంతం' (శత్రువు మరింత బలోపేతం కాకుండా ముందుగానే దాడి చేయడం) వంటి కారణాలు రెండు దేశాలను బద్ధశత్రువులుగా మార్చాయి. ఇరాన్ క్రమంగా ఇస్లామిస్ట్ గ్రూపులైన హిజ్‌బుల్లా, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్, హమాస్‌లకు మద్దతునివ్వడం మొదలు పెట్టింది. ఇరాన్‌కు వ్యతిరేకంగా పనిచేసే పీపుల్స్ ముజాహిద్దీన్ ఆఫ్ ఇరాన్, జుండెల్లా మిలి టెంట్ సంస్థలకు ఇజ్రాయెల్ మద్దతిస్తోంది. 1985 నుంచి రెండు దేశాల మధ్య ఆధిపత్యంకోసం ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వానికి మద్దతునిస్తే, ఇజ్రాయెల్ విపక్ష గ్రూపులకు అండగా నిలిచింది. మొత్తంమీద ఈ రెండుదేశాల మధ్య జరుగుతున్న ఆధిపత్యపోరు, మధ్యప్రాచ్యాన్ని రావణకాష్టంగా మారుస్తున్నాయి. ★

రాయల్ గేమ్ టెన్నిస్ పురుషుల సింగిల్స్‌లో భారత్ ఉనికిని చాటుతున్న ఏకైక ఆటగాడు సుమిత్ నగాల్ చరిత్ర సృష్టించాడు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి మరీ టెన్నిస్‌లో భారత పతాకాన్ని రెపరెపలాడిస్తున్నాడు....

# భారత టెన్నిస్ 'ఏకవీర'!



నగాల్

ప్రపంచ క్రీడ టెన్నిస్‌లో భారత ఘనతను చాటడానికి తరానికి ఒక్కో ఆటగాడు వెలుగులోకి వస్తూ తమవంతు పాత్ర పోషిస్తూ చరిత్రలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకొంటు న్నారు. ప్రస్తుత భారత టెన్నిస్‌కు పురుషుల సింగిల్స్‌లో కేవలం సుమిత్ నగాల్ ఒక్కడే చిరునామాగా మిగిలాడు.

**సంధియుగంలో ఆశాకిరణం....**

అంతర్జాతీయ టెన్నిస్‌లో అమెరికా, యూరోప్, లాటిన్ అమెరికా దేశాల ఆధిపత్యం ఎక్కువగా కనిపిస్తుంది. అయితే ఆసియాఖండ ప్రతిష్టను నిల బెడుతున్నది భారత్ మాత్రమే. గత కొద్ది సంవత్స రాలుగా చైనా, కొరియా, జపాన్ క్రీడాకారులు మెరుపులు మెరిపిస్తున్నా.. దశాబ్దాల తరబడి ఆసియా టెన్నిస్‌ను పరిపుష్టం చేసింది భారత్ మాత్రమే.

నాటి టెన్నిస్ దిగ్గజాలు రామనాథన్ కృష్ణన్, విజయ్ అమృత్‌రాజ్, రమేశ్ కృష్ణన్, ఆనంద్ అమృత్‌రాజ్, శశి మీనన్, లియాండర్ పేస్, మహేశ్ భూపతి, రోహన్ బొపన్న, సానియా మీర్జా లాంటి గొప్ప టెన్నిస్ స్టార్లను అందించిన ఘనత భారత్‌కు ఉంది. డేవిస్ కప్ ఫైనల్స్‌కు భారత్ రెండుసార్లు చేరింది. అయితే సోమ్‌దేవ్ వర్మన్ లాంటి సింగిల్స్ ప్రత్యేక ఆటగాడి రిటైర్మెంట్‌తో పురుషుల సింగిల్స్‌లో భారత్ పోటీ నామమాత్రంగా మారింది. రామ్ కుమార్, ప్రజ్ఞేష్, సాకేత్ మైనేని లాంటి ఆటగాళ్లు ఎందరు తెరమీదకు వచ్చినా తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించు కోలేకపోయారు. భారత టెన్నిస్ అంటే మహిళల డబుల్స్‌లో సానియా మీర్జా, పురుషుల డబుల్స్‌లో రోహన్ బొపన్న మాత్రమే అనుకొనే పరిస్థితి వచ్చిపడింది. ఇలాంటి సంధి యుగంలో ఏర్పడిన శూన్యాన్ని భర్తీ చేయటానికి వచ్చిన మొనగాడే నగాల్.

**ఒకే ఒక్కడు ....**

గతంలో సాధించిన విజయాలు చూస్తూ భారత్ సరిపెట్టుకొనే సమయంలో పురుషుల సింగిల్స్‌లో నగాల్ నిలకడగా రాణిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగలిగాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించడం ద్వారా సింగిల్స్ తొలిరౌండ్ విజయంతో అందరి దృష్టి ఆకట్టుకొన్న సుమిత్..ఏటీపీ తాజా ర్యాంకింగ్స్ ప్రకారం 80వ స్థానంలో నిలిచి చరిత్ర సృష్టించాడు.

ఏటీపీ టూర్ ర్యాంకింగ్స్‌లో ఓ భారత ఆటగాడు పురుషుల సింగిల్స్ మొదటి వందమందిలో, అదీ 80వ ర్యాంక్‌లో నిలవడాన్ని గొప్ప ఘనత.

**2024 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో...**

2024 గ్రాండ్ స్లామ్ సీజన్ తొలిటోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో భారత ఆటగాడు సుమిత్ నగాల్ సంచలనం సృష్టించాడు. తొలిరౌండ్లో మూడుసెట్ల పోరులో కజకిస్థాన్ కు చెందిన27వ సీడెడ్ ప్లేయర్ అలెగ్జాండర్ బుబ్లిక్ పై సంచలన విజయం సాధించాడు. 1989 తరువాత ఓ సీడెడ్ ఆటగాడిని ఓడించిన తొలి భారతీయుడిగా రికార్డుల్లో చేరాడు. ప్రధాన డ్రా తొలిరౌండ్లోనూ అదేజోరు కొనసాగించాడు.

**అప్పుడు రమేశ్ కృష్ణన్.. ఇప్పుడు సుమిత్ నగాల్.**

35 సంవత్సరాల బుబ్లిక్‌తో హోరాహోరీగా సాగిన మూడుసెట్ల పోరులో 26 ఏళ్ళ సుమిత్ నగాల్ వరుస సెట్ల విజయం సాధించాడు. 1989 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో నాటి టాప్ సీడ్ ప్లేయర్ మాట్స్ విలాండర్‌ను భారత ఆటగాడు రమేశ్ కృష్ణన్ కంగుతినిపిస్తే..ప్రస్తుత 2024 టోర్నీలో సుమిత్ నగాల్ అదేస్థాయి విజయం సాధించాడు.

**తొలిరౌండ్ గెలుపుతో భారీ ప్రైజ్ మనీ...**

ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలిరౌండ్ గెలుపుతో సుమిత్ నగాల్ లక్షా 80వేల ఆస్ట్రేలియన్ డాలర్లు (95000 పౌండ్లు) ప్రైజ్‌మనీ ఖాయం చేసుకొన్నాడు. గతంలో 2021 ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించిన నగాల్ తొలిరౌండ్ పోరులో లిథు వేనియాకు చెందిన రికార్డస్ బెరెంకిస్ చేతిలో 2-6, 5-7, 3-6తో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

2019 అమెరికన్ ఓపెన్, 2021, 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీల మెయిన్ డ్రాలో పాల్గొన్న ఏకైక భారత సింగిల్స్ ప్లేయర్ సుమిత్ నగాల్ మాత్రమే.

**మోంటేకార్లో మాస్టర్స్‌లో మెరుపులు...**

2024 ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలిరౌండ్ విజయంతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకొన్న నగాల్.. ఫ్రెంచ్ ఓపెన్‌కు సన్నాహకంగా జరుగుతున్న మోంటేకార్లో మాస్టర్స్1000 టోర్నీలో చెలరేగి పోయాడు. క్వాలిఫైయింగ్ రౌండ్లలో తనకంటే మెరుగైన ర్యాంకుల్లో నిలిచిన ముగ్గురు ఆటగాళ్లను నగాల్ చిత్తు చేయడం అరుదైన ఘనత.

ఇందు కోసం జరిగిన క్వాలిఫైయింగ్ రౌండ్లలో ఇటలీ ఆటగాడు ఫ్లావియో కోబొల్లీ, అర్జెంటీనా ఆటగాడు ఫాకుండో డియాజ్ అకోస్టాను చిత్తు చేసిన తీరు అందరినీ ఆకట్టుకొంది. 8వ సీడ్ ఫ్లావియో కోబొల్లీ, 3వ సీడ్ ఫాకుండో డియాజ్‌లతో పాటు.. మెయిన్ డ్రా తొలిరౌండ్ పోరులో ఇటాలియన్ ఆటగాడు మాటియో ఆర్నాల్డీని 5-7, 6-2, 6-4తో అధిగమించాడు. భారత టెన్నిస్ ఆల్ టైమ్ గ్రేట్ స్టార్లు విజయ్ అమృత్‌రాజ్, రమేశ్ కృష్ణన్ తరువాత మోంటేకార్లో మాస్టర్స్‌లో పాల్గొన్న భారత తొలి ఆటగాడి ఘనతను సుమిత్ దక్కించుకో గలిగాడు. 1990 నుంచి నిర్వహిస్తున్న ఈ క్లే కోర్టు టోర్నీ తొలిరౌండ్ విజయం సాధించిన భారత తొలి క్రీడాకారుడిగా కూడా రికార్డుల్లో చేరాడు.

**13 ర్యాంకులు మెరుగైన నగాల్...**

మోంటేకార్లో మాస్టర్స్ ప్రారంభానికి ముందు వరకూ 93వ ర్యాంకులో కొనసాగుతూ వచ్చిన నగాల్ తొలిరౌండ్ విజయం ద్వారా 13స్థానాల మేర తన ర్యాంకును మెరుగు పరచుకోగలిగాడు. రెండో రౌండ్‌లో 7వ సీడ్ హోల్గర్ రునే చేతిలో ఓటమితో నగాల్ పోరుకు తెరపడింది. ఏటీపీ టూర్ ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యుత్తమ ర్యాంకుల్లో నిలిచిన విజయ్ అమృత్ రాజ్ వంటి టాప్ ప్లేయర్ల సరసన నగాల్ నిలిచాడు. భారత్‌కు చెందిన 7వ అత్యుత్తమ ర్యాంకర్‌గా రికార్డుల్లో చేరాడు. స్వయంకృషితో దూసు కొచ్చిన నగాల్ నిలకడగా రాణిస్తే నేటితరం క్రీడా కారులకు మార్గదర్శకుడిగా మిగిలిపోతాడు. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# మజ్లిస్‌కు సవాలు

పాతబస్తీలో వివక్ష, అరాచకాలు యథేచ్ఛగా సాగుతున్నా మజ్లిస్ ప్రస్థానం అడ్డూ ఆపూ లేకుండా సాగడానికి కారణం కేవలం గూండాయిజం, మతోన్మాదం. ఒక వర్గానికి పొగ పెట్టడం కూడా. నలభయ్ ఏళ్లుగా మరొక గొంతు వినపడకుండా సాగుతున్న ఈ ఆధిపత్యానికి మొదట మజ్లిస్ బచావో తెహ్రీక్ పేరుతో ఒక ఎదురుదెబ్బ తగిలింది. కానీ ఆనాడు అవకాశాలు అంతగా కలసి రాలేదు. సెక్యులరిస్టులు మజ్లిస్‌కే కొమ్ము కాశాయి. కానీ 2024 ఎన్నికల వేళ కొంపెల్ల మాధవీలత పేరుతో మొదటిసారి 'రజాకార్ వారసులకు' గట్టి ప్రతిఘటన వచ్చిందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి అనూహ్యంగా మాధవీలత పేరును ప్రకటించి బీజేపీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. ఆమె ఎంపిక సరైనదేనని అక్కడ పార్టీకి వస్తున్న ఆదరణ రుజువు చేసింది. మాధవీలత అరంగేట్రం కంటే ముందు మజ్లిస్ మూలాల గురించి తెలుసుకోవాలి. అప్పుడే అక్కడ సెక్యులరిజం భంగపడిన క్రమం, కాంగ్రెస్ కోట కాస్తా ముస్లిం కోటగా మారిన వైనం, మెజారిటీ ప్రజల వలస ఎలా జరిగిందో అర్థమవుతాయి.




## రాచపుండు నుంచి జననం

మజ్లిస్‌ది ఘనమైన చరిత్ర కాదు. స్వతంత్ర భారతదేశాన్ని కబళించడానికి చూసిన సంస్థానాల రాచపుండు నుంచి పుట్టినదే మజ్లిస్. దీని రక్తపుటడుగులు నిజాం పాలనా కాలం నుంచి కనిపిస్తాయి. 1927లో నవాబ్ మహమూద్ నవాజ్ ఖాన్ ఖిలేదార్ చేత ఉల్మా–ఎ–మషైకీన్ సమక్షంలో మజ్లిస్–ఇ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అనే పార్టీ ఏర్పడింది. ఆదిలో ఇది సాంస్కృతిక, మతపరమైన సంస్థ. అనతికాలంలోనే రాజకీయ రంగును సంత రించుకుంది. ఇస్లాంలో మతానికీ, రాజకీయాలకీ, రాజ్యానికీ మధ్య గీత పలచగా ఉంటుంది. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు మజ్లిస్ బాసటగా నిలిచింది. 1938లో బహదూర్ యార్ జంగ్ దీనికి అధ్యక్షుడయ్యారు. జంగ్ మరణానంతరం ఖాసిం రజ్వీ నాయకుడిగా ఎన్నికయ్యాడు. ఇతడు రజాకార్ అనే స్వచ్ఛంద సేవకుల విభాగం ఏర్పాటు చేశాడు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పల్లెల్లో రజాకార్లు సృష్టించి విధ్వంసం చరిత్ర మరవని గాయం. ఇప్పుడు కొందరు హిందూ మేధావులు ప్రదర్శిస్తున్న వైఖరి ఆ రక్తపాతానికి గౌరవ ప్రదమైనచోటు కల్పిస్తున్నది. బతకమ్మలను నగ్నంగా ఆడించిన రజాకార్లను గౌరవించే నీచ సంస్కృతిని ప్రోత్సహిస్తూ, నిజాం తల వంచిన సెప్టెంబర్ 17 విముక్తి ఉత్సవాన్ని నిర్వహించ డానికి భయపడిన రాజకీయ పార్టీ బీఆర్ఎస్.

ఆగస్టు15,1947న స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కాలేదు. మజ్లిస్–రజాకార్ల అండ చూసుకొని హైదరాబాద్ స్వతంత్ర రాజ్యంగా కొనసాగుతుందని నిజాం విర్రవీగాడు. ఆర్యసమాజ్, స్టేట్ కాంగ్రెస్ ఈ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేయాలని పోరాడాయి. రజాకార్ల దారుణాలు ఢిల్లీ వరకూ వెళ్లడంతో నాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీసు చర్య చేపట్టారు. దీంతో సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ విముక్తమై భారత్‌లో సంపూర్ణంగా విలీనమైంది.

భారత సైన్యం ఖాసిం రజ్వీ, సహా రజాకార్లను అరెస్టు చేసింది. వీరంతా పాకిస్తాన్ వెళ్లిపోతామని చెప్పడంతో 1957లో విడుదలయ్యారు. రజ్వీ పాకిస్తాన్ వెళ్లే ముందు తన అనుయాయులైన మజ్లిస్, రజాకార్ నాయకులను సమావేశపరిచాడు. తన వారసుడిగా అబ్దుల్ వాహెద్ ఒవైసీ అనే న్యాయ వాదిని ప్రకటించాడు. అబ్దుల్ వాహెద్ ఒవైసీ 1958లో పార్టీ పేరును ఆల్ ఇండియా మజ్లిస్–ఇ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం)గా మార్చాడు ఈ పార్టీ భారత రాజ్యాంగానికి లోబడి పనిచేస్తుందనే వాగ్దానంతో రిజిస్టరైంది. అబ్దుల్ వాహెద్ ఒవైసీ మరణించే వరకు అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ తర్వాత 1976లో అబ్దుల్ వాహెద్ ఒవైసీ కొడుకు సలావుద్దీన్ ఒవైసీ ఎంఐఎం అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. సలావుద్దీన్ ఒవైసీ 1958లో చాలా చిన్నవయసులోనే రాజకీయాల్లో వచ్చాడు. పాతబస్తీ రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా మారి సలార్ అనే బిరుదుతో చెలామణి అయ్యాడు

## పాతబస్తీ మీద పట్టు

నిజాం పతనం తరువాత తర్వాత పాతబస్తీలో కాంగ్రెస్ బలపడింది. 1960లో జరిగిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మల్లేపల్లి వార్డు నుండి సలావుద్దీన్ ఒవైసీ కార్పొరేటర్‌గా ఎన్ని కయ్యాడు. 1962లో పత్తర్‌ఘట్టి నుంచి అసెంబ్లీకి వెళ్లాడు. 1967, 1978, 1983 అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ నియోజవర్గాల నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. ఆ తర్వాత 1984లో సలావుద్దీన్ తొలిసారిగా హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పార్లమెంటులో ప్రవేశించారు. అప్పటి నుంచి హైదరాబాద్ సీటు ఒవైసీ కుటుంబ చేతికి వెళ్లింది. 1984 నుంచి ఇప్పటి వరకూ జరిగిన 10 లోక్‌సభ ఎన్నికల్లో 6 సార్లు సలావుద్దీన్ ఓవైసీ, తర్వాత 4 సార్లు ఆయన కుమారుడు అసదుద్దీన్ ఒవైసీ ఎంపీలుగా ఎన్నికయ్యారు. పాతబస్తీతో పాటు కొత్త నగరంలోని ముస్లిం ప్రాంతాల్లో కూడ ఎంఐఎం ఉనికి కనిపిస్తోంది. గతంలో బీజేపీ పార్టీల సహకారంతో మేయర్ స్థానాలను కూడా సాధించుకుంది.

## పార్టీలో చీలిక తర్వాత

పాతబస్తీ రాజకీయాల్లో బలంగా పాతుకుపోయిన మజ్లిస్‌లోనూ సంక్షోభం తప్పలేదు. ఆ పార్టీ చంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అమానుల్లాఖాన్ ఒవైసీ కుటుంబ ఆధిపత్యాన్ని ప్రశ్నించాడు. ఫలితంగా 1993లో పార్టీలో చీలిక వచ్చింది. మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ)పేరిట ఖాన్ కొత్త పార్టీని స్థాపిం చారు. షియా ముస్లింలలో పలుకుబడి ఉన్న అమానుల్లా బలమైన నాయకునిగా ఎదిగారు. దీని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడింది. 1989 ఎన్నికల్లో ఎంఐఎం 4 అసెంబ్లీ సీట్లను గెలుచుకుంటే, 1994 ఎన్నికల్లో దాని బలం 1 సీటుకు పడి పోయింది. అప్పుడే లండన్ నుంచి బారిస్టర్

క్రాంతి

విద్యార్థిగా వచ్చిన అసదుద్దీన్ చార్మినార్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఎంబీటీ అసెంబ్లీలో రెండు సీట్లు గెలిచింది. అమానుల్లాఖాన్ చంద్రాయణగుట్ట నుంచి ఎన్నికయ్యారు.

అసదుద్దీన్ ముస్లిం సెంటిమెంటు, ఐక్యత నినాదాలను మరింత బలంగా తీసుకెళ్లడంలో విజయం సాధించారు. ఫలితంగా 1999 ఎన్నికల్లో ఎంఐఎం ఒక్కసారిగా 5 సీట్లు గెలిస్తే, ఎంబీటీ చిత్తుగా ఓడింది. అమానుల్లాఖాన్ సైతం ఓడిపోయారు. ఆయన మరణం తర్వాత ఎంబీటీ సత్తాను చాటుకోలేపోయింది. పాతబస్తీ మీద ఒవైసీ కుటుంబం పట్టు పెరిగింది. పైగా అసదుద్దీన్ పార్టీని జాతీయస్థాయికి విస్తరించే ప్రయత్నాలు చేస్తున్నాడు. అసద్ సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీ రెండో నాయకునిగా పట్టు సాధించాడు.

బీజేపీయేతర పక్షాలన్నీ మజ్లిస్ కొమ్ముకాస్తాయి.



# మాధవీలత

ఎప్పుడూ సెక్యులరిజం రక్షణ గురించి మాట్లాడే అసదుద్దీన్ ఇక్కడ ముస్లింలే తప్ప మరొకరు ఎందుకు విజయం సాధించలేరో చెప్పాలి. ఒకే కుటుంబం, ఒకే మతం వారు ఇక్కడ దశాబ్దాల తరబడి ఎందుకు తిష్ట వేసుకుని ఉన్నారు? మిగిలిన మతాల వారు లేరా? దీనిని ప్రశ్నించే గళం ఇప్పుడు వచ్చింది. ఆమె మాధవీలత.

## మజ్లిస్ ఉక్కిరి బిక్కిరి

మాధవీలత ఈ ఎన్నికలలో ఒక సంచలనం. ఆప్ కీ అదాలత్ కార్యక్రమం ద్వారా ఒక్కసారిగా జాతీయస్థాయికి ఎదిగిపోయారు. ప్రధాని మోదీ కూడా అదాలత్‌లో ఆమె ప్రదర్శించిన రాజకీయ పరిపక్వతకు ముగ్ధులై ట్వీట్ చేయడంతో మరింత గుర్తింపు వచ్చింది. ఆమె విమర్శల బాణాలు తీక్షణంగా ఉంటున్నాయి. అదను కోసం చూస్తున్న మజ్లిస్ నాయకుడు అసదుద్దీన్‌కి మొత్తానికి ఒక కారణం దొరికింది. మసీదు మీద బాణం వేస్తున్న పోజు పెట్టి ఉద్రిక్తతలు లేవనెత్తేందుకు అభ్యర్థి ప్రయత్నించారని ఒవైసీలు ఆరోపించారు. అది మార్ఫింగ్ చేసిన వీడియో అని అసలు అక్కడ మసీదే లేదని మాధవి తిరిగి ఫిర్యాదు చేశారు. ఆ వివాదం సమసిపోయినట్టే. అయినా ఆమె మీద క్రిమినల్ కేసు నమోదు చేశారు. తరువాత ఆమె నృత్య భంగిమల ఫోటోలు సామాజిక మాధ్యమంలో పెట్టి అపఖ్యాతి పాల్జేయాలని చూశారు. మాధవీలతను అభ్యర్థిత్వం అసదుద్దీన్ ఒవైసీని కంగారు పెడుతున్న సంగతి దీనితో బయటపడింది. అంతకు ముందే తన వీడియోల ద్వారా పాతబస్తీ దుస్థితి గురించి ఒక విస్తృత దృశ్యం దేశం ఎదుట పెట్టారు మాధవి. అక్కడ రోడ్లు సరిగా ఉండవు. పిల్లలకు చదువులు ఉండవు. దీనికి తోడు బాల్య వివాహాలు, దుబాయ్ షేక్‌ల అమానుష వైఖరి అన్నీ ప్రచారంలో ఉన్నాయి. ఈ దురాగతాలను ఆపడానికి ఒవైసీ ఏనాడూ ప్రయత్నించలేదు. కారణం, వాటిని కూడా మతాచారాలుగా చూశారు. గడచిన ఎనిమిదేళ్లుగా మాధవీలత నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాల్లో ఎక్కువ మంది లబ్ధిదారులు ముస్లిం మహిళలే. ట్రిపుల్ తలాక్ విషయంలో ఆమె వారిలో అవగాహన కల్పించారు. మాధవీలతకు పాతబస్తీ జాతకంతో పాటు; జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాల మీద అవగాహన ఉంది. విలేకరుల ప్రశ్నలకు ఆమె ఇస్తున్న సమాధానాలలో పరిపక్వత కనిపిస్తుంది. ముస్లింలు పేదరికంలో ఉంటేనే, వెనుకబడి ఉంటేనే పబ్బం గడుస్తుందనుకునే ఒవైసీలు భారతదేశమంతటా ఉన్నారు. వారందరి గురించి ఆమెకు అవగాహన ఉంది. తాను ఎంపీగా ఎన్నికైతే నియోజకవర్గంలో ఏం చేయబోతున్నదో, అసలు నియోజకవర్గానికి ఏమి అవసరమో ఆమె సరిగానే గ్రహించారు. వాక్చాతుర్యం, సమయస్ఫూర్తి దండిగా ఉన్న కొత్త నేత ఆమె.

మజ్లిస్ నిజరూపం ఆ వర్గానికి అర్థం కావడానికి ఇంత సమయం పట్టింది. అందుకే వర్తమానంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. అభివృద్ధిని గాలికి వదిలేసి మతం ఆధారంగా గెలుస్తూ వచ్చిన



తమ అధిపత్యానికి ఈసారి సవాళ్లు ఎదురయ్యాయని ఆ పార్టీ నాయకులు పరోక్షంగా అంగీకరిస్తున్నారు. ముస్లిం ఓట్లలో బహిరంగంగానే ఎంపీ అసదుద్దీన్ మీద అసంతృప్తి వ్యక్తమవుతుంటే, సొంత పార్టీ నేతల అలక ఆ పార్టీని మరింత కలవరపెడుతోంది. దీంతో ఎంఐఎం హఠాత్తుగా వ్యూహం మార్చుకొని కాంగ్రెస్‌కు స్నేహహస్తం అందిస్తోంది.



అబ్దుల్ వాహిద్ ఒవైసీ



ఖాసిం రజ్వీ

## చిగురించిన పాత దోస్తీ

గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ పాతబస్తీలోని అత్యధిక నియోజక వర్గాలకు అభ్యర్థులను మొదటి జాబితా లోనే ప్రకటించింది. ఇవన్నీ హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోనివే. కానీ పార్లమెంట్ ఎన్నికలకు వచ్చే సరికి నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తోంది. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు కూడా ఖరారైనా కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో ఇప్పటి వరకూ నిర్ణయం తీసుకోలేదు. ఇందుకు కారణం సుస్పష్టం. కాంగ్రెస్ అధిష్ఠానం మజ్లిస్‌కు స్నేహ హస్తం చాస్తోంది. అందుకే ప్రచారానికి తగిన అవకాశం లేకుండా నామమాత్ర అభ్యర్థిని రంగంలోకి దింపుతుందని అందరికీ అర్థమైపోయింది.

కాంగ్రెస్ నుంచి సానియా మీర్జా, ప్రముఖ వ్యాపారవేత్త అలీ మస్కతీ, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు సమీర్‌వలీఉల్లా, ఫిరోజ్‌ఖాన్ పేర్లు వినిపిస్తున్నాయి. మైనార్టీలో బలమైన నేతగా ఉన్నవారిని కాంగ్రెస్ పోటీకి నిలిపితే ఎంఐఎంకు ఓట్ల వాటా తగ్గుతుందని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఇలా జరిగితే కాంగ్రెస్ కన్నా బీజేపీకే విజయావకాశాలు మరింత మెరుగవుతాయని అంచనా. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో స్నేహ సంబంధాలు కొనసాగించి తమ పనులను చక్కబెట్టుకోవడం ఎంఐఎంకు అలవాటే. గతంలో కాంగ్రెస్, టీడీపీలతో అనుసరించిన విధానాన్నే నిన్న మొన్నటి దాకా బీఆర్ఎస్‌తో కొనసాగించింది. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చేసరికి మజ్లిస్ మరోసారి వ్యూహాన్ని మార్చుకుంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున ఇచ్చిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నేతలు, మజ్లిస్ నేతలు వేదికపంచుకున్నారు. మారిన రాజకీయ పరిణామాల కారణంగా హైదరాబాద్ స్థానానికి బలహీన అభ్యర్థిని ఎంపికచేయాలని, అప్పుడు రాష్ట్రంలోని ఇతర స్థానాల్లో తమ సహకారమందిస్తామని మజ్లిస్ నేతలు కాంగ్రెస్‌రాష్ట్ర నాయకత్వాన్ని ఒప్పించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అభ్యర్థి ఎంపికలో అధిష్ఠానం ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

పాతబస్తీ ఇరుకు సందులలో ఒక హిందూ స్త్రీ ధైర్యంగా జరుపుతున్న ఎన్నికల ప్రచారం దేశ వ్యాప్తంగా సంచలనమైంది. ఒవైసీ సోదరుల భరతం పడతానని ఆమె గర్జించారు. ఆమె వెనుక జనం వస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో ఆదరణ లభిస్తున్నది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం ముస్లింలకు రాసి ఇచ్చిన అడ్డాకాదని సవాలు విసురుతున్నారు. సాధారణంగా ఇతరులు ప్రవేశించడానికి భయపడే గల్లీల్లోకి కూడా వెళ్లి ఆమె ప్రచారం చేయగలుగు తున్నారు. ఒకనాడు అక్కడ సీపీఎం నాయకులు కూడా దెబ్బలు తిని వచ్చారు. ఒకటి వాస్తవం. అక్కడ ముస్లింలంతా ఒవైసీ మద్దతుదారులు కాదు. ఇక హిందువులు ఒవైసీ నాయకత్వాన్ని తప్పక భరిస్తు న్నారన్న మాట వాస్తవం. నిరంతరం హిందువులను, వారి సంస్కృతిని, దేవతారాధనని విమర్శించే, దూషించే నాయకులను ఏ హిందువు ఎంతకాలం భరిస్తాడు? దేశంలో హిందూ గళం బలపడిన నేపథ్యంలో పాతబస్తీకి మాధవీలత సరైన సమయంలో వచ్చారని చెబితే అతిశయోక్తి కాదు.



ఇక్కడ దొంగ ఓట్లు ఉన్నాయని మొదటి నుంచి మాధవి చెబుతున్నారు. నాంపల్లి కేంద్రంగా పనిచేసే కాంగ్రెస్ నేత ఫిరోజ్‌ఖాన్‌కూడా ఇదే ఆరోపణచేశారు. అవి ఐదులక్షల, నలభయ్ ఒక్కవేలు. ఇందులో నాలుగులక్షల ఓటర్లు ఇక్కడ లేరు. దాదాపు 40,000 మంది జీవించి లేరు. 47 వేల మంది వేరే చోటికి పోయారు. అయినా ఆ ఓట్లు పోలవు తున్నాయి. ఇదే పాతబస్తీ ఘనత. మాధవీలత పట్టుతో వాటిని ఇప్పుడు ఎన్నికలసంఘం తొలగించింది. అది మాధవీలత తొలి విజయం. ఇంతవరకు జరిగిన ఎన్నికలలో రెండు లక్షల ఓట్ల తేడాతో ఇక్కడ బీజేపీ ఓడిపోయేది. అసదుద్దీన్ అల్లా పేరుతో గెలుస్తుంటే, నేను నా గెలుపు కోసం జైశ్రీరాం అంటే తప్పా! అంటున్నారు మాధవీలత. ఇప్పుడు ఆమె పాతబస్తీలో ఒక యోధురాలిలా కనిపిస్తున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
తెలుగుదేశం, జనసేన బలపరచిన
అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ
బీజేపీ అభ్యర్థిగా నన్ను అత్యధిక
మెజారిటీతో గెలిపించ ప్రార్థన.
కమలం గుర్తుకే ఓటేద్దాం!
అనకాపల్లి నియోజకవర్గ
అభివృద్ధికి పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13 మే 2024
సి.ఎమ్.రమేష్
అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

మే 1 నర్మద పుష్కరాలు ఆరంభం



ధర్మానుసారం కర్మలను ఆచరించడం భారతీయ సంస్కృతి. పుష్కర విధి కూడా అలాంటిదే. పుష్కర అంటే 'పుణ్యజలం' అని అర్థం. మనిషితో పాటు దాదాపు సకల జీవరాశికి పుష్టినిచ్చే (పోషయతీతి పుష్కరం) వాటిలో నీరు ప్రధానమైనది. దీనిని బాహ్య, అంతఃశుద్ధికి వినియోగిస్తాం. నీటిలో దేవగురుడు (బృహస్పతి) ప్రవేశంతో మరింత పవిత్ర చేకూరుతుందని పూర్వాచార్యులు ప్రకటించారు. దేశం మనకు మాతృసమానురాలు. అందులో ప్రవహించే నదులూ మాతృసమాలే. భారతేతి ఖండాలలో నదులన్నీ జలప్రవాహాలేనని, ఈ ధర్మ, కర్మ భూమిలో పారే నదులకు మాత్రమే తీర్థత్వం ఉందని పురాణాలు పేర్కొంటున్నాయి. బృహస్పతి ఈ ఏడాది మే 1వ తేదీ బుధవారం మధ్యాహ్నం గం.1.01నిమిషాలకు వృషభ రాశిలో ప్రవేశించడంతో రేవా (నర్మద) నది పుష్కరాలు ప్రారంభమవుతాయి.

# నర్మదామాతకు నమో

నర్మద (రేవ) మధ్య భారతదేశంలో ప్రవహించే నదుల్లో ముఖ్యమైనది. దేశంలో పొడవైన ఐదు నదులలో ఐదవది. సముద్ర మట్టానికి 1060 మీటర్ల ఎత్తులోని మధ్యప్రదేశ్ లోని అమరకంటక్ పర్వతాలలో కపిలధార నుంచి వింధ్య పర్వత శ్రేణుల మీదుగా పశ్చిమ వాహినియై ప్రవహిస్తుంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ నుంచి సుమారు 13 వందల కిలోమీటర్లు ప్రవహించి అరేబియా సముద్రంలో సంగమిస్తుంది. మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలను సుసంపన్నం చేస్తున్న నర్మదను ఆ రెండు రాష్ట్రాల 'జీవనరేఖ'గా వ్యవహరిస్తారు. ఈ నదీ ప్రవాహం స్థిరంగా ఉంటుంది. నీరు కూడా చాలా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ నదిలో దొరికే గులక రాళ్లను 'బాణలింగాలు' అంటారు. ఈ ప్రాంతం వారు నర్మదా కే కంకేర్ ఉత్తే శంకర్ (శివుడు గులక రాళ్లలో ఉన్నాడు) అని విశ్వసిస్తారు. పురాణేతిహాసాల ప్రకారం, శివపార్వతులు రుక్షపర్వతంపై తపస్సు చేస్తుండగా, శివుని మేని నుంచి జలప్రవాహం బయలు వెడలి, వనితగా మారి పరమేశ్వరుని మెప్పించింది. ఆయనకు ఆనందాన్ని కలిగించింది కనుక 'నర్మద' అని పేరు వచ్చిందని చెబుతారు. ఆయన మేను నుంచి పుట్టింది కనుక 'రుద్రకన్యక' అనీ పేరుపొందింది. పద్మపురాణం, మహాభారతం, హరివంశం తదితర పురాణాల్లో నర్మదానది ప్రస్తావన ఉంది.



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

ఈ నది ఉద్భవించిన అమర కంటక్ పుణ్యప్రదాయక ప్రాంతంగా ప్రసిద్ధికెక్కింది. సాధారణం శకం 1042-1122 మధ్య కర్ణదేవుడు అనే రాజు అక్కడ 'నర్మద' మందిరం నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. అక్కడ ఏటా మాఘ శుద్ధ సప్తమి నాడు నర్మద జయంతి నిర్వహిస్తారు. నర్మద తీరంలోని చాండోడ్ వ్యాసభగవానుడి ఆశ్రమ స్థలమని ప్రతీతి. అక్కడకి 15 కి.మీ. దూరంలో వాయుసుని గుడి, ఆవలి ఒడ్డున దానికి ఎదురుగా శకుని ఆలయం ఉంది. నర్మదకు కుడివైపున దేవగాన్ వద్ద జమదగ్ని ఆశ్రమం, జమదగ్నీశ్వర, పాతాళేశ్వర మందిరాలు ఉన్నాయి. నర్మదకు ఉత్తర తీరంలోని శుకతీర్థం ప్రముఖ క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది. అక్కడికి కొంత దూరంలో భృగుమహర్షి తపస్సు చేసిన స్థలం భృగుకచ్ఛపం కాలక్రమంలో 'బ్రోచ్' పట్టణంగా మారిందని, బలి చక్రవర్తి అశ్వమేధ యాగం చేసినది, రావణుడిని కార్తవీర్యార్జునుడి బంధించినది ఇక్కడే అని చెబుతారు. శంకర భగవత్పాదుల గురువు గోవిందాచార్య ఈ నదీతీరంలోనే తపస్సు చేశారని, శంకరులు వారిని ఈ నది ఒడ్డున గల ఓంకారేశ్వర్‌లో (ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి) దర్శించుకున్నారని ఐతిహ్యం.

కడిమి చెట్టు పన్నెండేళ్లకు ఒకసారి పూస్తుంది. జీవనదులకు పన్నెండేళ్లకు ఒకసారి పుష్కరాలు వస్తాయి కనుక పుష్కరం మహా పర్వదినం. గురు గ్రహం (బృహస్పతి)ఏడాదికి ఒక రాశి వంతున పన్నెండు రాశులను పన్నెండేళ్లలో చుట్టి వస్తుంది. అలా ఒక్కొక్కరాశిలో ప్రవేశించినప్పుడు ఆ నదికి మహత్త్వం కలుగుతుందంటారు. సమస్త జీవులకు ఆహారం కంటే విలువైె గాలి,నీరు గొప్పదనాన్ని, వాటిని గౌరవించి, రక్షించుకునే శ్రద్ధాసక్తులను పెంపొందించడాన్ని తెలియచేయడమే పుష్కర ప్రాశస్త్యం.

పుష్కారాల ఆవిర్భావం గురించి పౌరాణిక గాథలను బట్టి... సృష్టి ఆరంభంలో తుందిలుడు అనే గంధర్వుడు ఘోరతపస్సుతో పరమేశ్వరుడిని మెప్పించి, ఆయనలో శాశ్వత స్థానం పొందేలా వరం కోరాడు. తథాస్తు అన్న పరమేశ్వరుడు, తన అష్టమూర్తులలో ఒకటైన జలమూర్తిలో ఆయనకు శాశ్వత స్థానం కల్పించాడు. అలా మూడున్నర కోట్ల తీర్థాలకు అధిపతి అయ్యాడు. జలాలకు అధికారి అయినందున పుష్కరుడు అయ్యాడు. అలా ఆయన నివసించినంత కాలంలో ఆయా నదులను మరింత పుణ్యదాయినీలుగా భావిస్తారు.

సృష్టి నిర్మాణ క్రమంలో విధాతకు జలంతో అవసరం ఏర్పడి శివుడి వద్ద నుంచి జలాధికారి పుష్కరుడిని గ్రహిస్తాడు. పుష్కరుడు బ్రహ్మ కమండంలో ప్రవేశిస్తాడు. కాగా సకలజీవరాశిని పునీతం చేసేందుకు, వాటికి జీవనాధారమైన జలం ఇవ్వాలని బ్రహ్మదేవుడిని బృహస్పతి అర్థించాడు. కానీ ఆ కమండలాన్ని వీడివెళ్లేందుకు పుష్కరుడికి మనస్కరించలేదు. చివరికి విధాత వారిద్దరి మధ్య సానుకూల ఒప్పందం కుదుర్చుతాడు.

బృహస్పతి ఒక నది నుంచి మరో నదికి మారేటప్పుడు పుష్కరుడు ఆయనను అనుసరించి పన్నెండు రోజులు, ఏడాది చివర బృహస్పతి మరో



# వాకాలు

నదికి మారేటప్పుడు పన్నెండురోజులు ఉండేలా అవగాహన కుదురుతుంది. మిగిలిన రోజులలో ప్రతిదినం మధ్యాహ్నం రెండు ముహూర్తముల (నాలుగు గడియలు) సమయం మాత్రమే బృహస్పతితో ఉండి, మిగతా కాలమంతా తన కమండంలోనే ఉండేలా పుష్కరుడిని బ్రహ్మ ఒప్పించాడు. అలా బృహస్పతి ఒక్కొక్క రాశిలో ప్రవేశించినప్పుడు ఒక్కొక్క నదికి పుష్కరాలు వస్తుంటాయి.

**'మేషే గంగా వృషే రేవా మిథునేచ సరస్వతీ!**
**కర్కటే యమునా ప్రోక్తా సింహే గోదావరీ స్మృతాః**
**కన్యాయాం కృష్ణవేణి చ కావేరీ ఘటకే స్మృతా**
**వృశ్చికే తామ్రపర్ణీ చ చాపే పుష్కర వాహనీ**
**మకరే తుంగభద్రాచ కుంభే సింధునదీ స్మృతా**
**మీనే ప్రణీతా చ నదీ గురోస్సంక్రమణే స్మృతా'**

మేషంలో (గంగ), వృషభం (రేవ), మిథునం (సరస్వతి), కర్కాటకం (యమున), సింహం (గోదావరి), కన్య (కృష్ణా), తుల (కావేరి), వృశ్చికం (భీమారథీ), ధనుస్సు (బ్రహ్మపుత్ర), మకరం (తుంగభద్ర), కుంభం (సింధు), మీనం (ప్రాణహిత) …ఇలా పుష్కరాలు వస్తుంటాయి. పుష్కరుడితో పాటే సమస్త దేవతలు, రుషులు, ఇతర నదీమ దేవతలు కూడా ప్రవేశిస్తారని, పుష్కరాల విశిష్టతకు అదీ ఒక కారణమని చెబుతారు.

**'రేవాతీరే తపః కుర్యాత్,**
**మరణం జాహ్నవీ తటే**
**దానం దద్యాత్ కురుక్షేత్రే,**
**గౌతమీ మ్యాంత్రితయం పరం'**

నర్మదా నదీ తీరంలో తపస్సు, గంగానదీ తీరంలో మరణం, కురుక్షేత్రంలో దానం విశేష ఫలప్రదాలని (ముక్తికారకాలు) ఆర్ష వాక్యము.

**పుష్కర విధులు**

**'జన్మప్రభృతి యత్పాతం స్త్రియావా పురుషైనవా**
**పుష్కరేత్ స్నాన మాత్రస్య సర్వమేవ ప్రణశ్యతి'..**

పుట్టినప్పటి నుంచి సంక్రమించే పాపాలు తొలగిపోయేందుకు పుష్కర సమయంలో నదీ స్నానం చేయాలని శాస్త్రం చెబుతోంది. పుష్కర నదిలో బృహస్పతి ఏడాదిపొడవునా ఉన్నా, ఆది, అంత్య పుష్కరాలు (తొలి పన్నెండు రోజులు, తుది పన్నెండు రోజులు) శ్రేష్ఠతమమని చెబుతారు. మిగిలిన సమయంలో కాలంలో మధ్యాహ్న సమయములో రెండు ముహూర్తాల (నాలుగ గడియలు) కాలం ఆ నదిలో పుష్కర ప్రభావము ఉంటుంది.

నీరు నారాయణ స్వరూపమని, అందులో మేధ్యం, మార్జనం అనే అంతర్ బహిర్ శక్తులు ఉన్నాయని వేదం చెబుతోంది. దాహార్తిని తీర్చడం, శుభ్రపరచడం బాహ్యశక్తులు కాగా, మేధ్యం, మార్జనం అనేవి అంతర్ శక్తులని అంటారు. నదిలో స్నానం చేసి మూడుసార్లు మునకవేస్తే తెలిసీ తెలియక చేసిన పాపాలు పోతాయని (మేధ్యం),నీటిని చల్లుకోవడం అంటే సంప్రోక్షణ చేయడం (మార్జన)వల్ల ద్రవ్య శుద్ధి జరుగుతుందని పురాణాల వివరణ.

పుష్కర స్నానం సమయంలో పాటించవలసిన క్రమశిక్షణను, విధినిషేధాలను శాస్త్రం నిర్దుష్టంగా చెప్పింది. పుణ్యస్నానం అంటే మునకలు వేయడమే కానీ ఈతగొట్టడం లాంటివి కావు. స్నానఘట్టాల్లో నీటిలో ఉమ్మకూడదు. పాదరక్షలతో నీటిలో దిగకూడదు. మలమూత్ర విసర్జన చేయకూడదు. వస్త్రాలను శుభ్రపరచకూడదు. నిద్రాసమయంలో ధరించిన దుస్తులతో కాకుండా శుభ్రమైన వస్త్రాలను ధరించి స్నానం చేయాలి. ఒడ్డున ఉన్న మృత్తికను (మట్టిని) లేదా పసుపును తీసుకొని నీటిలో వదిలిన తరువాతే స్నానమాచరించాలి. పుష్కరస్నానం వేళ 'శంనో దేవీరభీష్టయ ఆపోభవంతు పీతయే/ శంయోరభిస్రవస్తునః' (దివ్యములై ఈ జలాలు మంగళకరములై మా అభీష్టములును నెరవేర్చుగాక! తాగేందుకు అనువైన నీటిని ఇచ్చుగాక! నీరు మా వైపు ప్రవహించుగాక) అని రుషిప్రోక్తమైన జలదేవతా ప్రార్థన చేయాలి, చేస్తారు. స్నానానంతరం శాస్త్రానుసారం జపం, హోమం, అర్చన, దానం, పితృతర్పణం వంటివి చేయాలి. పుష్కరసహితుడై బృహస్పతి, ముక్కోటి దేవతలు,పితృదేవతలు నదిలో ఉంటారని పురాణవచనం. దేవగణాల మాదిరిగానే పితృగణాలు 33 ఉన్నాయని ప్రవచనకర్తలు చెబుతారు.

**ఓంకారేశ్వం**

'ఓం' ఆకారంలో వెలసిన ఈ క్షేత్రంలో ఓంకారేశ్వర లింగం, అమలేశ్వర లింగం పక్కపక్కనే ఉండడం విశేషం. ఇక్కడి అమ్మవారు అన్నపూర్ణాదేవి. ఓంకారేశ్వర్‌తో పాటు అమర్‌కంటక్ చౌసత్ యోగిని, చౌబీస్ అవతార్, మహేశ్వర్, నెమావార్ సిద్దేశ్వర్ ఆలయాలు పురాతన దర్శనీయ స్థలాలు. ఓంకారేశ్వర్ ప్రధాన ఆలయానికి ఎదురుగా గల కోటితీర్థఘాట్ అతి ముఖ్యమై నదిగా భావిస్తారు. చక్రతీర్థ ఘాట్, గోముఖ ఘాట్, భైరోన్ ఘాట్, కేవల్ రాం ఘాట్, బ్రహ్మపురి ఘాట్, సంగం ఘాట్, అభయ్ ఘాట్ అనే ఘాట్‌లు ఉన్నాయి. ఘాట్‌ల వద్ద నది లోతు తక్కువగా, భక్తులు సులభంగా స్నానాలు చేయడానికి అనుకూలంగా ఉంటుంది. నదిలో నీరు ఎక్కువగా ఉన్న లోతైన ప్రదేశాలకు పోకుండా ఇనుప కంచెలు, పటుకునేందుకు వీలుగా గొలుసులు ఏర్పాటు, భద్రత కోసం గజఈతగాళ్లతో బోటులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ★



## కథ

"అనగనన్న నన... రాఘము..."

"అలా కాదునాన్నా.. నేను చెప్తాను .. నాతో పాటు చెప్పు.."

అనగనగరాగ మతిశయించునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినుర వేమా!

"అబ్బబ్బా! ఎందుకురా అంత పెద్దగా వీధిబడిలో చదివినట్టు చదువుతావు. మెల్లగా చదువుకోలేవూ! " అప్పుడే ఆఫీస్ పని పూర్తి చేసుకుని, హాల్లోకి వచ్చిన కీర్తి విసుగ్గా అరిచింది. తాతగారితో కలిసి, వచ్చీరాని తెలుగుని గట్టిగా పలుకుతూ, పద్యం పాడుతున్న శ్రేయాస్ ఆవిడ అరుపుకి మంత్రం వేసినట్టు ఆపేసి బుంగమూతిపెట్టి, నేరం నాది కాదు అన్నట్టు అన్నాడు. "తాత రీడ్ చేయమన్నారు."

"వెకేషన్ ఇట్లా వేస్ట్ చేసే బదులు, గూగుల్‌లో ఫిఫ్త్ స్టాండర్డ్ మెటీరియల్ ఉంటుందేమో సెర్చ్ చేసి చదువుకోవచ్చు కదా!"

వాడు మాట్లాడలేదు. తల్లి మందలింపుతో అలిగి మొహం కిందకి వంచుకుని, కళ్ల మాత్రం పైకెత్తి తాతగారిని చూస్తున్నాడు.

"అదేంటమ్మా! ఇప్పుడు సెలవులు కదా! కాస్త తెలుగు నేర్పిస్తున్నాను. ఏదైనా, పైకి చదువుతూ కంఠతా పట్టాలి. అలా చదివితేనే కదా చదివింది గుర్తుంటుంది? అయినా, వీధిబడి అని తేలిగ్గా తీసేయకు. మహామహా వాళ్లంతా వీధిబడిలో చదువుకున్న వాళ్లే" కోడలి అజ్ఞానానికి కించిత్తు బాధపడుతూ అన్నాడు శ్యామలరావు.

"ఆ, ఆ వీడో అబ్దుల్ కలాం అవుతాడు. అంత గట్టిగా చదివితే, వాడికి కాదు, గోడలకి, తలుపులకి వస్తుంది కంఠతా." విసుగ్గా అక్కడి నుంచి లేచి వెళ్లిపోయింది కీర్తి.

కోడలు వెళ్లిన వైపు చూస్తూ, "ఏంటో ఈ కాలం వాళ్లకి కాన్వెంట్ చదువులు, కార్పోరేట్ చదువులు తప్ప ఆనాటి చదువుల విలువ తెలియదు. వీధిబడిట.. వీధిబడి.." గొణుగుతున్న భర్త వీపు మీద తడుతూ,

"ఊరుకోండి మీరు, మీ చాదస్తమూనూ! వాళ్ల పిల్లలు, వాళ్లిష్టం. మన కాలం కాదు కదా! వీళ్ల రేపు ఏదన్నా ఉద్యోగానికి వెళితే వేమన పద్యాలు, ఎక్కాలు అడుగుతారా ఏం?" మృదువుగానే మందలించింది అరుంధతి.

ఆవిడకి భర్త చాదస్తం వలన కోడలితో అభిప్రాయభేదాలు, మాట పట్టింపులు వస్తాయని భయం. ఈ వయసులో కొడుకు, కోడలి నీడలో సర్దుకుంటూ, మంచిగా, మర్యాదగా ఉంటేనే తామిద్దరికీ మనుగడ అని, వాళ్లను కాదని ఎక్కడికో వెళ్లి సుఖంగా బతకడం అనేది కథల్లో, సినిమాల్లోనే సాధ్యం అని ప్రగాఢ నమ్మకం.

"మాతృభాష రాకుండా, ఎన్ని భాషలు నేర్చుకుంటే ఏంటి?" గొణిగాడు ఆయన.

"తాతయ్యా వీధిబడి అంటే ఏంటి !" ఆయన దగ్గరగా జరిగి, మొహం క్వశ్చన్ మార్క్‌లా పెట్టి అడిగింది స్వేచ్ఛ.

"నాకు తెలుసు వీధిబడి అంటే. స్ట్రీట్ స్కూల్..." తనకి తెలుగు బాగా అర్థం అయింది అన్న ధీమాతో అన్నాడు శ్రేయాస్.

"స్ట్రీట్ స్కూల్!"ఆ మాట నచ్చనట్టు మొహం పెట్టింది స్వేచ్ఛ.

ఆయన నవ్వాడు. పిల్లల అమాయకత్వానికి జాలేసింది. "మా నాన్న, అంటే మీ ముత్తాత కాలంలో చెట్ల కింద, పెద్దపెద్ద అరుగుల మీద, ఎంచక్కా, బాసింపట్టు వేసుకు కూర్చుని, పంతులు గారు చెప్పే పాఠాలు శ్రద్ధగా వల్లె వేసేవాళ్లు. చెప్పిన ప్రతి పాఠం బుర్రలోకి ఎక్కించుకుని, గుర్తుంచుకుని పరీక్షలు రాసి, మంచి మార్కులతో పాస్ అయ్యే వాళ్లు.. ఆ చదువులు వేరు.. ఆ స్టాండర్డ్స్ వేరు. ఆ రోజుల్లో ఏడో తరగతి చదివిన వాళ్లకి, ఇప్పుడు ఎంఏ చదివిన వాళ్లకి అసలు పోలికే లేనంత విజ్ఞానం ఉండేది. కరణం గారి అరుగు, దేవాలయం అరుగు, రావిచెట్టు దిమ్మ, ఇలాంటివే మా బళ్లు. ఆ తరవాత ఏవో గదులు అవీ వచ్చాయనుకో.. మా పంతులు గారు కూడా వీధిబడిలోనే చదువుకున్నారు. ఆయన ఇంగ్లీష్, తెలుగు కూడా ప్రవాహంలా ఉండేది. అలాంటి వాళ్ల దగ్గర చదువుకుంటూ పెరిగాను కాబట్టే నాకూ కాస్త జ్ఞానం అబ్బింది" ట్రాన్స్‌లో ఉన్నట్టుగా, చెప్పుకు పోతున్న ఆయనను విశాలమైన కళ్లు విప్పి చూస్తూ, ఎంతో ఆసక్తిగా, కుతూహలంగా



వినసాగారు పిల్లలిద్దరూ.

శ్యామలరావు, అరుంధతి దంపతులకి విశ్వాస్ ఒక్కడే కొడుకు. శ్యామలరావు సర్వే ఆఫ్ ఇండియాలో మంచి హోదాలో ఇటీవలే రిటైర్ అయాడు.

విశ్వాస్ తెలివైనవాడు, చదువు అంటే శ్రద్ధ ఉండడమే కాక, ఐదో తరగతి నుంచే అతనికి తన భవిష్యత్తు పట్ల కచ్చితమైన, స్పష్టమైన అవగాహన ఉంది. అందుకే తండ్రితో గొడవపడుతూనే కాన్వెంట్‌లో చదవడమే కాక ఉన్నత విద్య కూడా ఖరీదైన కాలేజ్‌లో చదివి, ఇంజనీరు అయ్యాడు. తనతో పాటు టిసిఎస్‌లో పని చేస్తున్న కీర్తిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఒక్కడే కొడుకు అవడంతో అతనేం కోరితే అది చేస్తూ వచ్చారు. విశ్వాస్ కూడా తల్లితండ్రులను ఎంతో ప్రేమిస్తాడు. తార్నాకలో మూడు వందల గజాల స్థలంలో ,విశాలంగా కట్టుకున్న ఇంట్లోనే అందరూ కలిసి ఉంటారు. విశ్వాస్, కీర్తి దంపతులకు ఇద్దరు పిల్లలు, శ్రేయాస్, స్వేచ్ఛ. శ్రేయాస్ ఐదో తరగతిలోకి, స్వేచ్ఛ మూడో తరగతిలోకి వచ్చారు. ఇద్దరూ నాచారంలోని అత్యంత ఖరీదైన స్కూల్‌లో చదువుతున్నారు.

పిల్లలు ఇద్దరూ భుజాలు విరిగేలాగా బ్యాగులు తగిలించుకుని స్కూల్‌కి వెళ్లడం మొదలు పెట్టినప్పటి నుంచి శ్యామలరావు దంపతుల గుండె తరుక్కుపోతోంది. "చదువు తక్కువ, బరువు ఎక్కువ, ఇవేం స్కూళ్లురా! మన దగ్గర లక్షల ఫీజు గుంజుతూ, మన పిల్లలతో వెట్టిచాకిరీ చేయిస్తారు వెధవలు" అని ఆయన రోజూ కొడుకు దగ్గర బాధపడుతూనే ఉంటాడు.

"ఈ కాలం చదువులు అంతే నాన్నా! ఇప్పుడు కష్టపడితే భవిష్యత్తులో లక్షలు సంపాదిస్తూ సుఖంగా ఉంటారు" అంటాడు కొడుకు.

కీర్తి వర్క్ ఫ్రమ్ హోం చేస్తుంది. ఆవిడకి ఇల్లంతా నిశ్శబ్దంగా ఉండాలి. అత్తగారు, మామగారు టీవీ చూస్తారని తన గదిలోనే కూర్చుని పని చేసుకుంటుంది. మీటింగ్స్ అటెండ్ అవుతుంది. మధ్య మధ్యలో టీవీ సౌండ్ వస్తుంటే, గదిలో నుంచి హాల్లోకి వచ్చి, అత్తగారికి, మావగారికి 'కాస్త వాల్యూం తగ్గించ'మని చెబుతూ ఉంటుంది. ఆ బాధలు పడలేక శ్యామలరావు టీవీ చూడడం మానేసి పుస్తకాలు చదువుకోడం మొదలుపెట్టాడు. అరుంధతికి టీవీఅంటే పెద్దగా ఇష్టం లేదు. ఇంట్లో పని చేసుకుంటూ, మధ్యాహ్నాలు విశ్రాంతి తీసుకుంటూ గడిపేస్తుంది.

ఇప్పుడు పిల్లలకి వేసవి సెలవులు. వాళ్లు అర్ధరాత్రి దాకా ఐ పాడ్ లో వీడియోలు చూస్తూ,

# వీధిబడి

అత్తలూరి విజయలక్ష్మి



ఆలస్యంగా పడుకోడం, ఆలస్యంగా లేవడం, ఒక డిసిప్లిన్ లేకుండా గడపడం ఆయనకి నచ్చలేదు. అందుకే తనకి కాలక్షేపం, పిల్లలకి కాస్త తెలుగు నేర్పచ్చు అని వాళ్లను బతిమాలి, బామాలి దగ్గర కూర్చోబెట్టుకుని పద్యాలు, శ్లోకాలు నేర్పడం మొదలుపెట్టాడు. వాళ్లకి నోళ్లు తిరిగి నేర్చుకోవడం ఇబ్బంది పడుతుంటే, బట్టీ పట్టించాలని పైకి చదివిస్తున్నాడు.

పిల్లలిద్దరూ తాతగారు ఆలోచనలో ఉండడం గమనించి మెల్లగా జారుకోవడంతో అందరూ తనని వెలేసినట్టు అనిపించింది శ్యామలరావుకి.
ముఖ్యంగా కోడలు అన్న 'వీధిబడి' మాట మనసులో గుచ్చుకున్నట్టుగా ఉంది. వీధిబడుల గురించి వీళ్లకేం తెలుసు! వీధిబళ్లు అంటే అంతులేని జ్ఞానాన్ని ఇచ్చే అక్షయపాత్రలు. ఇప్పుడు బడులు మీడియా రూములు. నిట్టూర్చాడు ఆయన.



ఆధునిక యువతి, హైదరాబాద్‌లో పుట్టి, పెరిగిన కీర్తికి మావగారి పద్ధతులు నచ్చవు. ఆమె ఉద్దేశ్యంలో మావగారిది అంతా చాదస్తం. ఆయన చెప్పేది పనికిమాలిన సొద. ఆయన నోరు తెరిస్తే 'మా కాలంలో ఇలా, మా కాలంలో అలా' అంటూ మాట్లాడుతూ ఉంటాడు. ఈ టార్చర్ నుంచి బైట పడడం ఎలా అని ఆలోచించసాగింది. పిల్లలని తీసుకుని కనీసం వారం రోజులు ఎటన్నా వెళ్లి వస్తే బాగుండు. విశ్వాస్‌ను అడిగితే మా అమ్మా, నాన్నని కూడా తీసుకుని వెడదాం అంటాడు. ఇక్కడే కాక బయటకి వెళ్లినా ఆయన సోది భరించాలి అంటే కష్టం. అందుకే అత్తగారితో మాట్లాడి, వాళ్లిద్దరిని ఇంట్లో ఉంచి వెళ్లాలి. అప్పటికప్పుడు ల్యాప్ టాప్ తీసుకుని తన గదిలోకి వెళ్లిపోయింది 'Make my trip' వివరాలు చూడడానికి.

శ్యామలరావుకి కోడలి ధోరణి నచ్చలేదు. తెలుగు నేర్పడం నేరమా! అనిపించి బాధ కలిగింది. తనన్నా తెలుగు భాషలోని మాధుర్యం వాళ్లకి రుచి చూపించకపోతే ఇలా తరతరాలు గడిచిపోయి, తెలుగు వంశాలు చిరునామా లేకుండా పోతాయి.

పిల్లలిద్దరూ తాతగారు ఆలోచనలో ఉండడం గమనించి మెల్లగా జారుకోవడంతో అందరూ తనని వెలేసినట్టు అనిపించింది శ్యామలరావుకి.

ముఖ్యంగా కోడలు అన్న 'వీధిబడి' మాట మనసులో గుచ్చుకున్నట్టుగా ఉంది. వీధిబడుల గురించి వీళ్లకేం తెలుసు! వీధిబళ్లు అంటే అంతులేని జ్ఞానాన్ని ఇచ్చే అక్షయపాత్రలు. ఇప్పుడు బడులు మీడియా రూములు. నిట్టూర్చాడు ఆయన.

కీర్తి తనకి కావలసిన వివరాలు సేకరించి, ఆ రాత్రి విశ్వాస్‌తో చెప్పింది. "పిల్లలకి సెలవులు వృథాగా అయిపోతున్నాయి. పెద్ద చదువులకి వచ్చినా కొద్దీ వాళ్లపై ప్రెజర్ పడుతూ ఉంటుంది. ఒక వారం ఇద్దరం లీవ్ పెట్టి, పిల్లలని తీసుకుని సౌత్ టూర్ వెడదాము"

"అమ్మా, నాన్న?" అడిగాడు విశ్వాస్.




తన అనహానం అదిమిపెడుతూ, "ఈ ఎండల్లో వాళ్లని తిప్పడం ధర్మం కాదు.. అన్నీ వాళ్లు చూసిన ప్రదేశాలే కదా! ఇంట్లో ఉంటారు ఇద్దరూ.. వాళ్లకి ఇబ్బంది లేకుండా పనిమనిషిని, డ్రైవర్‌ని చూసుకుంటూ ఉండమని చెబ్దాము'' అంది.

"సరే! నీ ఇష్టం.. నీకు, నాకు కూడా కాస్త చేంజ్ ఉంటుంది. ప్లాన్ చేయి. నాకు నిద్రొస్తోంది.. బాగా అలసిపోయాను" అంటూ పక్కకి ఒత్తిగిల్లి నిద్రలోకి జారుకున్నాడు విశ్వాస్.

నిజానికి ఆమెకి కూడా అలసటగా ఉంది. ఇవాళ రోజంతా మీటింగ్, మీటింగ్..

పొద్దున్న ఎనిమిదింటికి కాఫీ తాగి, ల్యాప్ టాప్ ఓపెన్ చేస్తే, తిరిగి ఏడు గంటలకి ఊపిరి పీల్చుకుంది. మీటింగ్స్ మీద మీటింగ్స్..ఈ కార్పోరేట్ సంస్థలు లక్షలు, లక్షలు జీతాలిస్తాయి. ఇంటి నుంచి పని చేసుకునే సౌకర్యం కల్పిస్తాయి అన్న మాటే గానీ, రక్తాన్ని పీల్చే జలగలు.

కోట్ల రూపాయలు బ్యాంక్‌లో మూలుగుతున్నాయి. సంపాదనకి లోటులేదు. కానీ సుఖపడే యోగం లేదు. ఏం జీవితం ఇది? అనిపిస్తుంది అప్పుడప్పుడు. కానీ, డబ్బు లేని జీవితం జీవితమేనా? అని కూడా అనిపించడంతో వర్తమానంలోని కష్టం, భవిష్యత్తుకు సోపానంగా భావించి తృప్తి పడుతుంది. మర్నాడు శనివారం. ఇల్లంతా దుమ్ము పట్టినట్టు అనిపించి సర్దడం మొదలు పెట్టింది. పిల్లలు బ్రేక్ ఫాస్ట్ చేస్తూ వీడియో చూస్తున్నారు. ఫ్లవర్ వెజ్‌లో పూలు సర్దుతూ అక్కడే కూర్చుని టీవీ చూస్తున్న మావగారికి, డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని కూరలు కట్ చేస్తున్న అత్తగారికి వినిపించేలా చెప్పింది కీర్తి.

"పిల్లలూ! మనం టూర్ వెళుతున్నాం. మీకు కావాల్సినవి అన్నీ సర్దుకోండి"

"టూర్! ఎప్పుడు? ఎక్కడికి?" పిల్లలిద్దరూ ఉత్సాహంగా అడిగారు.

అరుంధతి కోడలి వైపు చూసింది. కీర్తి అంది. "పిల్లల సెలవులు పాపం ఇంట్లోనే అయిపోతున్నాయి కదా! అందుకే నాలుగురోజులు ఎటన్నా తీసుకుని వెళ్లాలి అనుకుంటున్నామత్తయ్యా ! ఒక్క వారం రోజులే.."

అరుంధతికి అర్థం అయింది వాళ్లు నలుగురూ వెళ్లడానికి నిశ్చయించారని "అలాగే వెళ్లి రండమ్మా" అంది.

అప్పుడే శ్యామలరావు మొబైల్ మోగింది. ఆయన టీవీ మ్యూట్ నొక్కి, ఆన్సర్ బటన్ నొక్కాడు.

ఆయన మేనల్లుడు మాట్లాడాడు అవతలి వైపు నుంచి. "మావయ్యా! మైథిలి పెళ్లి కుదిరింది. ఎల్లుండి నిశ్చితార్థం. అత్తయ్యా, నువ్వు, పిల్లలు, కోడలు, కొడుకు అందరూ తప్పకుండా రావాలి." అంటూ పెళ్లి కొడుకు వివరాలు, వగైరా చెప్పి,

తప్పకుండా రావాలని మరోసారి చెప్పి ఫోన్ పెట్టేసాడు.

శ్యామలరావు భార్యని ఉద్దేశించి అన్నాడు "అరూ! శీను కూతురు పెళ్లి కుదిరిందిట. ఎల్లుండి నిశ్చితార్ధంట..వెళ్లాలి మనం"

కీర్తికి 'కాగల కార్యం గంధర్వులు తీర్చారు' అన్న సామెత గుర్తొచ్చింది. అత్తగారిని, మామగారిని వది వెళ్లామన్న చింత లేకుండా ఈ అవకాశం రావడం నెత్తిమీద పాలు పోసినట్టు అనిపించి ఉత్సాహంగా అంది. "ఇంకేం రేపు మీరిద్దరూ రాజోలు వెళ్లండి. మేము టూర్ వెళ్తాము"

"అదేంటమ్మా వాడు అందరినీ రమ్మని మరీ, మరీ చెప్పాడు. మీరు రాకపోతే ఎలా?" అన్నాడు శ్యామలరావు.

"ఎక్కడికి?" అప్పుడే లోపలికి వచ్చిన విశ్వాస్ అడిగాడు.

శ్యామలరావు నెమ్మదిగా విషయం వివరించాడు. అంతా విన్న విశ్వాస్ భార్య వైపు తిరిగి అన్నాడు" మైథిలి పెళ్లా! అయితే, అందరం వెడదాం. ఒకపని చేద్దాం. ఇన్నోవాలో రాజోలు వెళ్లి, ఫంక్షన్ అటెండ్ అయి, అమ్మనీ, నాన్ననీ కారుతో సహా అక్కడే ఉంచి, మనం టూర్ వెడదాం. రిటర్న్‌లో రాజోలు వెళ్లి, అందరం కారులో వెనక్కి వద్దాం".

ఇదేదో బాగానే ఉందనిపించింది కీర్తికి. "సరే" అంది. అరుంధతి ఊపిరి పీల్చుకుంది.

మర్నాడు ఉదయం అందరూ కలిసి రాజోలు బయల్దేరారు. రాజోలుకి ఆనుకుని ఉన్న ఒక గ్రామం అది అయినా, అభివృద్ధి చెందిన ఆదర్శగ్రామం. ఆ ఊళ్లో అడుగుపెడుతుంటే ఎందుకో కీర్తికి ఒళ్లంతా పులకిస్తున్నట్టు అనిపించింది.

శీను అనబడే శ్యామలరావు మేనల్లుడు, అతని భార్య రవళి వీళ్లని చూసి పట్టరాని సంతోషంతో వచ్చి గట్టిగా కౌగలించుకుని "మీరు రావడంతో మా ఇల్లు పావనం అయింది కీర్తీ !" అంటుంటే కీర్తికి గిల్టీగా అనిపించింది. ఆమెకి అసలు బంధుత్వాలు తెలియదు. ఎక్కడికీ వెళ్లదు. ఇంటికి ఎవరైనా బంధువులు వచ్చినా ముక్తసరిగా మాట్లాడి, వాళ్లని అత్తగారికి వదిలిపెట్టి, తన పనిలో పడేది. ఇప్పుడు పెళ్లికూతురు మైథిలి సహా ఇంటిల్లిపాదీ చూపిస్తున్న ఆప్యాయత, అభిమానం ఆమెకి కొత్తగా ఉన్నా, ఆనందంగా ఉంది. తన పెళ్లి అయ్యాక ఒక్కసారి కూడా ఆ ఊళ్లకు రానందుకు తనని తానే తిట్టుకుంది. శీను భార్య ఖరీదైన చీర పెట్టింది.

నిశ్చితార్ధం అయిన మరునాడు, మనం వెడదామా అన్న భర్తతో "ఈ ఒక్కరోజు ఆగి రేపు వెళ్దాం.. నాకు ఈ ఊరు చూపించరా" అంది. విశ్వాస్ ఆశ్చర్యంగా చూసాడు. ''నువ్వేనా'' అన్నాడు అనుమానంగా. ''చాల్లెండి'' అని సరసంగా కసురుకుంది.

మర్నాడు పిల్లలని, మైథిలిని తీసుకుని అలా ఊరు చూడ్డానికి వెళ్లాడు. పచ్చని పొలాలు, మధ్య, మధ్య పిల్ల కాలువలు, గోదావరి గట్టు, నది, కొబ్బరిచెట్లు, ఆకాశానికి, భూమికీ పందిరి వేసినట్టు ఎత్తుగా ఉన్న చెట్ల మీద నుంచి పాకుతున్న రకరకాల తీగలు.. అమాయకంగా, స్వచ్ఛమైన మనసులు మొహంలో ప్రతిబింబిస్తుంటే, తమ వైపు వింతగా చూస్తూ తిరుగుతున్న మనుషులు అంతా ఎంతో ఆహ్లాదంగా, అద్భుతంగా అనిపించింది. చిన్న ఊరు, అందంగా, పొందిగ్గా ఉంది. పిల్లలు కూడా హుషారుగా ప్రకృతి సౌందర్యాన్ని ఎంజాయ్ చేయసాగారు.

విశ్వాస్ కారు మెల్లగా డ్రైవ్ చేస్తున్నాడు. రోడ్లు కొంచెం ఎత్తు, పల్లాలతో ఉండడం ఒక్కటే ఇబ్బందిగా ఉంది.

ఇంతలో పెద్ద ప్రహరీ, విశాలమైన ఖాళీ స్థలంలో గుంపుగా ఉన్న పిల్లలు కనిపించడంతో, అది చూసి "అక్కడ ఏం జరుగుతోంది? పిల్లలంతా ఏం

**ఆమె ఏం చేయబోతోందో అని ఆశ్చర్యంగా చూస్తున్న విశ్వాస్‌కి, కీర్తి మోకాళ్ల మీద కూర్చుని అరుగు మీద మోకరిల్లడం కనిపించింది. అప్రయత్నంగా తనూ అటుకేసి నడిచాడు. కీర్తి పిల్లలిద్దరినీ పంతులుగారి పాదాలకు నమస్కరించ మని చెప్పి అంటోంది. "ఈ ఇద్దరూ మరో చరిత్ర సృష్టించే మేధావులు కావాలని దీవించండి మాస్టారూ!"**

చేస్తున్నారు అక్కడ?" అని అడిగింది కీర్తి.

విశ్వాస్ అన్నాడు "దాన్నే వీధిబడి అంటారు. అరుగో, అరుగుమీద బెత్తం పట్టుకుని కూర్చున్నారు ఆయనే పంతులుగారు."

"వ్వాట్" కీర్తి ఆశ్చర్యంగా చూసింది భర్తవైపు. ఇంకా ఈ కాలంలో కూడా వీధిబడులా!" అంది.

ఆ మాట వినగానే పిల్లలు ఇద్దరూ." ఓ!.. స్ట్రీట్ స్కూల్... స్ట్రీట్ స్కూల్" అని గట్టిగా అరుస్తూ, "డాడీ! వుయ్ వాంట్ టు సీ ఇట్" అన్నారు.

కీర్తి "ఒకసారి కారాపండి" అంది.

విశ్వాస్ ప్రహరీ గోడ దగ్గరగా కారాపాడు. కీర్తి పాఠాలు వల్లె వేస్తున్న పిల్లలని, బెత్తం చేత్తో పట్టుకుని, వల్లె వేయిస్తున్న పంతులు గారిని ఆసక్తిగా చూస్తూ కూర్చుంది.

విశ్వాస్ స్వరం గంభీరంగా మోగింది. "ఇలాంటి పంతుళ్ల దగ్గర, ఇలాంటి ప్రాంగణంలో, ఇలాంటి ప్రకృతి మధ్య చదువుకున్న వాళ్లే మహాకవులు, పండితులు, గొప్ప నాయకులు అయి, ప్రపంచ దేశాల ముందు మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేసారు. తరతరాలకు పంచినా తరగని నిధి నిక్షేపాలు ఈ వీధిబడులు."

"కానీ, ఇంకా ఈ రోజుల్లో కూడా ఇలాంటి బడులు ఉంటాయని ఊహించలేదండి నేను" అంది కీర్తి.

"ఉండనీలే కీర్తీ! భవిష్యత్తులో మన మాతృభాష దిక్కులేనిదై, ఆశ్రయం కోసం అల్లాడితే, అక్కున చేర్చుకుని ఆదరించడానికి ఈ బడులు అక్కడక్కడా ఉండనీ.." గంభీరంగా అంటున్న విశ్వాస్ స్వరం కంపించడం గమనించిన కీర్తి ఆశ్చర్యంగా చూసింది భర్తవైపు. విశ్వాస్ కారు స్టార్ట్ చేయబోతుండగా అకస్మాత్తుగా అంది కీర్తి. "ఒక్క నిమిషం"

"ఏం కావాలి?" అడిగాడు విశ్వాస్.

"ఇప్పుడే వస్తాను" అని చెప్పి పిల్లలిద్దరి చేతులు పట్టుకుని కారు దిగి, వడివడిగా మొండిగోడల మధ్యలో నుంచి నడుస్తూ పంతులు గారు కూర్చున్న అరుగు దగ్గరకు వెళ్లింది.

ఆమె ఏం చేయబోతోందో అని ఆశ్చర్యంగా చూస్తున్న విశ్వాస్‌కి, కీర్తి మోకాళ్ల మీద కూర్చుని



అరుగు మీద మోకరిల్లడం కనిపించింది. అప్రయత్నంగా తనూ అటుకేసి నడిచాడు. కీర్తి పిల్లలిద్దరినీ పంతులుగారి పాదాలకు నమస్కరించ మని చెప్పి అంటోంది. "ఈ ఇద్దరూ మరో చరిత్ర సృష్టించే మేధావులు కావాలని దీవించండి మాస్టారూ!"

వాళ్లెవరో తెలియని పంతులుగారు కీర్తి వైపు, తన పాదాలకు నమస్కరిస్తున్న పిల్లల వైపు తెల్లబోయి చూసాడు. కీర్తి మందహాసం చేస్తూ "దీవించండి మేష్టారూ ప్లీజ్" అంది.

ఆయన కుడిచేయి పిల్లల తల మీదకు వెళ్లింది. పెదవులు అస్పష్టంగా ఏదో గోణిగాయి.

ఆ దృశ్యం చూస్తున్న విశ్వాస్ "ఇది వీధిబడి కాదు విశ్వాన్ని నడిపించే ప్రగతి రథం" అను కున్నాడు.

వచ్చేవారం కథ..

**ఆగామి**

– కెకెవి సత్యనారాయణ





ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
తెలుగుదేశం, జనసేన బలపరచిన
రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గ
బీజేపీ అభ్యర్థిగా నన్ను అత్యధిక
మెజారిటీతో గెలిపించ ప్రార్థన.
కమలం పువ్వు గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది : 13-5-2024
దగ్గుబాటి పురందేశ్వరి
రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
రాష్ట్ర అధ్యక్షులు
బీజేపీ, ఆంధ్రప్రదేశ్



ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
భువనగిరి
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం...!
డా॥ బూర నర్సయ్య గౌడ్
భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
పోలింగ్ తేది : 13-05-2024



అరుణ్ గోవిల్



బాల కృష్ణ



చిరంజీవి



పవన్ కళ్యాణ్



నవనీత్ కౌర్



రోజా



ఎంజీఆర్



జయలలిత



ఎన్‌టీఆర్

**సినిమా, రాజకీయ రంగాల మధ్య ఉండే గీత చెరిగిపోయి దాదాపు ఆరు దశాబ్దాలు అవుతోంది. 1967లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రముఖ నటుడు కొంగర జగ్గయ్య ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున, అదే ఏడాది మరో నటుడు కోన ప్రభాకరరావు బాపట్ల అసెంబ్లీ నుండి తొలిసారి విజయం సాధించారు. ఆ తర్వాత ఆ బాటలో ఎంతోమంది సినీ ప్రముఖులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు, తమిళనాడులో ఎంజి రామచంద్రన్, జయలలిత సొంత పార్టీల నుండి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగా, మరెందరో నటీనటులు పార్టీలు పెట్టి ఆ తర్వాత కనుమరుగైపోయిన సంఘటనలూ ఉన్నాయి.**

---

రాజకీయాల్లోకి వచ్చే సినీ రంగ ప్రముఖులకు తమ పేరు ప్రతిష్ఠలతో సహజంగానే చక్కని ఆదరణ లభిస్తుంది. అయితే చాలామంది తారలు ఎక్కువ కాలం రాజకీయ నాయకులుగా కొనసాగలేకపోతున్నారు. చిరంజీవి, అమితాబ్ బచ్చన్ లాంటి వారు రాజకీయాలకు దూరమైనా, తిరిగి సినిమా రంగంలో తమ సత్తాను చాటుకుంటున్నారు. ఈసారి ఎన్నికల్లో దేశవ్యాప్తంగా దాదాపు 30 మంది సినిమా రంగానికి చెందిన ప్రముఖులు బరిలో ఉన్నారు. సినిమా రంగానికి చెందిన వారిని నిలబెట్టిన పార్టీలలో బీజేపీ ప్రథమ స్థానంలో ఉండగా, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఉంది.

గత రెండు పర్యాయాలుగా మధుర పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హేమమాలిని మూడోసారి ఇదే నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. ఈసారి కూడా ఆమె విజయకేతనం ఎగరేస్తే హ్యాట్రిక్ సాధించినట్టే. గత ఎన్నికల్లో అమేథీ నుండి రాహుల్ గాంధీపై పోటీ చేసి గెలిచిన బుల్లితెర నటి స్మృతి ఇరానీ ఈసారి కూడా అక్కడ నుండే పోటీ చేస్తున్నారు. హేమమాలిని కెరీర్ ప్రారంభంలో పలు తెలుగు చిత్రాలలో నటించారు. అలానే ఆ మధ్య వచ్చిన బాలకృష్ణ 'గౌతమీ పుత్ర శాతకర్ణి'లోనూ ఆయన తల్లి పాత్రను పోషించారు. స్మృతీ ఇరానీ తెలుగులో 'జై బోలో తెలంగాణ' చిత్రంలో నటించారు. బుల్లితెర రాముడిగా 'రామాయణం' సీరియల్ ద్వారా విశేష ఖ్యాతిని ఆర్జించిన అరుణ్ గోవిల్ ఈసారి మీరట్ నుండి బీజేపీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఆయనకూ తెలుగు సినిమాలో నటించిన అనుభవం ఉంది. పలు తెలుగు చిత్రాలలో ప్రతినాయకుడిగా నటించిన రవికిషన్ ఇప్పటికే గోరఖ్‌పూర్ పార్లమెంట్ స్థానం నుండి ఎంపీగా ఉన్నారు. మరోసారి ఆయన అదే నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ కొంతకాలంగా బీజేపీకీ, హిందుత్వకు అనుకూలమైన వ్యవహార శైలిని కనబర్చుతున్నారు. ఆమె కూడా గతంలో ప్రభాస్ సరసన 'ఏక్ నిరంజన్' సినిమాలో నటించారు. ఆమె రూపొందించిన 'మణికర్ణిక' వంటి సినిమాలు తెలుగులో డబ్ అయ్యాయి. కంగనా రనౌత్ తన స్వరాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నియోజకవర్గం నుండి బీజేపీ తరపున పోటీ చేస్తున్నారు. ప్రముఖ నటి రాధిక అంటే తెలియని తెలుగు ప్రేక్షకుడు ఉండడు. రాధిక భర్త, నటుడు శరత్ కుమార్ తమిళనాడులో ఎ.ఐ.ఎస్.ఎం.కె. పార్టీని నిర్వహిస్తున్నారు. ఈసారి ఆయన దానిని బీజేపీలో విలీనం చేశారు. దాంతో శరత్ కుమార్ భార్య రాధిక బీజేపీ తరపున తమిళనాడులోని విరుదునగర్ నుండి పోటీ చేశారు. దీనికి సంబం ధించిన ఎన్నికలు కూడా పూర్తయిపోయాయి. ఇదే నియోజకవర్గం నుండి స్వర్గీయ విజయ్ కాంత్ తనయుడు ఎ.ఐ.ఎ.డీ.ఎం.కే. మిత్రపక్షం తరపున పోటీ చేస్తున్నాడు.

మహారాష్ట్రలోని అమరావతి పార్లమెంట్ నుండి గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు నటి నవనీత్ కౌర్. ఆమె పలు తెలుగు సినిమాలలో నాయికగా నటించారు. ప్రస్తుతం బీజేపీలో చేరి, ఆ పార్టీ తరపున

అరుణ


జగ్గయ్య

అమరావతి నుండి రెండోసారి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. తెలుగులో వెండితెరపై గుర్తింపు తెచ్చుకున్న మరో నటి రచనా బెనర్జీ. ఒరియా చిత్రాలలో నటించిన ఆమెను ఈవీవీ సత్యనారాయణ తెలుగు చిత్రసీమకు పరిచయం చేశారు. ఆమె కోల్‌కతాలో బుల్లితెర నటిగానూ పాపులారిటీ పొందారు. కొంతకాలంగా టీఎంసీ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్న రచన ఈసారి హుగ్లీ నుండి ఎన్నికల బరిలో దిగారు. ఈ లోక్ సభ నియోజకవర్గానికి ప్రముఖ నటి లాకెట్ ఛటర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ రకంగా నటి రచన, మరో నటీమణితో పోటీ పడుతున్నట్టు అయ్యింది. కొద్దికాలం బీజేపీలో ఉండి ఆపైన అలిగి పార్టీని వీడిన ప్రముఖ బాలీవుడ్ నటుడు శతృఘ్న సిన్హా టీఎంసీ తరపున అసన్ సోల్ నుండి పోటీ చేస్తున్నారు. శతృఘ్న సైతం తెలుగు సినిమాలో నటించారు. టీఎంసీ నుండి వివాదాస్పద నటి సయోనీ ఘోష్ జాదవ్‌పూర్ నుండి పోటీ చేస్తోంది. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసన్ సోల్ వెస్ట్ నుండి సయోనీ పోటీ చేసి ఓడిపోయింది. ఈసారి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగారు. పశ్చిమ బెంగాల్ ఘటల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఇప్పటికే రెండు సార్లు గెలిచిన దేవక్ అధికారి అలియాస్ దేవ్ మూడోసారి పోటీ చేస్తున్నాడు. తెలుగు చిత్రాల బెంగాలీ రీమేక్స్‌కు దేవ్ పెట్టింది పేరు. ఇక్కడి సినిమాలను అక్కడ రీమేక్ చేసి తన ఖాతాలో ఘన విజయాలను నమోదు చేసుకున్నాడు. ఈసారి దేవ్ బీజేపీకి చెందిన మరో నటుడు, ఖరగ్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే హిరణ్మయి ఛటోపాధ్యాయతో పోటీ పడాల్సి వస్తోంది.

ప్రముఖ మలయాళ నటుడు సురేశ్ గోపీ తెలుగువారికీ సుపరిచితుడే. అతను పోలీస్ ఆఫీసర్ పాత్రలు చేసిన పలు

# ఎన్నికల బరిలో తళుకుబెళుకు తారలు!

చిత్రాలు తెలుగులో డబ్ అయ్యాయి. సురేశ్ గోపీ కేరళలోని త్రిచూర్ పార్లమెంట్ నుంచి, మరో క్యారెక్టర్ యాక్టర్ కృష్ణకుమార్ కేరళలోని కొల్లం నుండి బీజేపీ తరఫున బరిలోకి దిగారు. ఇదే నియోజకవర్గం నుండి ఎల్.డి.ఎఫ్. తరఫున ఇప్పటికే ఎమ్మెల్యేగా ఉన్న ఎం. ముఖేష్ మాధవన్ ఎంపీగా పోటీ చేస్తున్నారు. ప్రముఖ తెలుగు నటి, డబ్బింగ్ ఆర్టిస్ట్ సరితకు ఇతను మాజీ భర్త. బీజేపీ మిత్రపక్షం పీఎంకే తరఫున సినీ నటుడు, దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ తంగర్ బచన్ కడలూర్ నుండి బరిలో నిలిచాడు. భోజ్‌పురి నటుడు మనోజ్ తివారి మరోసారి ఢిల్లీ నార్త్ ఈస్ట్ నుండి బీజేపీ తరఫున బరిలోకి దిగుతున్నాడు. ఇక పంజాబ్ ఫరీద్‌కోట్‌లో పోటీ ఆసక్తికరంగా మారింది. గతంలో ఢిల్లీ నార్త్ వెస్ట్ నుండి బీజేపీ తరఫున ఎంపీగా గెలిచిన గాయకుడు హన్స్ రాజ్ హన్స్ ఈసారి ఫరీద్‌కోట్ నుండి పోటీ చేస్తున్నారు. ఈతనితో ఆమ్ ఆద్మీ పార్టీ నుండి మరో సింగర్, కమెడియన్ కరమ్ జీత్ అన్ మోల్ పోటీ పడుతున్నాడు. ఇక్కడి నుండే కాంగ్రెస్ పార్టీ కూడా మరో గాయకుడు మహ్మద్ సిద్దికీని రంగంలో దించింది. ఉత్తరప్రదేశ్ అజంగడ్ నుండి బీజేపీ తరఫున నటుడు దినేశ్ లాల్ యాదవ్ పోటీ చేస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ ఒడిశాలోని బొలంగీర్ నుండి నటుడు మనోజ్ మిశ్రాను పోటీ చేయిస్తుంటే, కన్యాకుమారి నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున సిట్టింగ్ ఎంపీ, తమిళ నటుడు విజయ్ వసంత్ మరోసారి తన అదృష్టం పరీక్షించుకోబోతున్నాడు. ఇక కాకినాడ నుండి వైయస్‌ఆర్ సీపీ తరఫున పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ తెలుగులో 'మిస్టర్ ఎర్రబాబు' అనే సినిమా నిర్మించాడు. గత కొంతకాలంగా ఆయన్ని దురదృష్టం వెంటాడుతోంది. పీఆర్పీ, వైసీపీ, టీడీపీ నుండి మూడు సార్లు కాకినాడ నుండి పోటీచేసి సునీల్ ఓడిపోయారు. ఇప్పుడు మరోసారి వైసీపీ నుండి బరిలో దిగుతున్నారు.

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి బరిలో దిగుతుంటే, రోజా వైసీపీ తరఫున మూడోసారి నగరి నుండి, బాలకృష్ణ టీడీపీ తరఫున మూడోసారి హిందూపూర్ నుండి పోటీ చేస్తున్నారు. పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడుగా ఉన్న నిర్మాత ఎస్.కె. బషీద్ తెనాలి నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నాడు. మరి వీరిలో ఎవరెవరు జయకేతనం ఎగరేసి చట్టసభలకు వెళతారో చూడాలి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


స్మృతి ఇరానీ


రచన


రాధిక


సురేశ్ గోపి


కంగనా రనౌత్


హేమమాలిని

# బాల జాగృతి

## శ్రీ ముఖలింగేశ్వర దేవాలయం శ్రీకాకుళం

**తెలుసుకుందాం**



ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో ఈ ఆలయం కొలువుదీరింది. ఇక్కడ ముఖలింగేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి, సోమేశ్వరస్వామి ఆలయాలున్నాయి. ఈ ఊరు 'పంచపీఠ' స్థలంగా ప్రసిద్ధి పొందింది. ఇక్కడి చారిత్రక ఆధారలను బట్టి ముఖలింగాలయాన్ని 10వ శతాబ్దంలో రెండవ కామార్ణవుడు నిర్మించారని తెలుస్తోంది. ఏటా మహా శివరాత్రి సందర్భంగా ఇక్కడ ఉత్సావాలు ఘనంగా నిర్వహిస్తారు.

## కథ | మహీంద్రుడి ఎద్దు



కోసల రాజ్యంలో మహీంద్రుడనే రైతు ఉండేవాడు. అతడి కొడుకు సురేంద్రుడు రాజ దర్బారులో ఉద్యోగి. ఉద్యోగంలో చేరి తక్కువ రోజులే అయినా సురేంద్రుడు రాజు దగ్గర నమ్మకస్తుడిగా పేరు సంపాదించుకున్నాడు.

ఓసారి మహీంద్రుడి పొలంలో పని చేసే ఎద్దుల్లో ఒకటి అనారోగ్యంతో చనిపోయింది. దాంతో మహీంద్రుడు చాలా దిగులు చెందాడు. అంతలో రాజుతో చెప్పి తన కొడుకు ఒక ఎద్దును ఇప్పించగలడు అని భావించి అతడి దగ్గరకి వెళ్లాడు.

కొడుకు దగ్గరకు వెళ్లి వచ్చిన పని చెప్పాడు. "సొంత పనుల కోసం రాజుగారిని సాయం అడిగితే ఆయనకు నాపై నమ్మకం పోతుంది. జీతం అందుకొని" సొమ్ము పంపిస్తాను. ఓపిక పట్టండి" అని తండ్రికి బదులిచ్చాడు సురేంద్రుడు.

"సాగుకు ఇదే సరైన సమయం. ఎలాగైనా నాకు వెంటనే ఎద్దును ఇప్పించాలి" అన్నాడు మహీంద్రుడు.

"రాజుగారు పండితులకు ఎక్కువగా దానాలు చేస్తారు. నేను ఓ పద్యం చెబుతాను.. 'నా రెండు ఎద్దుల్లో ఒకటి చనిపోయింది. దాని స్థానంలో ఎద్దుని ఇస్తే వ్యవసాయం చేసుకోగలను. లేకుంటే నా బతుకు కష్టమైపోతుంది' ఇదీ పద్యానికి అర్థం" అని తండ్రికి చెప్పి మహీంద్రుడి చేత ఆ పద్యాన్ని వల్లింపజేశాడు సురేంద్రుడు.

మహీంద్రుడు కోటలోకి వెళ్లి రాజు గారిని కలిసి

## పద్యం

నీళ్ల మీద నోడ నిగిడి తిన్నగ బ్రాకు
బైట మూరెడైనఁబాఱలేదు
నెలవు తప్పుచోట నేర్పరి కొరగాడు
విశ్వదాభిరామ! వినుర వేమ!

**భావం :** పడవ నీటియందు చక్కగా నడుచును. భూమి మీద మూరెడైననూ పోజాలదు. అట్లే స్థాన బలము లేకున్నచో బుద్ధిమంతుడైననూ మంచిని గ్రహింపలేరు.

## శ్లోకం

'విద్యుచ్చంచల మాయుష్యం'
సంపదః స్వప్న సంకాశాః
యౌవనం కుసుమోపమం
విద్యుచ్చంచల మాయుష్యం
తస్మాత్ జాగ్రత! జాగ్రత!!

**భావం :** సంపదలు కలలు వంటివి. యౌవనం పుష్పం వంటిది. (స్వల్పకాలంలోనే వాడిపోతుంది) ఆయుర్దాయం మెరుపు తీగ లాంటిది. ఈ మూడింటిని నమ్మవద్దు. జ్ఞానం పొందడంలో జాగ్రత వహించాలి' అని భావం.

## జత పర చండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఊలర్ | ఒడిశా |
| భీమటాల్ | ఏపీ |
| పుష్కర్ | ఉత్తరాఖండ్ |
| కొల్లేరు | జమ్ముకశ్మీర్ |
| చిలక సరస్సు | రాజస్థాన్ |

సమాధానాలు : ఊలర్–జమ్ముకశ్మీర్; భీమటాల్–ఉత్తరాఖండ్; పుష్కర్–రాజస్థాన్; కొల్లేరు–ఏపీ; చిలక సరస్సు–ఒడిశా.

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు




### నబిన్ చంద్ర బార్డోలోయ్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. అస్సాంలోని ఉత్తర గౌహతిలో 30 అక్టోబర్ 1875న జన్మించారు. మహాత్మాగాంధీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమం (1920-1922)లో అస్సాం నుండి పాల్గొన్న ప్రముఖుల్లో బార్డోలోయ్ కూడా ఒకరు. ఉద్యమంలో భాగంగా 1921లో పలుసార్లు అరెస్ట్ అయ్యారు. 1936లో తుదిశ్వాస విడిచారు.



పద్యం చెప్పాడు. కానీ 'అతడి దగ్గర ఉన్న ఎద్దుల్లో ఒకటి చనిపోయిందవీ, రెండోది రాజుగారికి దానంగా ఇవ్వబోతున్నాడ'ని అర్థం వచ్చేట్టుగా తప్పు చెప్పాడు.

అది విని సభలో అంతా ఒక్కసారి నవ్వసాగారు.

"నువ్వు నాకు ఎద్దును దానం చేస్తావా?' అంటూ రాజు కూడా నవ్వుకున్నాడు.

ఆ పరిస్థితి మహీంద్రుడుకి ఇబ్బందిగా తోచి.. తాను సురేంద్రుడి తండ్రినని చెప్పి, ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాడు.

దాంతో రాజు సురేంద్రుణ్ని పిలిపించి "ఉద్యోగులంతా నా నుంచి ఏదో ఒక రకంగా లాభం పొందాలని చూస్తారు. నువ్వు అలా చేయక ఉన్నతంగా వ్యవహరించావు" అని ప్రశంసించి, అతనికి ఎద్దుతో పాటు కొంత నగదునూ ఇచ్చి పంపించాడు. ★

## జనరల్ నాలెడ్జ్

1. జాతీయ తపాలా దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
2. భూదానోద్యమ పితామహుడిగా ఎవరిని పిలుస్తారు?
3. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఏ నదిపై నిర్మించారు?

జవాబులు : 1. అక్టోబర్ 10; 2. వినోబాభావే; 3. కృష్ణానది

## మెదడుకు మేత

నూరు పళ్లు, ఒకటే పెదవి.. ఏమిటది?

జవాబు : దానిమ్మ పండు

## మంచిమాట

ప్రతి అవకాశంలో నిరాశావాది కష్టాన్ని చూడగలిగితే.. ప్రతి కష్టంలోనూ ఆశావాది ఒక అవకాశాన్ని చూస్తాడు!




# వారఫలాలు

**29 ఏప్రిల్ - 05 మే, 2024**



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

అదనపు ఆదాయంతో ఉత్సాహంగా గడుపుతారు. ఎంతటి వారినైనా ఆకట్టుకుంటారు. కొన్ని వివాదాలు సర్దు కుంటాయి. ఆస్తుల వ్యవహారాలలో చికాకులు తొలగు తాయి. సోదరులు, స్నేహితులతో ఆనందంగా గడుపు తారు. వ్యాపారులు మరింతగా లాభాలు అందు కుం టారు. ఉద్యోగులకు పదోన్నతులు. రాజకీయవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు నూతనోత్సాహం. 17,18తేదీలలో బంధు విరోధాలు. దేవీస్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆత్మీయులు, బంధువుల ఆదరణ పొందుతారు. మీ ఊహలు నిజం చేసుకుంటారు. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. వ్యాపారస్తులు పెట్టుబడులకు తగినంత లాభాలు అందుకుంటారు. ఉద్యోగులు తమ సమర్థతను చాటుకుంటారు. 18,19 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. శ్రమ తప్పదు. ఆదిత్య హృదయం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

రుణబాధలు తొలగుతాయి. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. అందరిలోనూ గౌరవం పొందుతారు. మీమాటకు ఎదురుండదు. బంధువర్గంతో వివాదాలు సర్దుబాటుకాగలవు. వ్యతిరేకులు కూడా అనుకూలురుగా మారి చేయూత నందిస్తారు. వ్యాపారస్తులకు అధిక లాభాలు. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి. 20,21 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు.అనారోగ్యం. వేంకటేశ్వరస్వామి స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే. ఆప్తుల సలహాలు పాటిస్తారు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని మంచీచెడ్డా విచారిస్తారు. పరపతి మరింత పెరుగుతుంది. భూములు, వాహనాలు కొనుగోలు. బంధువులతో వివాదాలు సర్దుకుంటాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, ర చయితలకు ఊహించని అవకాశాలు దక్కుతాయి. 18,19 తేదీల్లో కుటుంబంలో చికాకులు. అనారోగ్యం. గణపతి స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

వ్యవహారాలలో విజయం. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. ధనలాభం. విద్యార్థులకు అనుకూల ఫలితాలు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. ఉద్యోగులకు ఊహించని ప్రమోషన్లు. కళాకారులు, రచయితలు, రాజకీయవేత్తలకు ప్రోత్సాహకరం. 16,17 తేదీలలో వ్యయ ప్రయాసలు. ఆకస్మిక ప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

చేపట్టిన కార్యక్రమాలలో మరింత పురోగతి సాధిస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలమవుతాయి. చిరకాల మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి మరింత పెరుగుతుంది. పరిస్థితులు అనుకూలం. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు లభిస్తాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు. 19,20 తేదీల్లో వివాదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఇంతకాలం పడిన కష్టం ఫలించే సమయం. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. స్థిరాస్తి వృద్ధి. వాహన, గృహయోగాలు. వ్యాపారులకు ఒడిదుడుకులు తొలగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, పదోన్నతులు.. పారిశ్రామిక వర్గాలకు నూతనోత్సాహం. కళాకారులు, రచయితలకు అవార్డులు. 16,17 వ తేదీలలో వ్యయ ప్రయాసలు. ధనవ్యయం. శివపంచాక్షరి పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. అనారోగ్య సూచనలు. విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోండి. సహాయం పొందినవారే సమస్యలు సృష్టించవచ్చు, అప్రమత్తంగా ఉండండి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు మీదపడతాయి. దూరప్రాంతాల నుంచి సమాచారం.17.18 తేదీల్లో శుభవార్తలు. వాహనసౌఖ్యం. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

మొదట్లో కొంత చికాకులు ఎదురైనా క్రమేపీ తొలగుతాయి. ఆర్థిక లావాదేవీలు ఆశాజనకం. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని కష్టసుఖాలు విచారిస్తారు. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు ప్రశంసలు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు విదేశీపర్యటనలు. 21, 22 తేదీలలో ఖర్చులు. దూరప్రయాణాలు. దుర్గాస్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆదాయం సంతృప్తినిస్తుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయులతో ఆనందంగా గడుపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. నూతన విద్యావకాశాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు నూతనోత్సాహం. 16,17 తేదీలలో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆంజనేయ దండకం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

అనుకున్న కార్యక్రమాలను పూర్తి చేసే వరకూ విశ్రమించరు. ఆస్తుల వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. ఆలోచనలు అమలు చేస్తారు. ఆదాయం సమృద్ధిగా ఉంటుంది. వాహనసౌఖ్యం. వ్యాపారులు గతం కంటే మెరుగైన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు కొత్త పోస్టులు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు గుర్తింపు. 17,18 తేదీల్లో వృథా ఖర్చులు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ముఖ్య కార్యక్రమాలు చకచకా పూర్తి కాగలవు. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో విశేష ఆదరణ. అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి ప్రశంసలు అందుకుంటారు. అదనపు ఆదాయం సమకూరుతుంది. వ్యాపారులకు మరింత లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులు ఒక సమాచారంతో ఊరట. కళాకారులు, రాజకీయ వేత్తలు, క్రీడాకారులకు సన్మానయోగం. 18,19 తేదీల్లో వ్యయప్రయాసలు. విష్ణుధ్యానం చేయండి. ★

# పదరసం-462

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | | 5 | |
| | | | | 6 | | | | | |
| 7 | | | | | | 8 | | | |
| | | 9 | | | | | | | |
| 10 | 11 | | | | | | 12 | | 13 |
| | | | 14 | | 15 | | | | |
| 16 | | 17 | | 18 | | | 19 | 20 | |
| 21 | | | | | | 22 | | | |
| | | | | 23 | | | | | |
| | 24 | | | | | 25 | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) ధరలు, సూచీలు పడిపోతుంటే ఇలా చూస్తున్నాయంటారు (5)
4) సాయంసంధ్యా సమయం (3)
6) పంటినెప్పికి ఈ నూనె వాడతారు (3)
7) శివునికిష్టమైన ఆకు (దళం) (3)
8) శూన్యం శూన్యమైన దురదగొండి (4)
9) తెలంగాణలో కొలువైన రాజరాజేశ్వరుని ధామం (5)
10) చోరులు చెదరిపోయారు (3)
12) ధైర్యం (3)
15) చీలమండ (3)
17) కాలవ/నది వెంబడి వేసే ఎత్తైన మార్గం (4)
19) పగిలిన కుండ (3)
21) తిరగబడ్డ ఆడది (3)
23) చేదుగా ఉండే నాటుమందు ద్రవం (3)
24) తెలివితక్కువవాడు (4)
25) మేధాశక్తితో ఆడే ఆట (4)

**నిలువు**

1) భూగృహంలో ఉండే గది (5)
2) తర్జని (5)
3) పైకొచ్చిన నవ్వులసవ్వడులు (5)
4) చిన్ని ఆవుపిల్ల (4)
5) పుట్టకొక్కు (5)
11) ఒక కాయగూర (2)
12) శ్లేష్మం(3)
13) వస్త్రం (3)
14) కామందు, నాయకుడు (2)
15) కొబ్బరి, తాటి ఆకు (2)
16) శ్రీరామనవమికి వడపప్పుతోపాటు ఇది కూడా ప్రసిద్ధి (3)
17) గుజ్జు ఉన్న ముళ్ళఆకులుండే మందు మొక్క (4)
18) తొట్రుపాటు, తత్తరపాటు పైకొచ్చింది (4)
20) కలత (4)
22) రాజహంస (3)

## పదరసం - 461 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ర[1] | స | వ[2] | త్త | రం[3] | | ల[4] | వ | టీ | ఇ[5] |
| గ | | గ | | ధి[6] | వ[7] | అ | | | బ్బ |
| డ[8] | మ[9] | రు | కం[10] | | ని | | చ[11] | ప్పి | డి |
| | క్కె | | ద[12] | త్త[13] | త | | ము | | ము |
| అ[14] | లు | గు | | ద | | ఊ[15] | రు | ది | బ్బ |
| ట్ర | | | ఆ[16] | వ | కా | య | | | డి |
| క[17] | వు | సు[18] | | స | | ల | | వ[19] | |
| ద | | ఖ | | వా[20] | న[21] | | కు[22] | డి | తి[23] |
| ట్ర[24] | హ్మ | దే | శం | | గ | | టీ | | మి |
| | | ప్ | | ని[25] | రం | త | రం | | రం |


ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ హైదరాబాద్ కే సాథ్
కమలం గుర్తుకే ఓటేద్దాం !
భాగ్యనగర ప్రజల భాగ్యాన్ని మారుద్దాం !!
పోలింగ్ తేది : 13-05-2024
మాధవీలత
హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి



ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కీ బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
జహీరాబాద్ లోక్‌సభ
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది : 13-05-2024
భీమరావు బస్వంత్ రావు పాటిల్ (బీబీ పాటిల్)
జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 25

*With best compliments from:*

Estd : 1994-95

# G.PULLA REDDY COLLEGE OF PHARMACY

**Affiliated to Osmania University, Hyderabad**
**Approved by PCI & Accredited by NAAC,**
**G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500 028.**
**Phone : +91 8297511177**
**Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in**

**EAMCET Code : GPRP**

**PGECET Code : GPRP1**



## COURSES OFFERED

**B.Pharm**

**M.Pharm**

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

**Pharm D**

Founder Chairman
**Late G. Pulla Reddy**

Chairman
**Sri P. Subba Reddy**

Managing Trustee
**Sri G. Raghava Reddy**